తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం






సంపుటి :02, సంచిక : 314 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, శుక్రవారం ఫిబ్రవరి 21, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur






## ఢిల్లీ సిఎంగా రేఖాగుప్తా ప్రమాణం

- ప్రమాణం చేయించిన ఎల్జీ వికె సక్సేనా
- హాజరైన ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు
- ఎన్డి పక్షాన సిఎంలు, డిప్యూటి సిఎంలు హాజరు
- ప్రత్యేక ఆకర్షణగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్

దేశ రాజధాని దిల్లీలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. గురువారం మధ్యాహ్నం రామ్‌లీలా మైదానంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రిగా రేఖాగుప్తా ప్రమాణస్వీకారం చేశారు. లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ఆమెతో ప్రమాణం చేయించారు. 27 ఏళ్ల తర్వాత దిల్లీలో అధికారాన్ని దక్కించుకున్న భాజపా.. ఈ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించింది. దీనికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ, పలువురు కేంద్ర మంత్రులు, ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, భాజపా అగ్రనేతలు హాజరయ్యారు.

## బిఆర్ఎస్ అండతోనే ఎపి జలదోపిడీ

- కృష్ణా జలాల్లో 200 టిఎంసిలు చాలన్న ఘనులు
- శ్రీశైలం,సాగర్‌లను ఎపికి అప్పగించి చోద్యం చూశారు
- నీటిపారుదల రంగాన్ని సర్వనాశనం చేశారు
- బిఆర్ఎస్ ప్రభుత్వ నిర్వాకంపై మండిపడ్డ ఉత్తమ్ కుమార్



## వాటామేరకే నీటిని వాడుకుంటున్నాం

- తెలంగాణ నేతల జలదోపిడి ఆరోపణలపై స్పందించిన చంద్రబాబు
- ఏపీ జల దోపిడీకి పాల్పడుతోందని ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపణ
- కృష్ణా జలాల్లో అధిక నీటిని వాడుకుంటున్నామనే ఆరోపణలను కొట్టిపారేసిన చంద్రబాబు
- వాటా మేరకే నీటిని వినియోగించుకుంటున్నట్లు వెల్లడి



## యూనివర్సిటీలపై కేంద్రం కుట్రలు

- కలసి పోరాడుదామని భట్టి పిలుపు




**తిరువనంతపురం,ఫిబ్రవరి 20 (తెలుగు - వెలుగు):** యూనివర్శిటీలపై కేంద్రం కుట్రలపై కలిసి పోరాడుదామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.. కేరళ తిరువనంతపురంలోని జాతీయ ఉన్నత విద్యా సమ్మేళనంలో పాల్గొన్న ఆయన.. విద్యావ్యవస్థను ఢిల్లీ నుంచి రిమోట్ కంట్రోల్ ద్వారా నడపలేరని మండిపడ్డారు. రాష్ట్రాల అవసరాలకు అనుగుణంగా విధానాలను రూపొందించాలన్నారు. విద్యా, ఆరోగ్య రంగాల్లో రాష్ట్రాల నిర్ణయాలను కేంద్రం గౌరవించాలన్నారు. రాష్ట్రాలు పరిపాలన

వివరాలు 2లో

## ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్‌గా విజేందర్ గుప్తా

- ఎంపిక చేసిన బిజెపి అగ్ర నాయకత్వం



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 20 (తెలుగు - వెలుగు):**దేశ రాజధాని దిల్లీలో భాజపా ప్రభుత్వం కొలువు దీరగా, అసెంబ్లీ స్పీకర్‌గా రోహిణి నియోజకవర్గం నుంచి గెలిచిన విజేందర్

వివరాలు 2లో

## మొద్దు నిద్రవీడి కృష్ణా జలాల దోపిడీని అడ్డుకోండి

- చేతకాకపోతే చెప్పండి.. మేము చేస్తాం
- బీఆర్ఎస్ పాలాలకు నీళ్లు పారిస్తే.. కాంగ్రెస్ నీళ్లు నములుతుంది : మాజీ మంత్రి హరీశ్‌రావు



**హైదరాబాద్,ఫిబ్రవరి 20 (తెలుగు - వెలుగు):** కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి, ఆంధ్రప్రదేశ్ చేస్తున్న జల దోపిడీని అడ్డుకోవాలి అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు సూచించారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. రేవంత్ సర్కారుకి చేతకాకపోతే మేము వస్తాం.. ఢిల్లీకి పోదాం. ధర్నా చేద్దాం.. పదండి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర సాగు, తాగు నీటి ప్రయోజనాలకు తీవ్ర నష్టం జరుగుతుంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. సోయి లేని ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ఎంత నష్టం జరుగుతుందో అర్థం అవుతోంది. నీళ్ల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నీళ్లు నములుతున్నారు. బీఆర్ఎస్ తెలంగాణ భూములకు నీరు పారిస్తే కాంగ్రెస్ నీళ్లు నములుతోంది. సాగర్ కుడి కాల్వ నుంచి రోజూ పది వేల క్యూసెక్కులు మూడు నెలలుగా పోతున్నా పట్టించుకోవడం లేదు. తాత్కాలిక వాటా అయినా 512 టీఎంసీలకు మించి 657 టీఎంసీలు తీసుకుపోయింది. 25 రోజుల్లోనే 65 టీఎంసీల నీటిని తరలించారు. తెలంగాణ నీటి ప్రయోజనాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టవా? ప్రభుత్వ నిర్లక్ష్యం తెలంగాణకు పెనుశాపంగా మారింది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. నాగార్జున సాగర్ కేంద్ర బలగాల చేతిలో ఉన్నప్పటికీ కేంద్రం అనుమతి లేకుండా ఏపీ ఇష్టారీతిన నీటిని తరలించుకుపోతోంది. కేంద్రాన్ని అడిగే ధైర్యం లేదు, చంద్రబాబును అడిగే దమ్ము లేదు. ప్రతిపక్షాలను బాగా విమర్శిస్తారు కానీ, కేంద్రాన్ని అడిగే పరిస్థితి లేదు. శ్రీశైలం, సాగర్ నీటిని తరలించుకుపోతుంటే కనీసం స్పందించడం లేదు. 1015 టీఎంసీల నీరు కృష్ణాలో ఈ ఏడాది వచ్చింది. ఏపీకి కేవలం 9 టీఎంసీల హక్కు మాత్రం ఉంది.

వివరాలు 2లో




## అన్నివర్గాలను మోసం చేసిన రేవంత్: కిషన్ రెడ్డి

## ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరైన రేవంత్ రెడ్డి



## కెసిఆర్ చెప్పినంత మాత్రాన కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోతుందా?

- కెసిఆర్ ఇంకా పగటి కలలుకంటున్నాడు: పిసిసి చీఫ్



**నిజామాబాద్,20 (తెలుగు - వెలుగు):** కేసీఆర్ చెప్పినంత మాత్రాన మా కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ పడిపోయినట్లా అని అని పీసీసీ చీఫ్ బీ. మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై మహేష్ కుమార్ గౌడ్ తీవ్రంగా స్పందించారు. నిజామాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ, కేసీఆర్‌కు పగటి కలలు కనడం అలవాటుగా మారిపోయిందని, ఆయన శాశ్వతంగా విశ్రాంతి తీసుకుంటే ఆరోగ్యానికి మంచిదని సూచించారు. పట్టభద్రుల ఎన్నికల్లో అభ్యర్థిని నిలబెట్టే సత్తాలేని బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. 'ఫామ్ హౌజ్‌లో విశ్రాంతి తీసుకునే కేసీఆర్‌కు, అభివృద్ధిని పరుగులెత్తించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పోలికేంటని' అంటూ మండిపడ్డారు. ప్రజలు తమ వెంటే ఉన్నప్పుడు, కాంగ్రెస్ బలంగా కొనసాగుతున్న సమయంలో, గ్రాఫ్ తగ్గిపోతుందన్న అభిప్రాయం అసత్యమని ఖండించారు. ఫామ్ హౌజ్‌లో కూర్చొని పెన్ను, పేపర్ తీసుకుని గ్రాఫ్ గీస్తే, కాంగ్రెస్ పార్టీకి మద్దతు తగ్గిపోతుందా? అంటూ కేసీఆర్‌ను ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో 56 శాతం బీసీలు తమ వెంటే ఉన్నారని, ఏడాదిలో 56,000 ఉద్యోగాలను కల్పించిన విషయాన్ని గుర్తు

వివరాలు 2లో

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

## యూనివర్సిటీలపై కేంద్రం కుట్రలు

(మొదటి పేజీ తరువాయి)

కాదు..దేశ పురోగతికి జీవనాడులని భట్టి విక్రమార్క అన్నారు. కేంద్రం యూనివర్సిటీల్లో రాష్ట్రాల పాత్రను తొలగించాలని చూస్తోంది. నియామకాల నుంచి అడ్మిషన్ల వరకు రాష్ట్రాలకు హక్కు లేకుండా చేసే కుట్ర చేస్తోంది. ప్రజలకు వ్యవస్థలకు సరిపోయే విద్యాసంస్థలను రాష్ట్రాలే నిర్మించుకుంటాయి. ఒక రాష్ట్రానికి మరొక రాష్ట్రానికి పోలిక ఉండదు. సొంత నిర్ణయాలు లేకుండా నాణ్యమైన విద్యను ఏ రాష్ట్రం అందించలేదు.రాష్ట్రాలు ఒక ఉమ్మడి లక్ష్యంతో ఐక్యమైనపుడు కేంద్రం తప్పక వినాలి. ఒక రాష్ట్ర విద్యార్థుల నాడి ఆ రాష్ట్రానికి తెలుస్తుంది అని భట్టి అన్నారు.ద

## మొద్దు నిద్రవీడి కృష్ణా జలాల దోపిడీని అడ్డుకోండి

(మొదటి పేజీ తరువాయి)

ఇవాళ కూడా ఏపీకి నీరు తరలిస్తూనే ఉన్నారు. 220 టీఎంసీలు మాత్రమే తెలంగాణ వాడుకుంది. ఇంకా 123 టీఎంసీలు రావాలి. తెలంగాణ ఇప్పటికే నష్టపోయింది. ఇప్పటికైనా కళ్లు తెరవాలి అని హరీశ్‌రావు సూచించారు. యాసంగి పంట కింద ఎన్ని ఎకరాలకు నీరు ఇస్తారో ప్రభుత్వం ప్రకటనలు ఇచ్చింది. ఆరున్నర లక్షల ఎకరాల్లో రైతులు పంటలు ఏసుకున్నారు, సాగర్ ఎడమకాల్వకు ఇంకా నాలుగు తడులు కావాలి. హైదరాబాద్ సహా చాలా జిల్లాల తాగునీటి అవసరాలు ఉన్నాయి. ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడి ఏపీకి నీరు ఆపేలా చూడండి. కృష్ణా బోర్డు కార్యాలయం ముందు, దిల్లీలో ధర్నా చేద్దాం.. మేమూ వస్తాం. సాగర్ కుడి కాల్వ, ముచ్చుమర్రి, పోతిరెడ్డిపాడు నుంచి నీరు వెళ్లకుండా అడ్డుకోవాలి. నీటి తరలింపు ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం. రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోంది కాబట్టే ఏపీ ఇష్టం వచ్చినట్లు నీటిని తరలించుకుపోతోంది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు

## కాళేశ్వరం కమిషన్ విచారణ గడువు 2నెలలు పొడిగింపు

**హైదరాబాద్,20 (తెలుగు - వెలుగు):** కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ జరుపుతున్న విచారణ కమిషన్ గడువును ప్రభుత్వం పొడిగించింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై జరుగుతున్న విచారణ గడువును తెలంగాణ ప్రభుత్వం పొడిగించింది. జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ గడువును మరో 2 నెలల పాటు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఏప్రిల్ 30వ తేదీ వరకు కమిషన్ గడువు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతేడాది మార్చిలో ప్రభుత్వం కమిషన్ను ఏర్పాటు చేయగా ఏప్రిల్ నుంచి విచారణ ప్రక్రియ ప్రారంభించింది.ఇప్పటికే నీటిపారుదల శాఖ ఈఎన్‌సీలు, మాజీ ఈఎన్‌సీలతో పాటు చీఫ్ ఇంజనీర్లు, ఎస్‌ఈలకు క్రాస్ ఎగ్జామినేషన్ నిర్వహించిన కమిషన్.. ఇక నీటిపారుదల శాఖ కార్యదర్శులుగా, ఇతర హోదాల్లో పనిచేసిన ప్రస్తుత, మాజీ ఐఏఎస్‌లను విచారించి బ్యారేజీల నిర్మాణంలో కీలక నిర్ణయాలు ఎవరు తీసుకున్నారన్న అంశంపై సాక్ష్యాలను సేకరించేందుకు సన్నద్ధమైంది.

## కరెంట్‌షాక్‌తో ముగ్గురి మృతి

**నిజామాబాద్,ఫిబ్రవరి 20 (తెలుగు - వెలుగు):** జిల్లాలోని బోధన్ మండలం పెగడపల్లి గ్రామ శివారులో కరెంట్ షాక్‌తో ముగ్గురు మృతి చెందడంతో గ్రామంలో విషాదం నెలకొంది. పందుల వేటకు వెళ్లగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి మృతి చెంది ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతులు రెంజల్ మండలం సాటాపూర్ గ్రామానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన ఓర్సు గంగారం, బాలమణి, కిషన్ గా గుర్తించారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## స్వర్ణగోపుర కుంభాభిషేకానికి సిఎంకు ఆహ్వానం

**హైదరాబాద్,ఫిబ్రవరి 20 (తెలుగు - వెలుగు):** యాదాద్రిలో జరుగుతున్న శ్రీశ్రీ సుదర్శనలక్ష్మీనారసింహ దివ్యస్వర్ణ విమాన గోపురమహా కుంభాభిషేక మహోత్సవానికి సిఎం రేవంత్‌రెడ్డిని ఆహ్వానించారు. బుధవారం ఈ ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఆదివారం 23న స్వర్ణగోపుర మహాకుంభాభిషేకం జరుగనుంది. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి శ్రీశ్రీ సుదర్శనలక్ష్మీనారసింహ దివ్యస్వర్ణ విమాన గోపురమహా కుంభాభిషేక మహోత్సవానికి ఆహ్వానించారు. సిఎంను కలిసిన వారిలో మంత్రి కొండాసురేఖ, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, యాదగిరిగుట్ట ఆలయ ఈవో, ఆలయ అర్చకులు ఉన్నారు. ఈ మేరకు ఆహ్వాన పత్రం అందించారు. ఆలయ పూజారులు సిఎం రేవంత్‌కు ఆశీర్వచనం చేశారు.

## రాజలింగమూర్తి హత్యపై అన్ని కోణాల్లో దర్యాప్తు : డీఎస్పీ

**భూపాలపల్లి,ఫిబ్రవరి 20 (తెలుగు - వెలుగు):** రాజలింగమూర్తి హత్యపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని డీఎస్పీ సంపత్‌రావు తెలిపారు. ఈ హత్య కేసులో ఇంకా ఎవరిని కస్టడీలోకి తీసుకోలేదని చెప్పారు. 'హత్య వెనుక ఎవరు ఉన్నా వదిలిపెట్టం. మృతుని భార్య ఫిర్యాదుతో కేసు నమోదు చేశాం. రాజలింగమూర్తితో హంతకులకు భూతగాదాలు ఉన్నాయి. హత్యకు ఇతర కారణాల కోణంలోనూ దర్యాప్తు జరుగుతోంది. ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి విచారణ జరుపుతున్నాం'అని డీఎస్పీ వెల్లడించారు. మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడానికి భారాస ప్రభుత్వమే కారణమంటూ కేసు వేసిన రాజలింగమూర్తి (47) హత్యకు గురయ్యారు. ఈ హత్యపై తెలంగాణ సీఎం కార్యాలయం (సీఎంవో) ఆరా తీసిన విషయం తెలిసిందే.

# ఢిల్లీ సిఎంగా రేఖాగుప్తా ప్రమాణం



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 20 (తెలుగు - వెలుగు):** దేశ రాజధాని దిల్లీలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. గురువారం మధ్యాహ్నం రామ్‌లీలా మైదానంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రిగా రేఖాగుప్తా ప్రమాణస్వీకారం చేశారు. లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ఆమెతో ప్రమాణం చేయించారు. 27 ఏళ్ల తర్వాత దిల్లీలో అధికారాన్ని దక్కించుకున్న భాజపా.. ఈ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించింది. దీనికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ, పలువురు కేంద్ర మంత్రులు, ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, భాజపా అగ్రనేతలు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పాల్గొన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ తోపాటు కేంద్రమంత్రులు, ఎన్డీయే కీలక నేతలు, 20 రాష్ట్రాల సీఎంలు, డిప్యూటీ సీఎంలు పాల్గొన్నారు. మరోవైపు సినీ, పారిశ్రామిక రంగాల పలువురు ప్రముఖులు సైతం విచ్చేశారు. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన నేపథ్యంలో బీజేపీ కార్యకర్తలు, నేతలు సంబరాల్లో మునిగితేలుతున్నారు. ఉదయం ఇంటినుంచి బయల్దేరిన రేఖాగుప్తా.. హనుమాన్ ఆలయంలో పూజలు చేశారు. అనంతరం ఆమె రామ్‌లీలా మైదానానికి చేరుకొని, అందరినీ పలకరించారు. ఈ కార్యక్రమానికి సాధువులు, పలువురు ప్రముఖులు హాజరుకావడంతో భారీ భద్రత ఏర్పాటుచేశారు. 25,000 మంది భద్రతా సిబ్బందిని మోహరించారు. రేఖా గుప్తాతో పాటు భాజపా ఎమ్మెల్యేలు పర్వేశ్ వర్మ, ఆశీశ్ సూద్, మజీందర్ సింగ్ సిర్సా, రవీందర్ ఇంద్రజ్ సింగ్, కపిల్ మిశ్రా, పంకజ్ కుమార్ మంత్రులుగా ప్రమాణం చేశారు. ఈ కొత్త సీఎంకు జడ్ కేటగిరీ సెక్యూరిటీని కేటాయించనున్నారు. హరియాణాలోని జులానాలో 1974 జులై 19న జన్మించిన రేఖా గుప్తా.. దిల్లీ యూనివర్సిటీ పరిధిలోని దౌలత్‌రామ్ కళాశాలలో బీకాం చదివారు. ఆ సమయంలోనే ఏబీవీపీ ద్వారా విద్యార్థి రాజకీయాల్లో ప్రవేశించారు. 1995-96లో దిల్లీ వర్సిటీ విద్యార్థి సంఘం కార్యదర్శిగా పనిచేశారు. 1996-97లో అధ్యక్షురాలిగా సేవలందించారు. మేరఠ్‌లోని చౌధరీ చరణ్‌సింగ్ విశ్వవిద్యాలయం నుంచి న్యాయశాస్త్రం పట్టా పుచ్చుకొని కొంతకాలం న్యాయవాదిగా పనిచేశారు. 1998లో మనీశ్‌గుప్తాను వివాహం చేసుకున్నారు. 2007లో ఉత్తర పీతంపుర మున్సిపల్ కౌన్సిలర్‌గా విజయం సాధించారు. అనంతరం దక్షిణ దిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఆరెస్సెస్‌తో ఆమెకు సన్నిహిత సంబంధాలున్నాయి. సంఘ్ మహిళా సంబంధిత కార్యక్రమాల్లో ఆమె చురుకుగా పాల్గొనేవారు. ప్రస్తుతం భాజపా మహిళా మోర్చా జాతీయ ఉపాధ్యక్షురాలిగా, పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యురాలిగా ఉన్నారు. భాజపా నుంచి సుష్మాస్వరాజ్, ఉమాభారతి, వసుంధర రాజే, ఆనందీబెన్ పటేల్‌ల తర్వాత ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన 5వ మహిళగా, దేశంలో విభిన్న పార్టీల నుంచి సీఎం పదవిని చేపట్టిన 18వ అతివగా రేఖాగుప్తా నిలిచారు.

# బిఆర్‌ఎస్ అండతోనే ఎపి జలదోపిడీ

**హైదరాబాద్,ఫిబ్రవరి 20 (తెలుగు - వెలుగు):** ఏపీ ప్రభుత్వం చేస్తున్న జలదోపిడీకి భారాస ప్రభుత్వం సహకరించిందని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు కేవలం 200 టీఎంసీలు సరిపోతాయని చెప్పిన ఘనత భారాసదని విమర్శించారు. నీటి పారుదల రంగాన్ని పూర్తిగా నాశనం చేసిన ఘనత బీఆర్‌ఎస్ దేనని కమిషన్ల కక్కుర్తితో అధిక వడ్డీకి వేల కోట్లు అప్పులు తెచ్చారని ఆరోపించారు. అప్పుల నుంచి బయటపడేందుకు తాము ప్రయత్నిస్తుంటే..బీఆర్ఎస్ నేతలు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ను పదేళ్లు పూర్తిగా పడుకోబెట్టారని ఆరోపించారు. లక్షా 85 వే లకోట్లు ఖర్చు చేసి ఎకరాకు నీళ్లివ్వలేదన్నారు ఉత్తమ్. సగం పూర్తయిన ప్రాజెక్టులను కేసీఆర్ పట్టించుకోలేదు.. విభజన చట్టం అమలు కోసం కేసీఆర్ ఎలాంటి ప్రయత్నం చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తెలంగాణకే 500 టీఎంసీలు కావాలని వాదన ప్రారంభించామన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేసి ఉంటే మహబూబ్‌నగర్ జిల్లా అద్భుతంగా ఉండేదన్నారు. భారాస ప్రభుత్వం వల్లే తెలంగాణకు అన్యాయం జరిగిందన్నారు. జగన్‌తో స్నేహంగా ఉంటూ.. ఏపీ జలదోపిడీకి భారాస సహకరించిందన్నారు. జగన్ పోతిరెడ్డిపాడు సామర్థ్యం పెంచుతున్నా, అక్రమంగా ముచ్చుమర్రి నిర్మిస్తున్నా కేసీఆర్ నోరెత్తలేదని మండిపడ్డారు.కాళేశ్వరం ప్రాజెక్టుతో నీళ్లు రాలేదు కానీ.. భారాస నేత జేబులు నిండాయి. కాళేశ్వరంపై రూ.లక్షా 30వేల కోట్లు ఖర్చు చేస్తే మేడిగడ్డ కూలిపోయింది. కాళేశ్వరం ప్రాజెక్టు అప్పు తెలంగాణ ప్రజలు ఎన్నటికీ తీర్చలేనంత భారంగా మారింది. పదేళ్ల అధికారంలో ఉన్న భారాస ప్రభుత్వం కనీసం టెలిమెట్రీలు కూడా ఏర్పాటు చేయలేదు. కృష్ణా జలాలను జగన్ ప్రభుత్వం బేసిన్ అవతలకు తరలిస్తుంటే పట్టించు కోలేదు. కృష్ణా జలాల్లో 299 టీఎంసీలు మన హక్కు అయితే 190 టీఎంసీలకంటే ఎక్కువగా ఎప్పుడూ వాడలేదు. కృష్ణా బేసిన్‌లో ఆన్‌గోయింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి ఉంటే మన వాటా పూర్తిగా వాడుకునేవాళ్లం. ఏదుల, డిండి ప్రాజెక్టులను కూడా పదేళ్లలో పూర్తి చేయలేదని ఉత్తమ్ విమర్శించారు. ఈక్రమంలోనే శ్రీశైలం ప్రాజెక్టును ఏపీకి అప్పగిస్తామని 2021-22లో బీఆర్ఎస్ ఒప్పుకుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. నాగార్జున సాగర్ శ్రీశైలం ప్రాజెక్టుల్ని బోర్డుకు అప్పగిస్తామని 2021లో బీఆర్ఎస్ ఒప్పుకున్నదన్నారు. 2023 నవంబర్ లో సాగర్ ను ఏపీ ఆక్రమించింది.. ఏపీ ఆక్రమణ తర్వాతే సాగర్ సీఆర్పీఎఫ్ ఆధీనంలోకి వెళ్లిందన్నారు. ఉమ్మడి ఏపీలో శ్రీశైలం నుంచి రోజు 4.2 టీఎంసీలు తీసుకెళ్లారని చెప్పారు ఉత్తమ్. రాష్ట్రం వచ్చాక బీఆర్ఎస్ హయాంలో రోజూ 9.6 టీఎంసీలు దోచుకెళ్లారని ఆరోపించారు ఉత్తమ్. కృష్ణా నీళ్లను ఏపీకి దోచిపెట్టినందుకే గత ఎన్నికల్లో బీఆర్ఎస్ ను ఓడించారని విమర్శించారు. హరీశ్ రావు ఇరిగేషన్ మినిస్టర్ గా కాదు..అసలు దేనికి పనికి రాడన్నారు. తెలంగాణ ప్రజలు, రైతుల ప్రయోజనాలు కాపాడుతామని వ్యాఖ్యానించారు.ఏపీ నీళ్ల దోపిడికి పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం సహకరించిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు . జగన్ దోస్తీ కోసం రాయలసీమ లిఫ్ట్, పోతిరెడ్డిపాడు వదిలేశారని చెప్పారు. పదేళ్లలో శ్రీశైలం నుంచి జెట్ స్పైడ్ బేసిన్ 1200 టీఎంసీలు తరలించారని వ్యాఖ్యానించారు. తెలంగాణకు 550 టీఎంసీలు రావాల్సి ఉన్నా.. 298 టీఎంసీలు సరిపోతాయని చెప్పిన ఘనత కేసీఆర్ దేనని విమర్శించారు. కేసీఆర్ అసమర్థత,చేతగాని తనం వల్లే పాలమూరుకు నీటి కష్టాలు వచ్చాయన్నారు. పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ కనీసం టెలిమెట్రీ పరికరాలు కూడా పెట్టలేదని విమర్శించారు. కేసీఆర్ పదేళ్లు పాలమూరు ప్రాజెక్టులను పట్టించుకోలేదని విమర్శించారు. మేడిగడ్డ కూలితే ఒక్క పిల్లర్ కూలిందని వాదిస్తున్నారు. వాళ్లే కట్టారు..వాళ్లే దోచుకున్నారు..వాళ్లే కూలగొట్టారు. కాళేశ్వరం అప్పులు తెలంగాణ ప్రజలకు ఎప్పటికీ భారమే. పాలమూరుకు వేల కోట్లు ఖర్చు చేసి ఒక్క ఎకరాకు నీళ్లివ్వలే. నీళ్ల కోసం కాదు బీఆర్ఎస్ నేతలు జేబులు నింపేందుకు కట్టారు. కృష్ణా నీళ్లలో ఏపీ దోపిడిని కేంద్రానికి వివరించాం.. కృష్ణా జలాల వాటా విషయంలో తెలంగాణకు అన్యాయం జరుగుతోంది. ఏపీ నీళ్ల దోపిడిలో కేంద్రం జోక్యం చేసుకోవాలని ఉత్తమ్ అన్నారు.



### వాటా మేరకే నీటిని వాడుకుంటున్నాం

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు తెలంగాణ రాష్ట్రానికి చెందిన పలువురు నాయకులు ఆంధ్రప్రదేశ్ జల దోపిడీకి పాల్పడుతోందంటూ చేసిన ఆరోపణలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించారు. కృష్ణా నదిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధిక నీటిని వాడుకుంటుందన్న తెలంగాణ నేతల వాదనలో ఎటువంటి వాస్తవం లేదని ఆయన స్పష్టం చేశారు. కృష్ణా జలాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించిన వాటా మేరకే నీటిని వినియోగిస్తున్నట్లు ఆయన తెలిపారు.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో గోదావరి నదిలో మిగులు జలాలు పుష్కలంగా ఉన్నాయని, సముద్రంలో కలిసే నీటిని మాత్రమే అదనంగా వాడుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. కృష్ణా జలాల విషయంలో మాత్రం కొంత సమస్య ఉందని, దీనికి సత్వర పరిష్కారం కనుగొనవలసిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

## కెసిఆర్ చెప్పినంత మాత్రాన కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోతుందా?

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. రైతులకు రుణమాఫీ సహా పలు కీలక హామీలను అమలు చేసినట్లు వివరించారు. ఇలాంటి పరిస్థితుల్లో, కాంగ్రెస్ గ్రాఫ్ తగ్గిపోతు౦దనే వాదన నమ్మశక్యం కాదని స్పష్టం చేశారు. కేసీఆర్ గ్రాఫ్ పూర్తిగా కిందపడిపోయి, ఫామ్ హౌజ్‌కే పరిమితం అయిపోయిందని వ్యాఖ్యానించారు. 'నీ అల్లుడు, బిడ్డ హరీష్ రావు, కవితలు ఇతర పార్టీల వైపు చూస్తున్నారు. ఇదే మీ పార్టీ పరిస్థితిని అర్థమయ్యేలా చేస్తుంది' అంటూ కేసీఆర్‌కు చురకలంటించారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా అదృశ్యం అవుతుందని,ఆ పార్టీలో తండ్రి, కొడుకు మాత్రమే మిగిలిపోతారని గౌడ్ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.

## ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్‌గా విజేందర్ గుప్తా

(మొదటి పేజీ తరువాయి)

గుప్తాను పార్టీ ఎంపిక చేసింది. ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్‌గా పార్టీ తనను ఎంపిక చేయడంపై విజేందర్ గుప్తా హర్షం వ్యక్తంచేశారు. ఈనేపథ్యంలో ఆయనకు సంబంధించిన ఓ ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది. దాదాపు 10 ఏళ్ల క్రితం అసెంబ్లీ నుంచి ఆయన బహిష్కరణకు గురయ్యారు. తాజాగా ఆయన అదే సభకు స్పీకర్‌గా ఎంపిక కావడం గమనార్హం.2015లో దిల్లీ అసెంబ్లీలో ఆప్ ఎమ్మెల్యే ఆల్కాలాంబాపై మరో ఎమ్మెల్యే ఓపీ శర్మ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. దీంతో సభలో ఒక్కసారిగా ఆందోళనలు చెలరేగాయి. ఇందులో పాల్గొన్న భాజపా ఎమ్మెల్యే అయిన విజేందర్ గుప్తాను అప్పటి స్పీకర్ ఆరోజు సాయంత్రం 4 గంటల వరకు సభ నుంచి బహిష్కరించారు. అయితే బయటకు వెళ్లేందుకు ఆయన నిరాకరించడంతో.. మార్షల్స్ గుప్తాను భుజాలపై ఎత్తుకొని అసెంబ్లీ నుంచి బయటకు తీసుకెళ్లారు. తాజాగా దీనికి సంబంధించిన ఫొటోలు వైరల్ అయ్యాయి. ఇదిలాఉంటే.. రామ్‌లీలా మైదానంలో గురువారం వేల మంది ప్రజల సమక్షంలో దిల్లీ సీఎంగా రేఖా గుప్తా ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తోపాటు ఎన్డీయే నేతలు, పలువురు కేంద్ర మంత్రులు, ఎంపీలు హాజరయ్యారు. భాజపా పాలిస్తున్న 14 రాష్ట్రాల్లో ఎక్కడా మహిళా ముఖ్యమంత్రి లేకపోవడంతో పార్టీ అధిష్ఠానం రేఖాగుప్తా వైపు మొగ్గు చూపినట్లు తెలుస్తోంది.

## అన్నివర్గాలను మోసం చేసిన రేవంత్: కిషన్ రెడ్డి



**యాదాద్రి,ఫిబ్రవరి 20 (తెలుగు - వెలుగు):** రేవంత్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి నిలదీశారు. గురువారం యాదాద్రిలో కిషన్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. అన్నివర్గాలను రేవంత్ ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు నాటకాలాడుతున్నాయని ఆరోపించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో 3 స్థానాల్లోనూ బీజేపీదే విజయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై అన్నివర్గాల్లోనూ వ్యతిరేకత ఉందని కిషన్‌రెడ్డి విమర్శించారు.

## ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరైన రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,20 (తెలుగు - వెలుగు):**నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టుకు సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. ఎన్నికల ప్రచార సమయంలో రేవంత్‌రెడ్డిపై నల్గొండ టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో, బేగంబజార్ పీఎస్‌లో, మెదక్ జిల్లా కౌడిపల్లి పీఎస్ పరిధిలో మొత్తం మూడు కేసులు నమోదయ్యాయి. ఈ కేసుల విచారణ నిమిత్తం ఆయన కోర్టుకు హాజరయ్యారు. రేవంత్‌రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు.. భారాస ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా కేసులు నమోదు చేసిందని టీపీసీసీ లీగల్‌సెల్ వైస్ ఛైర్మన్ తిరుపతి వర్మ తెలిపారు. తదుపరి విచారణను ప్రజాప్రతినిధుల కోర్టు మార్చి 23కి వాయిదా వేసింది.



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
శుక్రవారం, 21 ఫిబ్రవరి 2025





## మొదటి ప్రాధాన్యత ఓటు పేరాబత్తులకు వేసి గెలిపించండి: ఎమ్మెల్యే నల్లమిల్లి

**తెలుగు – వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** కూటమి ప్రభుత్వం గత ఏడు నెలలుగా చేసిన అభివృద్ధి, రాబోయే కాలం లో చేయనున్న అభివృద్ధి వివరిస్తూ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గురువారం పెదపూడి మండలం కుమారప్రియంలో పట్టభద్రుల ఓటర్లను ఎమ్మెల్యే నల్లమిల్లి కలిసి ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. జడ్పీ హైస్కూల్, ఇంటింటికి వెళ్లి గ్రాడ్యుయేట్ ఓటర్లను ఎమ్మెల్యే నల్లమిల్లి కలిసి పేరాబత్తులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.పలువురు ఎన్ డి ఏ నేతలు,కార్యకర్తలు ఉన్నారు.

## పారిశుద్ధ్య పనులు,చెత్త సంపద కేంద్రం పరిశీలన



**తెలుగు – వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** అధికారి విధులు సక్రమంగా నిర్వహిస్తే కింద సిబ్బంది మరింత ఉత్సాహంగా పనిచేస్తారనే దానికి తార్కాణం ఇవోఆర్డి ఎమ్ఎస్ఎన్ రెడ్డి. గురువారం ఉదయాన్నే పెదపూడి ఇవోఆర్డి ఎంఎస్ఎన్ రెడ్డి పెద్దాడ పంచాయతీకి చెందిన చెత్త నుండి సంపద తయారీ కేంద్రం పరిశీలించి కార్యదర్శికి పలు సూచనలు చేశారు.అనంతరం పంచాయతీచే నిర్వహిస్తున్న వాటర్ ట్యాంక్ పరిశీలించారు.తదనంతరం గొల్లల మామిడాడ లో పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది సేకరిస్తున్న చెత్తపై ప్రత్యేక దృష్టి పెట్టి ఏవిధంగా తడి పొడి చెత్త వేర్వేరు చేస్తున్నారో పరిశీలించి సిబ్బందికి ఎంఎస్ఎన్ రెడ్డి పలు సూచనలు చేసారు.

## నేడు బంట్వారం గ్రామంలోని గొర్రెలు, మేకల సంత ముఖ్యఅతిథిగా మర్పల్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్ మహేందర్ ప్రారంభోత్సవం



వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం తెలుగు వెలుగు ప్రతినిధి ఫిబ్రవరి : **20: బంట్వారం:** నేడు బంట్వారం మండల కేంద్రంలో మేకలు గొర్రెల సంత ఏర్పాటు చేయనున్నట్లు మర్పల్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్ మహేందర్ రెడ్డి రానున్నాడని మర్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాదగిరి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో గొర్రెలు, మేకల సంతను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ ప్రతి శుక్రవారం సంత ఉంటుందని చెప్పారు. అనంతరం మా ప్రతినిధితో మర్పల్లి డైరెక్టర్ యాదగిరి మాట్లాడుతూ పరిసర గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## మహా కుంభమేళాలో పుణ్య స్థానం ఆచరించిన కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకుడు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్ పల్లి జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ సతీసమేతంగా మహా కుంభమేళలో గంగా ,యమున, సరస్వతి సంగమం లొ పుణ్య స్థానం ఆచరించారు. ప్రేమ కుమార్ కుటుంబ సమేతంగా ప్రధానఆలయాలలోప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.



## శ్రీ కోటి భువనేశ్వరి శ్రీ కోటి బిల్వ లింగేశ్వర కళ్యాణం కమనీయం రమణీయం







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సదాశివపేట మండలం తంగడపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ కోటి బిల్వ లింగేశ్వర మఠం, శ్రీ గురు గంగాధర మహా స్వామి ఆశ్రమం 29వ వార్షికోత్సవములు పురస్కరించుకొని 13 ఫిబ్రవరి నుండి 20 ఫిబ్రవరి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తూ చివరి రోజు ఆది దంపతులైనటువంటి శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో భాగంగా శాస్త్రముగా ఉత్సవ విగ్రహాలకు మంగళ వాయిద్యాలతో నది స్నానం ఆచరింప చేసి శ్రీ బడంపేట రాచరాయ స్వామి దేవస్థానం వారు సమర్పించిన పట్టు వస్త్రములతో అలంకరించి కళ్యాణ ఘట్టాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు ఆశ్రమ పీఠాధిపతి షటస్థల బ్రహ్మ 108 శ్రీశ్రీశ్రీ శివయోగి శివచార్య మహాస్వామి అన్నారు. అదేవిధంగా ప్రతిఏటా పార్వతీ పరమేశ్వర కళ్యాణం నిర్వహించడం ఎంతో శుభకరం లోకమంతా సుభిక్షంగా ఉండాలి, సస్య శ్యామలమైనటువంటి పంటలతో లోకమంతా విరాజిల్లాలని ఆదిదంపతులు అయినటువంటి పార్వతి పరమేశ్వరుల ఆశీస్సులు అందరి పైన ఉండాలని పూజ్య గురువర్యులు మంగళ ఆశీస్సులు అందజేశారు. తదుపరి తంగడపల్లి గ్రామం భక్తులు ఈనాటి అన్న ప్రసాదము మరియు అప్ప గారికి తులాభార కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ కొట్టురేశ్వర మహాస్వామి, సాంబయ్య దాత, డాక్టర్ మహాంతయ్య స్వామి బక్కయ్య స్వామి జంగం మహేష్ స్వామి మడి వాలయ్య స్వామి, విజయ్ స్వామి, బడంపేట దేవస్థానం అర్చకులు, వివిధ గ్రామాల అర్చక స్వాములు ,వివిధ గ్రామాల భక్తులు మహిళా మణులు అధిక సంఖ్యలో పాల్గొని పార్వతి పరమేశ్వరులకు ఒడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకుని మంగళ హారతి మహా ప్రసాదం స్వీకరించినట్లు నిర్వాహకులు తెలియజేశారు.

## పదవులు పొందిన ప్రతి ఒక్కరూ పార్టీ శ్రేయస్సు కోసం పాటుపడాలి: బండి రమేష్



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** పదవులు తీసుకున్న ప్రతి ఒక్కరు పూర్తిస్థాయిలో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. ఇటీవల నియోజవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన ఎండి సలీం బాల నగర్ లోని పార్టీ కార్యాలయంలో గురువారం బండి రమేష్ ని కలిసి పార్టీ ధ్రువపత్రాన్ని పొందారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పార్టీ పదవులు ప్రజాసేవకే వినియోగించాలని అధికార దర్పానికి కాదని సూచించారు. ఈ సందర్భంగా సలీంను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, మధు గౌడ్ ,అస్లాం, కిట్టు, భరత్ ,నరేందర్, రంగస్వామి, ప్రణతి ,బాలరాజ్, పర్వేజ్ ,వెంకటేష్ ,తోమస్ తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూ హెచ్‌లో ఘనంగా సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** బంజారాల గురువు ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహరాజ్ 286 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జె ఎన్ టి యు హెచ్ లో భోగ్ బండారో కారక్రమము, మెరామ యాడి, సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి వైస్ ఛాన్సలర్ కిషన్ కుమార్ రెడ్డి,కమిషనర్ ఆఫ్ ఇన్కమ్ ట్యాక్స్ లవుడియా జీవన్ లాల్,మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ , రిజిస్ట్రార్ కే.వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా వచ్చిన జీవన్ లాల్ హాజరై సేవాలాల్ మహరాజ్ జీవిత చరిత్ర గురించి, గోర్ బోలి గురించి,లక్మిష బంజారా యొక్క విశిష్టతను గురించి, నెహ్రూ విగ్రహం సమావేశ మందిరంలో విద్యార్థులను ఉద్దేశించి చాలా చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ సెల్ కోఆర్డినేటర్ మాధవి కుమారి, ప్రిన్సిపాల్ నరసింహారెడ్డి, సీనియర్ ప్రొఫెసర్ నిమ్మ నాయక్ ,ఆంజనేయ ప్రసాద్ , బాలు నాయక్, రూప్ సింగ్, రాంజీ నాయక్ , సైదా నాయక్ లు ప్రసంగించారు. ఇంకా ఈ కార్యక్రమంలో బంజారా విద్యార్థి సంఘం రాష్ట్ర చైర్మన్ ధారావత్ నరేందర్ నాయక్ ,వ్యవస్థాపకులు భూక్యా రాజ్ కుమార్,రాష్ట్ర నాయకులు లకావత్ భాను ప్రకాష్ నాయక్ , జేఎన్టీయూ హెచ్ బంజారా విద్యార్థి సంఘం అధ్యక్షులు ధరావత్ వినోద్ నాయక్ మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకాష్ నాయక్, శశికుమార్ ,సురేష్, జీవన్,రాహుల్,సింహాద్రి,గోపినాథ్,విష్ణు ,మోహి ,ప్రణీత,సంధ్య,శిల్ప,వైశాలి,అనుష,తేజస్విని,ఉష, దివ్య కళ్యాణి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సత్తెమ్మ తల్లిని దర్శించిన ఎమ్మెల్యే

**తెలుగు – వెలుగు, తూ గో జిల్లా బ్యూరో (అనపర్తి):** సబ్బెళ్ళ వంశీకుల తల్లిగా ప్రసిద్ధిగాంచిన సత్తెమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా గురువారం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పలువురు ఎన్ డి ఏ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.



## దొంతమూరులో భూముల రీ సర్వే ప్రక్రియ పరిశీలించిన కలెక్టర్ ప్రశాంతి



**తెలుగు – వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి, రాజమహేంద్రవరం):** భూముల సమగ్ర రీ సర్వే ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని భూ యజమానుల భాగస్వామ్యం చేయడంలో భాగంగా సర్వే జరిగే సమయంలో సరిహద్దు భూముల వ్యక్తులు హాజరయ్యే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. గురువారం రంగంపేట మండలం దొంతమూరులో రీ సర్వే ప్రక్రియ కలెక్టర్ ప్రశాంతి పరిశీలించారు.రీ సర్వేపై భూ యజమానులు ఎవరైనా అభ్యంతరం వ్యక్తం చేస్తే తిరిగి రీ సర్వే చేయవలసి ఉంటుందని అడంగల్,ఆర్ఓఆర్, పట్టాలను నిశితంగా పరిశీలించి సర్వే చేయాలని కలెక్టర్ ఆదేశించారు. విధి నిర్వహణలో గ్రామస్థాయి అధికారులు, సిబ్బంది పనితీరు జవాబుదారీతనం ఉండేలా మండల స్థాయి అధికారులు పర్యవేక్షించాలని కలెక్టర్ ప్రశాంతి స్పష్టం చేశారు.రీ సర్వే కి సంబంధించి రీఓపెన్ అర్జీలు రావడం గుర్తించి వాటి పరిష్కార స్థాయి వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తున్నట్టు ఆమె చెప్పారు. ఉద్దేశపూర్వకంగా రికార్డులు ట్యాంపరింగ్ చేసిన,తప్పుగా నమోదు చేసిన అటువంటి వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. అనంతరం కలెక్టర్ ప్రశాంతి దొంతమూరులో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్వే అధికారి బి లక్ష్మీనారాయణ, తహసిల్దార్ కె అనసూయ, ఇతర రెవెన్యూ, సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపరచుకోవాలి...

● బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దేపల్లి రాజేశ్వరరావు





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** యువత స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపరచుకోవాలనీ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దేపల్లి రాజేశ్వరరావు సూచించారు. కెపిహెచ్బి డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు వరలక్ష్మి, శంకర్ దంపతులు ఆహ్వానం మేరకు వారి కుమారుడు సాయి తెల్లాపూర్ లో ఏర్పాటుచేసిన డ్రీమ్ కార్డెల్స్ (కలల ఉయల) స్టూడియో ప్రారంభోత్సవంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దేపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని స్టూడియోను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత ఉద్యోగ అవకాశాల కోసం కాలయాపన చేయకుండా స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలనిసాయి చేసినటువంటి ఈ ప్రయత్నం ఫలించాలని భవిష్యత్తులో మంచి ఫలితాలు పొంది తన కలలను నిజం చేసుకోవాలని ఆశీర్వదించారు. అనంతరం వద్దేపల్లి రాజేశ్వరరావుని వరలక్ష్మి,శంకర్ దంపతులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కెపిహెచ్బి కంటెస్టెంట్ కార్పొరేటర్ ప్రీతం రెడ్డి, డివిజన్ నాయకులు సులోచన, శ్రీహరి, మహేందర్, పావని,ప్రసాద్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ సంఘాల ప్రతినిధులు సమస్యల పరిష్కారం కోసం పాటుపడాలి: కార్పొరేటర్ దొడ్ల



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** సంక్షేమ సంఘాల ప్రతినిధులు సమస్యల పరిష్కారం కోసం పాటుపడాల నీ ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ శంషిగుడా పరిధిలోని ఇంద్రహిల్స్ లో జరిగిన కాలనీ అసోసియేషన్ ఎన్నికల్లో ప్రెసిడెంట్ గా గెలుపొందిన వెంకట్ నాయక్ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ని యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన అధ్యక్షునుకి శుభాకాంక్షలు తెలిపారు. అసోసియేషన్ కమిటీ ని ఏర్పాటుచేసుకుని కార్యవర్గ సభ్యులందరు సమిష్టిగా కలిసి పనిచేస్తూ కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోశెట్టిగౌడ్, మహిపాల్ గౌడ్, జి.రామారావు, నరసింహులు, కాంతారావు, బి.చందు, సతీష్, రంజిత్, రమేష్, శ్రీను, ఉరుకుందు, చిన్న రాజు తదితరులు పాల్గొన్నారు.

## బీరంగూడ గుట్ట మహాశివరాత్రి మహోత్సవములు ఏర్పాట్లు పరిశీలించిన సంగారెడ్డి ఆర్ డి ఓ, రవీందర్ రెడ్డి.

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** ఆమీన్ పూర్ గ్రామం మరియు మండలంలో గల బీరంగూడ గుట్ట పైన గల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం, మహా శివ రాత్రి మహోత్సవం ఏర్పాట్లను పరిశీలించరు మరియు శివరాత్రి రోజు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగాకుండా మరియు పండుగ వాతావరణంలో ఎలాంటి అవంచానియా ఘటనలు లేకుండా చూసుకోవాలి అని దేవాలయ కార్య నిర్వహణధికారి ఉప్పాల శశిధర్ తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఆర్ డి ఓ గారు దేవాలయం మొత్తం కలియ తిరిగారు. ప్రతి ఒక్క భక్తునికి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని ఆలయ చైర్మన్ బైసా సుధాకర్ గారికి సూచచిండం జరిగింది. ఈ కార్యక్రమం లో అమీన్ పూర్ తహసీల్దార్ హరి ప్రసాద్ గారు, గర్దవార్లు, ఆలయ అర్చక బృందం పాలొగొని తీర్ధ ప్రసాదలు అందించారు.







## కొన్నెలో పేదింటి పెళ్లికి ఆర్థిక సాయం

### గ్రామంలో ప్రతి పేదకుటుంబ్బాన్ని ఆడుకుంటా సామజిక సేవకుడు కోడూరు శివకుమార్ గౌడ్

**బచ్చన్నపేట పిబ్రవరి 20 (తెలుగు – వెలుగు):** మండలంలోని కొన్నే గ్రామానికి చెందిన పసుల భాస్కర్ బాలమణి దంపతుల కూతురు శృతి రమేష్ వివాహానికి కొన్నే గ్రామానికి చెందిన సామాజిక సేవకుడు కోడూరు శివకుమార్ గౌడ్ గురువారం హాజరై వధూవరులను ఆశీర్వదించి పెళ్లి కానుకగా ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ.కొన్నే గ్రామంలో తన వంతుగా ప్రతి పేద కుటుంబ్బాన్ని అదుకుంటానని అన్నారు.పేద ప్రజలను అదుకోవడంలోనే తృప్తి ఉందన్నారు. ఇటికాల అభినయ్,ఏంటే శ్రీనివాస్, పారుపల్లి రాములు,యాట రాజేందర్, పసుల బిక్షపతి, రవి,పరశురాములు, సాయి, కిష్టయ్య, పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి 25 కిలోల బియ్యం అందజేత



**బచ్చన్నపేట పిబ్రవరి 20 (తెలుగు – వెలుగు):**గత కొద్ది రోజుల క్రితం బచ్చన్నపేట మండలం నక్కవానిగూడెం గ్రామానికి చెందిన గంపల రాజవ్వ అనారోగ్యంతో బాధపడుతూ మరణించగా వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొట్టు గణపతి పరామర్శించి బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి ఆదేశానుసారం 25 కేజీల బియ్యాన్ని ఆర్థిక సహాయంగా అందించారు అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ వారి కుటుంబాన్ని పరామర్శించి సహాయాన్ని అందించిన గణపతికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బోడపట్ల ఐలయ్య, నాయకులు బొట్టు సతీష్, బొట్టు అనిల్ కుమార్, ( నాని ) శివ తదితరులు పాల్గొన్నారు.

## పిర్జాదిగూడ మున్సిపల్‌కు ప్రత్యేక అధికారి

### - వారంలో మూడు రోజులు ఇక్కడే



**మేడ్చల్ మల్కాజ్గిరి,పిబ్రవరి 20 (తెలుగు – వెలుగు):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్ గా కే సత్యనారాయణ గురువారం బాధ్యతలు స్వీకరించారు. జిహెచ్ఎంసి అడిషనల్ కమిషనర్ కౌన్సిల్ సెక్రెటరీ గా పని చేస్తూ అదనపు బాధ్యతలుగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్ గా నియమితులయ్యారు.

## విజ్ఞానం,సాంకేతికత సమావేశానికి హాజరైన ఎంపీ గడ్డం వంశీ

**పెద్దపల్లి,పిబ్రవరి 20 (తెలుగు – వెలుగు):** పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఢిల్లీలో జరిగిన విజ్ఞానం,సాంకేతికత సమావేశానికి హాజరై, వివిధ మంత్రిత్వ శాఖల పురోగతిని సమీక్షించారు.ఈ సమావేశంలో దేశంలోని సాంకేతిక రంగ అభివృద్ధి,పరిశోధనలు,కొత్త ఆవిష్కర ణలపై చర్చించడంతో పాటు, భవిష్యత్తులో అమలు చేయాల్సిన ప్రణాళికలపై విశ్లేషణ జరిగింది.ఎంపీ వివిధ మంత్రిత్వ శాఖల అధికారులతో సమావేశమై,దేశంలోని కీలక రంగాల్లో పురోగతిని మెరుగుపరచేందుకు సూచనలు అందించారు. ప్రత్యేకంగా, విజ్ఞానం సాంకేతికత ద్వారా ప్రాంతీయ అభివృద్ధిని వేగవంతం చేసేందుకు అవసరమైన చర్యలపై దృష్టి సారించారు.



## ప్రభుత్వ ప్రాధాన్య పథకాలకు విరివిగా రుణాలు ఇవ్వాలి: ట్రైని కలెక్టర్ మనోజ్






**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** ట్రైనీ కలెక్టర్ అధ్యక్షతన డిసిసి డిఎల్ఆర్సి సమావేశం. లిఎస్సీ కార్పొరేషన్ ఎస్సీ కార్పొరేషన్ యూనిట్ల రౌండింగ్ పనులు వేగవంతం చేయాలి. స్వయం సహాయక సంఘాలకు రుణాలు విరివిగా మంజూరు చేయాలి. ప్రభుత్వ ప్రాధాన్య పథకాలకు విరివిగా రుణాలు అందజేయాలని సంగారెడ్డి జిల్లా ట్రైనీ కలెక్టర్ మనోజ్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ట్రేని కలెక్టర్ మనోజ్ అధ్యక్షతన జిల్లాస్థాయి బ్యాంకర్స్ కమిటీ (డిసిసి) డిఎల్ఆర్సి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆర్బిఐ ఏజీఎం దేబోజిత్ బారువా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బ్యాంకర్ల ను ఉద్దేశించి ట్రైనీ కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో, డిసెంబర్ 2024 – 25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వివిధ బ్యాంకుల ద్వారా అందజేసిన వ్యవసాయ ,వ్యవసాయేతర రుణాల వివరాలు, ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన యూనిట్లు, గ్రౌండింగ్ అయిన యూనిట్లు, మహిళా స్వయం సహాయక సంఘాలకు అందజేసిన రుణాల వివరాలు టార్గెట్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ప్రాధాన్య అంశాలకు బ్యాంకర్లు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళా స్వయం సహాయక సంఘాల కుటుంబాల్లో మార్పులు తీసుకురావడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన యూనిట్ల గ్రౌండింగ్ పనులు వేగవంతం చేయాలని సూచించారు. ఎస్సీ ఎస్టీ నిరుద్యోగ యువకులకు ప్రభుత్వ మంజూరు చేసిన స్వయం ఉపాధి పథకాలకు విరివిగా రుణాలు అందజేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలన్నారు. వ్యవసాయ వ్యవసాయతర రుణాలు విరివిగా మంజూరు చేయాలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి అన్ని రకాల రుణాలకు సంబంధించిన టార్గెట్ ను సకాలంలో పూర్తయ్యేలా బ్యాంకర్లు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ రీజినల్ మేనేజర్ సూర్య ప్రకాష్ యూబీఐ రీజినల్ మేనేజర్ వికాస్ కుమార్ నాబార్డ్ ఏజీఎం కృష్ణ తేజ నాబార్డ్ ఎల్డీఎం గోపాల్ రెడ్డి, సీఈవో జానకి రెడ్డి, పి డి ఆర్ డి ఓ జ్యోతి, పిడి మెప్మా గీత, ఈ డి ఎస్ సి కార్పొరేషన్ రామాచారి, సంబంధిత జిల్లా అధికారులు, వివిధ బ్యాంకు మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రికి 1.08 కోటి రుద్రాక్షలతో మహా శివలింగం



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** ఈనెల 26వ తేదీన మహాశివరాత్రి సందర్భంగా 1.08 కోటి రుద్రాక్షలతో మహా శివలింగాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ డాక్టర్ శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి తెలిపారు. సంగారెడ్డి మండలం ఫసల్వాదిలోని ఆశ్రమంలో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. శివలింగం 18.50 అడుగుల ఉంటుందని పేర్కొన్నారు 23వ తేదీన ఫసల్వాదిలోని ఆశ్రమంలో రుద్రాక్షలతో తయారుచేసిన శివలింగాన్ని ఆవిష్కరిస్తామని చెప్పారు. 26వ తేదీన మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా 1.08 కోట్ల రుద్రాక్షలతో తయారుచేసిన శివలింగానికి భక్తులు అభిషేకం చేసే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. గత సంవత్సరం 18 అడుగుల భస్మ శివలింగాన్ని తయారు చేసినట్లు వివరించారు. ప్రపంచంలోనే మొదటిసారిగా రుద్రాక్షలతో శివలింగాన్ని ఆశ్రమంలోనే తయారు చేసినట్లు తెలిపారు. మహాశివరాత్రికి ప్రతి సంవత్సరం ఒక్కో రకం శివలింగాన్ని తయారు చేసి భక్తులకు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో మహాశివరాత్రికి పాల్గొనాలని కోరారు. సమావేశంలో విద్యాపీఠం సభ్యులు తోపాజి అనంత కిషన్, ప్రశాంత్ కుమార్ దారం సంజయ్ కుమార్, కృష్ణ మూర్తి, రాము, విట్టల్ దాస్, తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద శంకరంపేటలో షీటీం అవగాహన కార్యక్రమం

**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట ఫిబ్రవరి 20:** మెదక్ నుండి షీ టీమ్ బృందం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో శంకరంపేట ఎస్సై శంకర్ మాట్లాడుతూ....సోషల్ మీడియా ప్రభావంతో సైబర్ నేరాలు విచ్చలవిడిగా పెరిగిపోయాయని, ఫేస్బుక్, ట్విట్టర్, వాట్సాప్, యూట్యూబ్ మొదలైన వాటితో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని, వ్యక్తిగత సమాచారాన్ని గాని, వీడియోలను గాని సోషల్ మీడియాతో షేర్ చేయకూడదని, తెలియని వారితో చాటింగ్ చాలా ప్రమాదకరమని కొన్ని ఉదాహరణలు తెలియజేస్తూ విద్యార్థులను హెచ్చరించారు.విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటూ సత్ప్రవర్తనను కలిగి ఉండాలని తెలియజేశారుకార్యక్రమంలో జిల్లా షీ టీం బృందం విజయ్, ప్రమీల, విజయ రాణి, మండల విద్యాధికారి వెంకటేశం ప్రధానోపాధ్యాయులు విట్టల్, విజయ్ కుమార్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారుజిల్లా షీ టీం నెంబరు.. 6303923823.




## జగన్ గుంటూరు మిర్చి యార్డ్ పర్యటనతో ప్రభుత్వానికి వణుకు : వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు వేణు గోపాలకృష్ణ




**తెలుగు – వెలుగు, తూ.గో. జిల్లా బ్యూరో (అనపర్తి, రాజమహేంద్రవరం):** గుంటూరు మిర్చి రైతుల విషయంలో ముఖ్యమంత్రి బాధ్యతా రహితంగా వ్యవహరిస్తున్నారని,వైయస్ జగన్ గుంటూరు మిర్చి యార్డుకు వెళ్ళడంతో ప్రభుత్వానికి కంగారు పుట్టిందని మాజీమంత్రి, తూర్పుగోదావరి జిల్లా వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షులు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. గురువారం రాజమహేంద్రవరం గణేష్ చౌక్ ప్రెస్ క్లబ్ లో వేణు గోపాలకృష్ణ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం నిద్రావస్థలో ఉంటే ప్రతిపక్షం సమస్యను ప్రజలకు చూపించాలి వైయస్ జగన్ ఇదే పని చేశారని దీనిపై నిత్యం చేసే అబద్ధపు ప్రచారాన్ని కూటమి ప్రభుత్వం కొనసాగించిందని ఆరోపించారు.మిర్చి రైతుకు సరైన ధర లభించలేదని ఒప్పుకుంటూ గిట్టుబాటు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వేణు విమర్శించారు.మాజీ ముఖ్యమంత్రికి అవసరమైన భద్రతను ప్రభుత్వం ఎందుకు కల్పించలేకపోయిందని ఆయన ప్రశ్నించారు.రైతు నష్టపోతున్నా గిట్టుబాటు ధర ప్రకటించకపోవడం దారుణమని అన్నారు.ఓ చిన్నారి వైయస్ జగన్ తో సెల్ఫీ తీయించుకోవటానికి ప్రయత్నిస్తే ఐ టి డి పి దారుణంగా టోల్ చేసిందని ఆరోపించారు.విమర్శల ద్వారా ప్రతిపక్షాల నోరు మూయించి తద్వారా పాలనకొనసాగించాలనుకోవడం కరెక్ట్ కాదని వేణు హితవు పలికారు.ప్రతిపక్ష నేత సమస్యలను పరిశీలించడానికి వెళ్ళినా కేసు పెట్టాలని నిర్ణయం తీసుకోవడం దారుణం మంటూ విమర్శలు చేశారు. కేవలం వైఎస్ జగన్ గుంటూరు మిర్చి యార్డు పర్యటన వల్లే చంద్రబాబు కేంద్రానికి లేఖ రాశారని ఆయన తెలిపారు.వైయస్ జగన్ చేసిన పర్యటనతో ప్రభుత్వానికి వణుకు పుట్టిందని వేణు అన్నారు.అధికారపక్షం ఎక్కడ సమస్యలు పరిష్కరించకపోయిన ప్రతిపక్షం మేలుకొలుపుతూనే ఉంటుందని హెచ్చరించారు.ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను రాష్ట్ర ప్రజలు క్షమించరని మాజీ మంత్రి వేణు గోపాలకృష్ణ పేర్కొన్నారు.

## ఎల్ఆర్ఎస్‌పై అప్పుడు ఒక్కమాట. .. ఇప్పుడో ఒక మాటనా: చింత ప్రభాకర్, సంగారెడ్డి ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిది:** సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశం అయిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఫ్రీ ఎల్ఆర్ఎస్ అని ప్రకటించిన కాంగ్రెస్ ఇప్పుడు ఎందుకు ఎల్ఆర్ఎస్ ఫీజు కట్టాలని ప్రభుత్వం చెబుతుంది...?మార్చ్ 31 లోపు కడితే 25 శాతం రిబేట్ అవుతుందని చెప్పడం జనాలను మోసం చేసినట్లు అవుతుంది..కాంగ్రెస్ పాలన అర్థం కాకా ప్రజలు అయోమయంలో ఉన్నారు... ప్రతిపక్షంలో ఒక మాట అధికార పక్షంలో ఉన్నపుడు ఒక మాట మాట్లాడుతున్నారు..ఆరు హామీలు అమలు చేయకుండా ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుంది... ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకతక మొదలైంది...ప్రజల వ్యతిరేకత దృష్టిలో ఉంచుకొనే లోకల్ బాడీ ఎన్నికలను నిర్వహించడం లేదు. .. ఎన్నికలు ఎప్పుడు వచ్చిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధిచెప్పడానికి సిద్ధంగా ఉన్నారు.

## ఆలియా కుటుంబాన్ని పరామర్శించి ధైర్య సాహసలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్






**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం అంతారం గ్రామంలో తండ్రిని కొడుతున్నారనే ఆపేందుకు వెళ్లిన కన్న కూతురును నెట్టివేసి రాళ్లతో కొట్టడంతో నాలుగు రోజులు చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటనపై అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఎంఏ ముఖీమ్ తో కలిసి పరామర్శించారు , ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంకోల్ ఉర్దూ మీడియం పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న ఆలియా పై చిన్న విషయానికే తండ్రిని కొడుతున్నారనే ఆవేశంతో విడిపించేందుకు వెళ్లిన అలియా బేగం ను కొట్టడం చాలా బాధాకరమని ఆ నిందితులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని అలాగే ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎక్స్గ్రేషియే ప్రకటించాలని వాళ్లకు ఒక ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు, అలాగే రాష్ట్రంలో శాంతిభద్రత లోపించాయని రాష్ట్రంలో ఆడపిల్లలపై మర్డర్లు జరుగుతుంటే రాష్ట్ర ప్రభుత్వం నిద్ర పోతుందా అని ఆయన అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి అఘాయిత్యాలు పునావృతం కాకుండా చూడాలని అలాగే అలియా పై జరిగిన దాడిని తక్షణమే విచారణ జరిపి ఆ నిందితులకు కఠిన శిక్ష పడేలా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మునిపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ యువత ప్రధాన కార్యదర్శి%డ% పిఎస్ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ పైతర సాయికుమార్ మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మంతూరి శశికుమార్ మైనారిటీ అధ్యక్షులు చిలపల్లి మౌలానా,సీనియర్ నాయకులు కుద్భోద్దీన్ , యూత్ అధ్యక్షులు ఆనంద్ , అంతారం గ్రామ శాఖ అధ్యక్షులు ఎల్లప్ప, బిఆర్ఎస్ పార్టీ ఉప అధ్యక్షులు భాస్కర్ ,సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి ఎండీ ఆఫ్సర్, లింగంపల్లి బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అప్సర్, నవీన్,వరం మాజీ డైరెక్టర్ పడకంటి హాఫీజ్ ,ఎం ఎస్ ఫౌండర్ మరియు సామాజిక వైద్యులు డాక్టర్ సుల్తాన్ ,నాయకులు బుదేరా అక్బర్, విట్టల్, గార్లపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ఈశ్వరప్ప,,అంతారం గ్రామ మాజీ సర్పంచ్ ఎడ్ల శంకర్, బి ఆర్ ఎస్ పార్టీ మైనారిటీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు




# పిఎం ఇంటర్న్ షిప్‌కు దరఖాస్తుల ఆహ్వానం

### - ఎంపికైన వారికి నెలవారీ భత్యం

### - పరిశ్రమల శాఖ డైరెక్టర్ మల్సూర్

**మహబూబాబాద్ కలెక్టరేట్, ఫిబ్రవరి 20 (తెలుగు - వెలుగు):** ఇంటర్న్ షిప్ పథకం కింద నెలవారీ భత్యాన్ని అందించడానికి అర్హులైన విద్యార్థుల నుండి కేంద్ర ప్రభుత్వం దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఈ మేరకు కేంద్ర కార్పోరేట్ వ్యవహారాల మంత్రింత్వ శాఖ ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకం రెండో దశకు నోటిఫికేషన్ వెల్లడించింది. 21 నుండి 24 ఎల్ల లోపు వారు మార్చి 11 లోపు pminternship.mca.gov.inవెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.ఈ ఇంటర్న్ షిప్ కు ఎంపికైన విద్యార్థులకు ఏడాది పాటు నెలకు రూ.5 వేల చొప్పున, ఒక్కసారి సాయం కింద రూ.6 వేలు అందజేస్తారు. 12 నెలల వ్యవధిలో కనీసం 6 నెలలు ఉద్యోగ శిక్షణ ఉంటుందని, దరఖాస్తుదారుల కుటుంబంలో ఎవరూ ప్రభుత్వ ఉద్యోగి ఉండకూడదని ఎస్.ఎస్.సి ఇంటర్, ఐ.టి.ఐ, పాలిటెక్నిక్ డిప్లమా, డిగ్రీ కలిగి ఉండి కుటంబ ఆదాయం రూ. 8 లక్షలలోపు ఉండాలని, యువత నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ఇదో సువర్ణావకాశం అని పరిశ్రమల శాఖ డైరెక్టర్ మల్సూర్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఇతర వివరాలకు 1800 11 6090 టోల్ ఫ్రీ నెంబర్ లో లేదా pminternship.mca,gov.inని సందర్శించాలని పేర్కొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నహాక సమావేశానికి హాజరైన మంత్రి, నాయకుడు...





**కరీంనగర్,ఫిబ్రవరి 20 (తెలుగు - వెలుగు):** నేడు కరీంనగర్ డిసిసి కార్యాలయంలో నిర్వహించిన కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశానికి మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీ ఎన్నికల కరీంనగర్ అసెంబ్లీ కోఆర్డినేటర్ జంగా రాఘవ రెడ్డి, మానకొండూరు ఎమ్మెల్యే కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తో కలిసి పాల్గొన్న ,నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, పార్లమెంటు ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు, హుజురాబాద్ ఇంచార్జ్ వొడితెల ప్రణవ్ పాల్గొన్నారు.

# డైల్ యువర్ డిఎం ప్రోగ్రాంలో సలహాలు సూచనలు ఇవ్వండి

### - డిపోను అభివృద్ధి చేద్దాం సుఖమైన ప్రయాణాన్ని కొనసాగిద్దాం

**తొర్రూరు (ప్రతినిధి,ఫిబ్రవరి 20 (తెలుగు - వెలుగు):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల టీజీఎస్ఆర్టీసి బస్టాండ్ లో నేడు డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు డిపో మేనేజర్ పద్మావతి. తొర్రూర్ డిపో పరిధిలోని అన్ని రూట్ల లోని బస్సుల గురించి మరియు బస్టాండ్ లో మౌలిక సదుపాయాలు గురించి మరేదైనా ఇతర ప్రాంతాలకు బస్సులు కావలసిన ప్రస్తుతం నడుస్తున్న బస్సులలో ప్రయాణికులకు కలిగే ఇబ్బందులు వాటిపై సలహాలు సూచనలు కూడా ఇవ్వవచ్చు. ఈరోజు శుక్రవారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు డ యల్ యువర్ డిఎం కార్యక్రమం లో పాల్గొని మీ సమస్యలకు పరిష్కార మార్గం పొందవచ్చు. ఎవరైనా సరే 9959226053 ఈ నెంబర్ కు ఫోన్ చేసి సలహాలు సూచనలు ఇవ్వండి పొందిండి. ఒక ప్రకటన ద్వారా డిపో మేనేజర్ పద్మావతి ఈ విషయాలను వెల్లడించారు.



# డబ్ల్యుడిసి ద్వారా జిల్లాలో లక్ష ఎకరాలు సాగులోకి డ్వామా అధికారుల సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

**కడప టౌన్ ఫిబ్రవరి 20 (తెలుగు - వెలుగు):-** వాటర్ షెడ్ డెవలప్మెంట్ కమిటీల (డబ్ల్యుడిసి) ను సమర్థవంతంగా నిర్వహిస్తూ.. అనుబంధ శాఖల సమన్వయంతో వచ్చే ఏడాదికి జిల్లాలో లక్ష ఎకరాలను సాగుబడిలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి డ్వామా అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో.. జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో డీడబ్ల్యూసి - పీఎంకేఎస్ వై 2.0 (వాటర్ షెడ్ డెవలప్మెంట్ కమిటీ) ద్వారా జిల్లాలో చేపడుతున్న వివిధ రకాల నిర్మాణ పనుల పురోగతిపై.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి డ్వామా, అనుబంధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాటర్ షెడ్లు, ఫారం పాండ్లు, ఇంకుడు గుంతలు, స్టార్మ్, రైన్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాల ద్వారా.. సమీప నీటి వనరులను సద్వినియోగం చేసుకుంటూ.. వ్యవసాయ, ఉద్యాన పంటల సాగుతో మెట్ట భూములను సాగులోకి తీసుకురావాలన్నారు. వ్యవసాయంలో అంతర్భాగమైన ఉద్యాన, ప్రకృతి సాగు, పాడి, మత్స్య సంపదను గ్రామాల్లో అభివృద్ధి చేసే లక్ష్యంగా.. ప్రణాళికలు రూపొందించాలన్నారు. సాగులోకి తీసుకువచ్చిన వ్యవసాయ భూముల్లో సహజ పద్ధతుల ద్వారానే సేంద్రియ వ్యవసాయ సాగును అనుసరించి దిగుబడులను సాధించాలని సూచించారు.జిల్లాలో మరో ఏడాదిలోపు ఒక్క లక్ష ఎకరాలను సాగులోకి తేవాలని, ఉద్యాన పంటల సాగుకు పెంపొందించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. అందుకోసం.. అనుబంధశాఖలన్నీ అభివృద్ధి కమిటీగా ఏర్పడి.. రానున్న మూడు సంవత్సరాలలో.. ఎంపిక చేసిన 109 గ్రామాల్లో మొత్తం పచ్చదనంతో నింపాలన్నారు. వ్యవసాయ సాగుతో పాటు... 60% పైగా ఉద్యనసాగును, మిగిలిన సూక్ష్మ శాతాన్ని పశు సంపదతో పునరుజ్జీవ కల్పన సాధించాలన్నారు. సంవర్థక వైపు మళ్లించేందుకు.. సుస్థిరమయిన వనరులను సమకూర్చేందుకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. సాగుబడిలో ఎన్ని ఎకరాలు



ఉన్నాయి ? ఏఏ పంటలు ప్రస్తుతం సాగులో ఉన్నాయి ? ప్రస్తుత వ్యవసాయ స్థితి.. మొదలైన వివరాలను క్షేత్ర స్థాయిలో తెలుసుకోవాలన్నారు. అన్ని రకాలైన వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు.. సమన్వయంతో జిల్లాలో వినూత్న ఆవిష్కరణకు శ్రీకారం చుట్టాలన్నారు. అందు కోసం క్షేత్ర స్థాయిలో సూక్ష్మ దృష్టితో సర్వేలు నిర్వహించాలన్నారు. అత్యుత్తమ ఫలితాల కోసం.. సిబ్బందికి కొత్తతరహా సాంకేతిక పద్ధతులపై అవగాహన కోసం.. ఇతర జిల్లాలు, లేదా రాష్ట్రాలకు తీసుకెళ్లి అక్కడ అవలంభిస్తున్న వినూత్న విధానాలపై ఒరియెంటేషన్ క్యాంపులను ఏర్పాటు చేయాలన్నారు. ముందుగా అన్ని గ్రామాల్లో సామాజిక స్థితిగతులు, ఆర్థిక స్థితిగతులు, అక్కడ అందుబాటులో ఉన్న వనరులు, వనరులను సద్వినియోగం చేసుకునేందుకు చేపట్టాల్సిన చర్యలకు సంబంధించిన ప్రణాళికలు రూపొందించడం.. వంటి అంశాలపై దృష్టి సారించాలన్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో సుస్థిర అభివృద్ధి సాధనకు అవసరమైన చర్యలు చేపట్టాలని, ముందుగా ప్రతి మండలంలోని ఒక్కో గ్రామాన్ని పైలెట్ గా ఎంపిక చేసి 100 గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ప్రారంభించాలన్నారు. సేంద్రియ సాగుబడిలో పండించిన పంట దిగుబడులను ఇప్పుడిప్పుడే పట్టణ ప్రాంత ప్రజల నుండి ఆదరణ మరింత పెరుగుతోందన్నారు. భవిష్య తరాలకు ప్రకృతి వ్యవసాయం యొక్క అవసరం, ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. ప్రకృతి వ్యవసాయ సాగుబడి, అందులో లాభాలపై గ్రామీణ ప్రాంత ప్రజలకు విస్తృత స్థాయి అవగాహన పెంపొందించాల్సి అవసరం ఇందన ఉందన్నారు.జిల్లాలో స్థలం అనుకూలత ఉన్న అంగన్వాడీ కేంద్రాలలో లేదా పాఠశాలల్లో... న్యూట్రీ గార్డెన్స్ ఏర్పాటుకు మ్యాపింగ్ చేయాలన్నారు. సంబంధిత అంగన్వాడీ ఆయాలలో సంబంధిత అంగన్వాడీ సిబ్బందితో.. అలాగే పాఠశాలల్లో పాఠశాల పేరెంట్స్ కమిటీలు ఏర్పాటు చేసి.. నిర్వహణ, సహకార బాధ్యతలు అప్పజెప్పాలన్నారు. అంతేకాకుండా.. వ్యవసాయశాఖ, ఉద్యానవన శాఖ, పశుసంవర్ధక శాఖ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, ఎస్సి కార్పొరేషన్ సంస్థ మొదలైన అన్ని అనుబంధ శాఖలు ఒక వేదిక పైకి వచ్చి నిర్వర్తించాల్సిన బాధ్యతలను సకాలంలో నిర్వహిస్తూ.. జిల్లాకు కేటాయించిన లక్ష్యం సాధనకు కృషి చేయాలన్నారు. స్వయం సహాయక సంఘాలు, వివోలు, ఎన్పీఎం (నాన్ పెస్టిసైడ్ మేనేజ్మెంట్) షాప్ నిర్వాహకులను కూడా.. న్యూట్రీ గార్డెన్ లకు నిర్వహణ, సహకారం అందించేలా ప్రోసీడింగ్స్ తయారు చేయాలన్నారు. బయోడైవర్సిటీ విధానం ద్వారా అన్ని రకాల పంటలను పండించేలా రైతులను, యువతను ప్రోత్సహించాలన్నారు. ఇందులో క్యాటిల్ షెడ్ లు, టెర్రస్ గార్డెన్స్, కిన్నెర గార్డెన్స్, గోకులం న్యూట్రిషన్ కమ్యూనిటీ నర్సరీలు, గ్రీన్ మెన్యూర్ యూనిట్లను అభివృద్ధి చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధి చేసే దిశగా.. ఆయా ప్రాంతాల్లో వనరుల ఆధారంగా ప్రకృతి వ్యవసాయం, అనుబంధ పంటల సాగుకు రైతులు మొగ్గు చూపేలా వారిలో అవగాహన పెంపొందించాలన్నారు. ఈ సమావేశంలో డ్వామా పిడి అదిశేషారెడ్డి, సీఎస్ఎఫ్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎస్.వి, ప్రవీణ్ కుమార్, వ్యవసాయశాఖ జిల్లా అధికారి నాగేశ్వరరావు, ఉద్యాన శాఖ డిడి సుభాషిణి, డీఆర్డీఏ పిడి ఆనంద్ నాయక్, ఐసిడిఎస్ పిడి వెంకటేశ్వర రెడ్డి, పశుసంవర్ధక శాఖ అధికారులు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీపీఎస్సీ గ్రూప్-2 సర్వీసెస్ మెయిన్ పరీక్షలు విజయవంతం చేయండి

**● జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

**కడప ఫిబ్రవరి 20 (తెలుగు - వెలుగు):-** ఈ నెల 23వ తేదీ న జరుగనున్న ఏపీపీఎస్సీ గ్రూప్-2 సర్వీసెస్ మెయిన్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, పకడ్బందీ ఏర్పాట్లతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం స్థానిక కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాల్ నందు ఈ నెల 23వ తేదీ న జరుగనున్న ఏపీపీఎస్సీ గ్రూప్-2 సర్వీసెస్ మెయిన్ పరీక్షల నిర్వహణ, ఏర్పాట్ల పై సంబంధిత లైజన్ అధికారులతో సమావేశం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ ఈ నెల 23వ తేదీ న జరుగనున్న ఏపీపీఎస్సీ గ్రూప్-2 సర్వీసెస్ మెయిన్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, పకడ్బందీ ఏర్పాట్లతో అధికారుల సమన్వయంతో విజయవంతం చేయాలని అన్నారు. పరీక్షలు ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పార్ట్-1 సెషన్, మధ్యాహ్నం 3.00 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు పార్ట్-2 సెషన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో 13 పరీక్షా కేంద్రాలలో రెండు సెషన్స్ లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు తమ పరీక్ష కేంద్రాలకు ఉదయం 8.30 గంటల నుండి 9.45 గంటల వరకు, 1.30 గంటల నుండి 2.45 గంటల వరకు మాత్రమే పరీక్షా కేంద్రంలోకి అనుమతించవలెనన్నారు. పరీక్షా కేంద్రాలలో ఎలాంటి మాల్ ప్రాక్టీసు కార్యకలాపాలకు తావు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. లైజన్ ఆఫీసర్లు, చీఫ్ సూపర్ వైజర్లు, పోలీస్ యంత్రాంగం సమన్వయంతో పనిచేసి పరీక్షలు సజావుగా, ఎలాంటి అక్రమాలకు తావివ్వకుండా జరిగేలా చూడాలని అన్నారు. పోలీస్ శాఖ ప్రతి పరీక్షా కేంద్రంలో బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి




పరీక్షా కేంద్రంలో త్రాగు నీటి వసతి, మరుగుదొడ్లు, అంతరాయలేని నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని, పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు.కలెక్టర్ కార్యాలయం నందు గ్రూప్-2 మెయిన్ పరీక్షలకు సంబంధించి హెల్ప్ డెస్క్ 08562-246344 గల నంబరు 21-02-2025 నుండి 23-02-2025 వరకు కార్యాలయ సమయం ప్రకారం పరీక్షకు హాజరగు అభ్యర్థుల సహయార్థం ఏర్పాటు చేయవలసిందిగా తెలిపారు.జిల్లాలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలు:-(1)కె ఎల్ ఎం కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఫర్ ఉమెన్, బిసైడ్ కె ఎస్ ఆర్ ఎం కాలేజ్, కృష్ణాపురం, తాడిగొట్ల, చింతకొమ్మదిన్నె మండలం, కడప వైఎస్ఆర్ జిల్లా- 516005.(2)గవర్నమెంట్ కాలేజ్ ఫర్ మెన్(ఎ) (ఆర్ట్స్ కాలేజ్), బిసైడ్ న్యూ కలెక్టర్ ఆఫీస్, రిమ్స్ రోడ్, కడప వైఎస్ఆర్ జిల్లా- 516004.(3) కె ఎస్ ఆర్ ఎం కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ( ఆటోనమస్), కృష్ణాపురం, చింతకొమ్మదిన్నె మండలం, కడప వైఎస్ఆర్ జిల్లా- 516005.(4)అన్నమయ్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, బిహైండ్ ఆర్టీవో ఆఫీస్, ఊటుకూరు పోస్ట్, చింతకొమ్మదిన్నె విల్లేజ్ %c% మండలం, వైఎస్ఆర్ జిల్లా- 516003.(5)గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ఫర్ గర్ల్స్, నియర్ హెడ్ పోస్ట్ ఆఫీస్, కడప, వైఎస్ఆర్ జిల్లా- 516001.(6)శ్రీ వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (%ఎం౯ఎ%), పులివెందుల రోడ్, కృష్ణాపురం, నియర్ పెట్రోల్ బంక్ బ్యాక్ సైడ్ ఆఫ్ %ఖాచ%, తాడిగొట్ల గ్రామం, చింతకొమ్మదిన్నె మండలం, కడప వైఎస్ఆర్ జిల్లా- 516004.(7)శ్రీహరి డిగ్రీ కాలేజ్, నియర్ తాలూకా పోలీస్ స్టేషన్, బాలాజీ నగర్, కడప, వైఎస్ ఆర్ జిల్లా - 516003.(8)శ్రీవెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, నియర్ ఎస్ వి డిగ్రీ కాలేజ్, బాలాజీ నగర్, కడప, వైఎస్ ఆర్ జిల్లా - 516003.(9)నారాయణ జూనియర్ కాలేజ్, డోర్ నెం. 2/714-18, హరి టవర్స్, నాగరాజు పేట, ఆఫీసర్స్ క్లబ్ ఎదురుగా, నియర్ కోటిరెడ్డి సర్కిల్, కడప వైఎస్ ఆర్ జిల్లా - 516001.(10)ఎస్ కె ఆర్ అండ్ ఎస్ కె ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్, నియర్ సన్ రైజ్ హాస్పిటల్, నాగరాజు పేట, కడప వైఎస్ ఆర్ జిల్లా - 516001.(11)నాగార్జున డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్, డోర్ నెం. 39/622-68, ఆర్టీసీ బస్ స్టాండ్ ఎదురుగా - జెట్ గెట్, 13వ వార్డు, అరవింద నగర్, కడప వైఎస్ ఆర్ జిల్లా - 516001.(12)శ్రీ వివేకానంద డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్, (ఆటోనోమస్), నియర్ వై జంక్షన్, పక్కీర్ పల్లి రోడ్, కడప వైఎస్ ఆర్ జిల్లా - 516002.(13)కె ఓ ఆర్ ఎం కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, నియర్ కె.ఎస్. ఆర్. ఎం. జాతీజ్ ఆఫ్ ఇంజనీరింగ్, కృష్ణాపురం, చింతకొమ్మదిన్నె మండలం, కడప వైఎస్ఆర్ జిల్లా- 516005.ఈ సమావేశం లో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, జిల్లా ఎస్పీ ఇ జి అశోక్ కుమార్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, ఏపీపీఎస్సీ ప్రత్యేక అధికారులుగా పర్యవేక్షకులు కె. శారద, అసిస్టెంట్ సెక్రెటరీ (మానిటోరింగ్) జె. జయంతి, ఎస్వో జె. యశోద, సునీత, జిల్లా అధికారులు, లైజన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పక్కాగా ఇంటర్ పరీక్షలు: జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

**కడప రూరల్ ఫిబ్రవరి 20 (తెలుగు - వెలుగు):** రానున్న ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తెలిపారు.గురువారం అమరావతి నుండి... గ్రూప్-2,ఇంటర్ పరీక్షలు,%ం%4 సర్వే, వాట్సాప్ గవర్నెన్స్, ప్రజాస్పందనలు, తదితర అంశాలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ కావేటి విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వర్చువల్ విధానంలో సమీక్షించారు.ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి.. జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తోపాటు.. జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్,వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఎస్ ద్వారా..రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ కావేటి విజయానంద్ మాట్లాడుతూ... గ్రూప్-2 పరీక్ష కేంద్రాలలో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కార్యకలాపాలకు తావు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని



జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. లైజన్ ఆఫీసర్లు, చీఫ్ సూపరవైజర్లు, పోలీసు యంత్రాంగం సమన్వయంతో పనిచేసి పరీక్షలను సజావుగా, ఎలాంటి అక్రమాలకు తావివ్వకుండా జరిగేలా చూడాలని సూచించారు.అలాగే ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ప్రతి ఇంటికి అభివృద్ధి, ప్రతి ఇంటికీ ప్రగతి అనే నినాదంతో నిర్వహించే పి4 సర్వే వచ్చే ఉగాది లోపల ప్లానింగ్,సచివాలయాలు, పంచాయతీరాజ్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అగ్రికల్చర్ తదితర శాఖల అధికారుల సమన్వయంతో పూర్తి చేయాలన్నారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న ఫ్లాగ్ షిప్ కార్యక్రమాలు పథకాలపై ఐ వి ఆర్ ఎస్, క్యూఆర్ కోడ్ ల ద్వారా ప్రజల నుంచి ప్రజాస్పందనలు స్వీకరించాలన్నారు. ప్రజల చేతిలో ప్రభుత్వం (వాట్సాప్ గవర్నెన్స్)పై ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. ప్రస్తుతం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 158 సేవలు అందిస్తున్నామని రానున్న కాలంలో మరిన్ని సేవలు అందుబాటులోకి రానున్నాయని కలెక్టర్లు వీటిపై మరింత దృష్టి సారించాలన్నారు.సిఎస్ విసి ముగిసిన అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... ఇంటర్ పరీక్షలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, సమస్యాత్మక పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, 144 సెక్షన్ అమలు చేయాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల పరిధిలో ఇంటర్నెట్, జెరాక్స్ సెంటర్లను మూసి వేయించాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లోకి అభ్యర్థులు, ఇన్విజిలేటర్లు, ఇతర సిబ్బంది ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకువెళ్లరాదన్నారు. పోలీసులు ముందుగా తనిఖీ చేయాలని ఆదేశించారు. ఎక్కడా మాస్ కాపీయింగ్‌కు ఆస్కారం లేకుండా చూడాలన్నారు. పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు సకాలంలో చేరాలన్నారు. పరీక్ష కేంద్రాలలో తాగునీరు, మరుగుదొడ్లు, లైట్లు, ఫ్యాన్లు ఉండేలా అధికారులు చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఓ అజరత్తయ్య, జిల్లా పంచాయతీరాజ్ అధికారిని రాజ్యలక్ష్మి, డీఈవో శంషుద్దీన్, ఏపీపీఎస్సీ అధికారులు,విద్య శాఖ అధికారులు పోలీసు, ట్రాన్స్పోర్ట్ అధికారులు,తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పీపుల్ సర్వేని సమర్థవంతంగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

**• సంక్షేమ పథకాలకు**

**పి-4 సర్వే ఎలాంటి అడ్డంకి కాదు**

**కడప ఫిబ్రవరి 20 (తెలుగు - వెలుగు):** ప్రగతి పథంలో నడిపించి.. అందరి జీవితాల్లో వెలుగులు నింపాలనే ఉద్దేశ్యంతో.. చేపట్టిన పీపుల్ సర్వేని జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు.గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి.. పి-4 విధానం (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్ షిప్) ద్వారా పేదలకు ఆర్థిక సాధికారత చేకూర్చడానికి జీవన ప్రమాణాలలో అట్టడుగు స్థాయిలో గల 20 శాతం మంది నిరుపేదలను గుర్తించడానికి నిర్వహించ నున్న సర్వే పై జిల్లా కలెక్టర్.. జెడ్పి సీఈఓ, డిపివో, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓ లు, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశం చేసి.. తగు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ, ప్రయివేట్, ప్రజల భాగస్వామ్యంతో.. ప్రతి ఇల్లు పేదరికాన్ని అధిగమించి ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేసే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పి-4 పాలసీని అమలు చేస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా పరిపుష్టంగా ఉన్న వారి సహకారంతో అట్టడగు స్థాయిలో ఉంటూ జీవించడానికి కనీస సౌకర్యాలు లేని వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి పి4 విధానాన్ని (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టనర్ షిప్) అవలంభిస్తున్నదన్నారు. దారిద్ర్యరేఖకు దిగువనున్న వారిని గుర్తించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం సూచించిన ప్రమాణాలను అనుసరించి ఫిబ్రవరి 20 నుండి మార్చి 02 వరకు సర్వే చేపట్టి వివరాలను ఆన్ లైన్ పోర్టల్ ద్వారా నమోదు చేయాలని మున్సిపల్ కమిషనర్ లు, ఎంపిడిఓ లను ఆదేశించారు. దారిద్ర్యరేఖకు దిగువనున్న వారిని గుర్తించడంలో భాగంగా పక్కా గృహం, విద్యుత్ సౌకర్యం, ఎల్పిజి గ్యాస్ కనెక్షన్, స్థిర, చర ఆస్తులు లేని వారిని గుర్తించి అర్హులుగా చేర్చాలన్నారు. గ్రామ/వార్డు సచివాలయాలలో గతంలో నిర్వహించిన ఇంటింటి సర్వే ద్వారా సేకరించిన సమాచారం ను అనుసంధానం చేసుకోవాలని సూచించారు. ఈ సర్వే ద్వారా అందించే వివరాల ద్వారా... ప్రస్తుతం లబ్ది పొందుతున్న సంక్షేమ పథకాలకు ఎలాంటి అడ్డంకి ఉండదన్న విషయాన్ని.. ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ విషయంలో ప్రజలకు ఎలాంటి సంద్ధం లేదన్న విషయాన్ని తెలియజేస్తూ.. ప్రతి గ్రామంలో పట్టణాల్లోని వార్డుల్లో.. ప్రజలకు తెలిసేలా.. విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు.రాష్ట్రంలో జీరో పావర్టీని సాధించే దిశగా.. రాష్ట్ర ముఖ్యమంత్రి రానున్న ఉగాది నాడు ప్రారంభించ తలపెట్టిన పి-4 (పబ్లిక్ పీపుల్ ప్రయివేట్ పర్ట్నర్ షిప్) పాలసీ అమలు పై గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు చేపట్టాల్సిన చర్యలపై ప్రణాళికలు రూపొందించడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా జిల్లా జనాభాలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న 20% పేద ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరిచేందుకు అత్యంత ప్రాధాన్యతతో ప్రణాళికలు రూపొందించడం జరుగుతోందన్నారు. ఎన్జీవోలు, ఎన్ఆర్ఐ లు, వ్యాపారస్తులు, స్థానిక నాయకులు వివిధ రంగాల నిపుణులను 10% భాగస్వామ్యంతో కలుపుకొని వారి నైపుణ్యం, వనరులు, మార్గదర్శకత్వాన్ని పంచుకోవడం ద్వారా వారి భాగస్వామ్యంతో... దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న 20% పేద కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయడం సాధ్యపడుతుందన్నారు. అందుకు సంబంధించి ప్రభుత్వం జీరో పావర్టీలో భాగంగా పి-4 విధానంపై అందరి ఆలోచనలు, అభిప్రాయాలను సేకరిస్తోందన్నారు. ప్రతి ఒక్కరి అవసరాలు, ఆకాంక్షలను ప్రతిబింబించే విధానాన్ని రూపొందించడంలో ప్రతి ఒక్కరు అంతర్భాగంగా చొరవ చూలన్నారు. ఈ ప్రణాళికలో భాగంగా ప్రజల నుండి అభిప్రాయాన్ని సేకరించడానికి పబ్లిక్ కన్సల్టేషన్ కోసం రూపొందించిన ప్రశ్నపత్రం ద్వారా ఫిబ్రవరి 20 నుండి మార్చి 2వ తేదీ వరకు పీపుల్స్ సర్వే నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ సర్వేలో జిల్లా వ్యాప్తంగా ప్రతి కుటుంబాన్ని భాగస్వామ్యం చేయడం జరుగుతోందన్నారు.స్వర్ణ ఆంధ్ర విజన్ 2047ను సక్రమంగా అమలు చేయడానికి ఈ పీపుల్ సర్వే అత్యంత ప్రామాణికంగా నిలుస్తుందని.. అన్ని శాఖల జిల్లా అధికారులు సమిష్టిగా కృషి చేస్తూ.. ఈ సర్వేని మండల, నియోజకవర్గ స్థాయిలో అత్యంత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలన్నారు.

# తిరుపతి అభివృద్దే ధ్యేయంగా పనిచేద్దాం: ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

**• ప్రజాభివృద్ధి పనులకు**

**ప్రాధాన్యత: కమిషనర్ ఎన్.మౌర్య**

**తిరుపతి 20 (తెలుగు - వెలుగు):** తిరుపతి నగర అభివృద్దే ధ్యేయంగా అందరూ కలసికట్టుగా పనిచేద్దామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కార్పొరేటర్లు, అధికారులకు పిలుపునిచ్చారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశం గురువారం ఎస్వీ యూనివర్సిటీ సెనేట్ హాల్ నందు మేయర్ డాక్టర్ శిరీష అధ్యక్షతన కమిషనర్ ఎన్.మౌర్య అజెండాను ప్రవేశ పెట్టారు. కౌన్సిల్ సమావేశానికి ప్రత్యేక ఆహ్వానితులుగా తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఎం.ఎల్.సి. సిపాయి సుబ్రమణ్యం హాజరయ్యారు. అంతకు ముందు డిప్యూటీ మేయర్ గా ఆర్.సి.మునికృష్ణ ప్రమాణ స్వీకారం చేశారు. కార్పొరేటర్లు ఆయన్ను అభినందించారు. డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, కార్పొరేటర్లు, అధికారులు హాజరైన కౌన్సిల్ సమావేశంలో ముందు సెక్రటరీ రాధిక బడ్జెట్ ను ప్రవేశపెట్టగా పలు అంశాలపై చర్చించి ఆమోదం తెలిపారు. అనంతరం మేయర్ శిరీష తో పాటు కొంతమంది కార్పొరేటర్లు సమావేశం నుండి బయట వెళ్ళారు. 12 గంటలకు జరగాల్సిన అజెండా అంశాల సాధారణ సమావేశంకు మేయర్, కార్పొరేటర్లు





రాలేదు. తదుపరి సమావేశం నిర్వహించేందుకు తగినంత కోరం సభ్యులు ఉన్నందున, సీనియర్ సభ్యులైన డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ పేరును డిప్యూటీ మేయర్ మునికృష్ణ ప్రతిపాదించగా, సభ్యులు ఆమోదం తెలిపారు. దీంతో ఆయనకు మేయర్ హోదా కల్పించడంతో కౌన్సిల్ అజెండా పై చర్చించి ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా తిరుపతిలో పనిచేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వంలో తీసుకున్న కొన్ని అనాలోచిత నిర్ణయాల వలన అభివృద్ధి జరగలేదని అన్నారు. ఇకనైనా అధికారులు, కార్పొరేటర్లు పార్టీలకు అతీతంగా సమన్వయంతో తిరుపతి అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఇటీవల కమిషనర్ మౌర్య స్కావెంజర్స్ కాలనిలో చేసిన అభివృద్ధి పనులు అందరినీ ఆకట్టుకున్నాయని అన్నారు. నగరంలో సుందరీకరణ పనులు బాగా చేస్తున్నారని, రోడ్లపై ఎక్కడా గుంతలు లేకుండా పూడ్చామని అన్నారు. సమష్టిగా, సమన్వయంతో పనులు చేయాలని పిలుపునిచ్చారు. కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ ప్రజాభివృద్దే ధ్యేయంగా పనులు చేస్తున్నామని అన్నారు. నగరంలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు జరిగేలా నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు. అధికారులు చేసే అభివృద్ధి పనులకు కార్పొరేటర్లు సహకరించాలని అన్నారు. అభివృద్ధి పనులకు తాము ఎప్పుడు బాసటగా నిలుస్తామనీ, వేగంగా పూర్తి చేసేందుకు అవకాశం ఉంటుందని అన్నారు.

# ప్రతి మహిళా తమ ఇంటి ఆవరణలో పెరటి తోటలను పెంపొందించాలి

**• వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ఆంజనేయులు • వేములలో**

**"స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం**

**వేముల 20 (తెలుగు - వెలుగు):-** ప్రతి మహిళా తమ ఇంటి ఆవరణలో పెరటి తోటలను పెంపకాన్ని నిర్వహించాలని, తద్వారా తమ కుటుంబ అవసరాలు కావలసిన కాయగూరలు ఆకుకూరలు పండించుకోవచ్చని,ఖర్చులు తగ్గించు కోవచ్చని వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ఆంజనేయులు పేర్కొన్నారు. గురువారం ఉదయం వేముల మండల కేంద్రంలో గ్రామ సమాఖ్య స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ప్రత్యేక కార్యవర్గ సమావేశానికి గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు షబానా అధ్యక్షతన నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపిఎం ఆంజనేయులు హాజరై స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా హెూం కంపోస్టింగ్ విధానాల ద్వారా వ్యర్థాలను సంపదగా మార్చే సహజ ప్రక్రియ పైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన



మాట్లాడుతూ... హెూమ్ కంపోస్టింగ్ విధానంలో వంటింట్లో ని వ్యర్థాలను మరియు వ్యవసాయ వ్యర్థాలను ఆరుబయట పడి వేయకుండా సేంద్రియ ఎరువుగా మార్చుకోవచ్చని డ్వాక్రా మహిళలకు వివరించారు. హెూం కంపోస్టింగ్ అనేది వంటింటి నుండి వచ్చే కుళ్ళిపోయే స్వభావం కలిగిన పదార్థాలు అంటే కూరగాయలతో ఎండిన ఆకులు పేడ,గేదె పేడ ఉపయోగించి కుల్లించి సహజంగా సేంద్రియ ఎరువుగా మార్చే ప్రక్రియ అన్నారు.భూసారాన్ని పెంచి పంటలకు మరియు పెరటి మొక్కలకు ఎరువుగా మేలు చేస్తుంది 40 నుండి 60 రోజుల్లో ఈ వ్యర్థం నల్లగా ముదురుగా సేంద్రియ ఎరువుగా తయారవుతుందనీ,హెూమ్ కంపోస్టింగ్ విధానంలో ప్లాస్టిక్ గాజు రసాయనాలు ఉపయోగించవద్దనీ సూచించారు.స్వయం సహాయక సంఘ మహిళా సభ్యులు వారి ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ గ్రామాన్ని పరిశుభ్రత పాటించాలని కోరారు.డ్వాక్రా మహిళలచే స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం పెరటి తోటను పరిశీలించి సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సమాఖ్య కమ్యూనిటీ కో-ఆర్డినేటర్ జ్యోతి,గ్రామ సమాఖ్య అసిస్టెంట్ లతీఫ్,గ్రామ సమాఖ్య కార్యదర్శి హాస్య,గ్రామ సమాఖ్య కార్యవర్గ సభ్యులు,డ్వాక్రా లీడర్లు మహిళా సంఘ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయంలో కలకలం

**- ఏసీబీకి పట్టుబడ్డ ల్యాండ్ సర్వేయర్**

**మంథని,20 (తెలుగు - వెలుగు):**మంథని రెవెన్యూ కార్యాలయంలో ఏసీబీ దాడులతో కలకలం రేగింది. భూమి సర్వే రిపోర్ట్ కోసం డబ్బులు డిమాండ్ చేసిన ల్యాండ్ సర్వేయర్ రెడ్ హ్యాండెడ్ గా గురువారం రాత్రి ఏసీబీకి చిక్కాడు. ఏసీబీ డిఎస్పి వివి రమణమూర్తి కథనం ప్రకారం మంథని మండలం రెవెన్యూ సర్వేర్ గా పని చేస్తున్న జాటోతు గణేష్ మంథని రెవెన్యూ గ్రామ శివారులోని రెడ్డి చెరువు వద్ద సర్వేనెంబర్ 814 /డి /1, 815/సి సర్వే నెంబర్ల ఒక ఎకరం భూమిని కొలిచేందుకు రైతు సువర్ణ క్రాంతి దగ్గర రూ.17వేల డిమాండ్ చేశారు. ఈనెల 5న తొమ్మిది వేల రూపాయలు తీసుకున్నాడు. మళ్లీ డబ్బులు డిమాండ్ చేయడంతో రైతు ఏసీబీ ని ఆశ్రయించాడు. మరో మూడు వేలు రెండవ వాయిదాగా గురువారం ఇస్తానని ఫోన్ చేయగా సర్వేయర్ ఆఫీసుకు కాకుండా బస్టాండ్



కు రమ్మని బాధితునికి చెప్పాడు దీంతో బాధితుడు రూ. 3000 బస్టాండ్ లో సర్వేయర్ గణేష్ కు అందజేస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. మంథని పట్టణంలో చాలా రోజుల తర్వాత ఏసీబీ అధికారులు దాడులు చేయడంతో ఉద్యోగుల్లో ఒకసారిగా కలకలం రేగింది. ఈ దాడుల్లో ఏసీబీ సిఐలు తిరుపతి కృష్ణ కుమార్, హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల్, కానిస్టేబుల్ శ్రీకాంత్, హెూంగార్డులు అశోక్, సంతోష్ లు ఉన్నారు.



# కొన్నెలో పేదింటి పెళ్లికి ఆర్థిక సాయం

**గ్రామంలో ప్రతి పేదకుటుంబ్బాన్ని ఆదుకుంటా**

**సామజిక సేవకుడు కోడూరు శివకుమార్ గౌడ్**

**బచ్చన్నపేట ఫిబ్రవరి 20 (తెలుగు - వెలుగు):** మండలంలోని కొన్నే గ్రామానికి చెందిన పసుల భాస్కర్ బాలమణి దంపతుల కూతురు శృతి రమేష్ వివాహానికి కొన్నే గ్రామానికి చెందిన సామాజిక సేవకుడు కోడూరు శివకుమార్ గౌడ్ గురువారం హాజరై వధూవరులను ఆశీర్వదించి పెళ్లి కానుకగా ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ.కొన్నే గ్రామంలో తన వంతుగా ప్రతి పేద కుటుంబ్బాన్ని అదుకుంటానని అన్నారు.పేద ప్రజలను అదుకోవడంలోనే తృప్తి ఉందన్నారు. ఇటికాల అభినయ్,ఏంటే శ్రీనివాస్, పారుపల్లి రాములు,యాట రాజేందర్, పసుల బిక్షపతి, రవి,పరశురాములు, సాయి, కిష్టయ్య, పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి 25 కిలోల బియ్యం అందజేత



**బచ్చన్నపేట ఫిబ్రవరి 20 (తెలుగు - వెలుగు):**గత కొద్ది రోజుల క్రితం బచ్చన్నపేట మండలం నక్కవానిగూడెం గ్రామానికి చెందిన గంపల రాజవ్వ అనారోగ్యంతో బాధపడుతూ మరణించగా వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొట్టు గణపతి పరామర్శించి బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి ఆదేశానుసారం 25 కేజీల బియ్యాన్ని ఆర్థిక సహాయంగా అందించారు అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ వారి కుటుంబాన్ని పరామర్శించి సహాయాన్ని అందించిన గణపతికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బోడపట్ల ఐలయ్య, నాయకులు బొట్టు సతీష్, బొట్టు అనిల్ కుమార్, ( నాని ) శివ తదితరులు పాల్గొన్నారు.

# పిర్జాదిగూడ మున్సిపల్‌కు ప్రత్యేక అధికారి

**- వారంలో మూడు రోజులు ఇక్కడే**



**మేడ్చల్ మల్కాజ్గిరి, ఫిబ్రవరి 20 (తెలుగు - వెలుగు):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్ గా కే సత్యనారాయణ గురువారం బాధ్యతలు స్వీకరించారు. జిహెచ్ఎంసి అడిషనల్ కమిషనర్ కౌన్సిల్ సెక్రెటరీ గా పని చేస్తూ అదనపు బాధ్యతలుగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్ గా నియమితులయ్యారు.

# విజ్ఞానం,సాంకేతికత సమావేశానికి హాజరైన ఎంపీ గడ్డం వంశీ

**పెద్దపల్లి,ఫిబ్రవరి 20 (తెలుగు - వెలుగు):** పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఢిల్లీలో జరిగిన విజ్ఞానం,సాంకేతికత సమావేశానికి హాజరై, వివిధ మంత్రిత్వ శాఖల పురోగతిని సమీక్షించారు.ఈ సమావేశంలో దేశంలోని సాంకేతిక రంగ అభివృద్ధి,పరిశోధనలు,కొత్త ఆవిష్కర ణలపై చర్చించడంతో పాటు, భవిష్యత్తులో అమలు చేయాల్సిన ప్రణాళికలపై విశ్లేషణ జరిగింది.ఎంపీ వివిధ మంత్రిత్వ శాఖల అధికారులతో సమావేశమై,దేశంలోని కీలక రంగాల్లో పురోగతిని మెరుగుపరిచేందుకు సూచనలు అందించారు. ప్రత్యేకంగా, విజ్ఞానం సాంకేతికత ద్వారా ప్రాంతీయ అభివృద్ధిని వేగవంతం చేసేందుకు అవసరమైన చర్యలపై దృష్టి సారించారు.



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
శుక్రవారం, 21 ఫిబ్రవరి 2025


## శ్రీ కాళహస్తీశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు 30 టన్నుల కూరగాయలు పంపనున్న మార్కెట్ ప్రసాద్



**నంద్యాల,ఫిబ్రవరి 20 (తెలుగు – వెలుగు):** శ్రీ కాళహస్తీశ్వర దేవస్థానం బ్రహ్మోత్సవాలకు కూరగాయలు పంపుతున్నట్లు మార్కెట్ ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లా డుతూ శ్రీ కాళహస్తీశ్వర దేవస్థానం బ్రహ్మోత్సవాల్లో నిర్వహిం చే అన్నదానానికి సరిపడు 30 టన్నుల కూరగాయ లను శు క్రవారం పంపిస్తామన్నారు . వాటిని ప్రత్యేక వాహనంలో పంపిస్తు నట్లు తెలిపారు . శుక్రవారం ఉదయం 6-30 గంటలకు నూనెపల్లె మార్కెట్ యార్డు నుంచి పంపిస్తామన్నారు.

## ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ మెంబర్స్‌గా బొజ్జ నాగేంద్ర



**నంద్యాల,ఫిబ్రవరి 20 (తెలుగు – వెలుగు):** ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర మెంబర్స్ బొజ్జ నాగేంద్ర, గురువారం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బొజ్జ నాగేంద్ర కు మిత్రులు, సన్నిహితులు, శ్రేయోభిలాషులు, పాత్రికేయులు శుభాకాంక్షలు తెలియజేశారు. నాగేంద్ర గత 18 పాత్రికేయులుగా కొనసాగుతూ రాజకీయ, ప్రభుత్వ విధి విధానాల పై ప్రత్యేక కథనాలు ఎన్నో అందించారు. ప్రముఖ దినపత్రికలలో పాత్రికేయుడిగా, ఇన్చార్జిగా పని చేశారు. ఆయనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును దక్కించుకొని ప్రస్తుతం సొంత దినపత్రికను ప్రారంభించి సమాజానికి మరిన్ని ప్రత్యేక కథనాలు అందిస్తూ ముందుకు సాగుతున్నారు. ఆయన కరోనా సమయంలో, ఇప్పుడు ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వచించారు.

## నీటి ఎద్దడిపై అప్రమత్తంగా ఉండండి

### - ఎంపిడిఓ శివ మల్లేశ్వరప్ప



**సిరివెళ్ల,ఫిబ్రవరి 20 (తెలుగు – వెలుగు):** మండల పరిధిలోని ఆయా గ్రామాలలో గల గ్రామపంచా యతీ కార్యదర్శులు సమీపిం చిన వేసవినీ దృష్టిలో పెట్టుకొని నీటి ఎద్దడి తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీఓ సి శివమల్లేశ్వరప్ప పేర్కొన్నారు. మండలానికి చేతిపంపులకు సంబంధించిన మెటీరియల్ వచ్చినట్లు తెలి పారు. 10 టాప్ లు హ్యాండిల్ 15, పైపులు 200, బ్యారెల్స్ 15, బోరింగులకు (చేతిపంపు లకు) సంబంధించిన ఇతర సామాగ్రి మండల కేంద్రానికి వచ్చినట్లు ఎంపీడీఓ శివమ ల్లేశ్వరప్ప తెలియజేశారు. మండల వ్యాప్తంగా 350 బోరింగ్ చేతిపంపులు ఉండగా అందులో కొన్ని మరమ్మతు లకు గురై నిరుపయోగంగా ఉన్నట్లు ఆర్డబ్ల్యూఎస్ శాఖ ద్వారా సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టు కొని నీటి వనరులను నిరుప యోగంగా వృధాగా ఉంచకుం డా వినియోగంలోకి తేచ్చి ప్రజలకు నీటి అవసరాలు తీర్చే విధంగా గ్రామపంచా యతీ కార్యదర్శులు కృషి చేయాలని ఎంపీడీఓ సూచించారు.

## సి, ఎండి స్ఫూర్తితో ఆర్జీ1లో రికార్డ్ స్థాయి ఉత్పత్తి..!



**గోదావరిఖని ఫిబ్రవరి 20 (తెలుగు – వెలుగు):** సింగరేణి బిగ్ బాస్ ఈ నెల 15న చేపట్టిన కార్మిక చైతన్య యాత్ర ఆర్జీ1జిడికే 11ఇంక్లైన్ ఉద్యోగులకు స్ఫూర్తి నింపింది. ఉత్పత్తి ఉత్పధాకత, రక్షణతో కూడిన ఉత్పత్తి తీయలని చైర్మన్ దిశానిర్దేశం చేశారు. వారం రోజుల లోనే జిడికె11ఇంక్లైన్ ఉద్యోగులు 2800 టన్నుల రోజు వారీ బోగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను...రికార్డు స్థాయిలో గురువారం 5500 టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి రికార్డ్ సృష్టించారు. ఉత్పత్తి సాధించిన ఉద్యోగులను, సూపర్ వైజర్ స్టాఫ్, అధికారులు, యూనియన్ ప్రతినిధులను ఆర్జీ వన్ జిఎం లలిత్ కుమార్ ఒక ప్రకటనలో అభినందించారు. రక్షణతో కూడిన ఉత్పత్తి సాధిస్తూ ఇదే ఒరవడి కొనసాగిస్తూ లక్ష్యాలను సాధించాలని జిఎం సూచించారు.

# కూటమి ప్రభుత్వ నాయకులారా కొత్త సంస్కృతికి తెర లేపకండి

**● పేదలకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకోం ● ప్రభుత్వం మారిన వెంటనే పేదల నుండి ఇళ్ల పట్టాలు లాక్కున్న సంస్కృతి మాది కాదు.. ● నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి**





**నంద్యాల,ఫిబ్రవరి 20 (తెలుగు – వెలుగు):** ప్రభుత్వాలు మారిన పేదల పక్షం నిలవాలని, అధికారం శాశ్వతం కాదని, ప్రభుత్వాలు మారిన వెంటనే పేదల ఇళ్లపట్టాలను లాక్కోవడం అనే సంస్కృతి తమది కాదని, కూటమి ప్రభుత్వం కొత్త సంస్కృతికి తెరలేపుతున్నదని వైఎస్ఆర్సిపి నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన నంద్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ మరియు జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ తో కలిసి నంద్యాల మండలం కానాల గ్రామంలో అర్హులైన పేదలకు ఇచ్చిన ఇళ్లస్థలాలను అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వ స్థానిక నేతలు లాక్కోవడానికి ప్రయత్నిస్తూ, భయాందోళనలకు గురి చేస్తున్నారని వారికి తగిన న్యాయం చేయాలని కోరారు. అనంతరం జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ... నాటి ప్రభుత్వాలు అర్హులైన పేదలకు 1986 సంవత్సరంలో ప్రస్తుత మంత్రిగా ఉన్న ఫరూక్ నాడు ఎమ్మెల్యేగా ఉన్నారని వారి హయాంలో పేదలకు ఇళ్లపట్టాలను పంపిణీ చేశారని తెలిపారు. కానాల గ్రామంలో అనేకమంది అర్హులైన పేదలు గూడు లేక ఇబ్బంది పడుతున్న పరిస్థితులలో ప్రభుత్వ భూములు లేని సందర్భంలో స్థానిక రైతులను ఒప్పించి ప్రభుత్వం ద్వారా భూములను సేకరించి అర్హులైన వారికి ఇళ్లపట్టాలను అందజేశామని తెలిపారు. అయితే నేడు స్థానిక నాయకులు గ్రామంలో అర్హులైన పేదలకు చెందిన ఇళ్లపట్టాలను లాక్కోవడానికి ప్రయత్నిస్తూ వారిని భయాందోళనకు గురి చేస్తున్నారని, ఇళ్ల స్థలాలు కావాలంటే డబ్బు ముట్ట జెప్పాలని డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. కానాల ప్రాంతంలో స్థలాలకు అధిక డిమాండ్ ఉన్న కారణంగా స్థానిక కూటమి నాయకులకు ఈ స్థలాలపై కన్ను వేశారన్నారు. గూడు లేని ప్రతి పేదవానికి సొంతింటి కలను సహకారం చేయాలన్న సత్సంకల్పంతో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అర్హులైన వారికి జగనన్న కాలనీలను ఏర్పాటు చేసి ఇళ్లస్థలాలను పంపిణీ చేశారని అన్నారు. పార్టీలకు కులాలకు రాజకీయాలకు అతీతంగా వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వంలో పేదలకు ఇళ్లపట్టాలను అందించామని వారికి అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకోమని పేదల పక్షాన నిలబడతామని హామీ ఇచ్చారు. పేదల ఇళ్ల పట్టాలను గుంజుకుంటున్న నాయకులపై చట్టపరమైన చర్యలను తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ను కోరడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఉన్నత అధికారులు పేదల పక్షాన నిలిచి న్యాయం చేయాలని కోరారు. నాడు ఉన్న వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వంలో అధికార యంత్రాంగం సిక్స్ స్టెప్ వాల్యుడేషన్ ఆధారంగా అర్హులైన వారికి ఇళ్లపట్టాలను పంపిణీ చేశామని తెలిపారు. ఇంకా గ్రామంలో అనేకమంది అర్హులైన పేదలు ఉన్నారని, ఇళ్ల స్థలాలు కొరతగా ఉన్న కారణంగా నాడు లాటరీ విధానంలో ఇళ్ల స్థలాలను పంపిణీ చేయడం జరిగిందని చెప్పారు. అధికారులు అర్హులైన పేదలకు ఇళ్లస్థలాలను ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం మారిన వెంటనే పట్టాలు లాక్కున్న సంస్కృతి గతంలో లేదని, నేడు కొత్త సంస్కృతికి తెర లేపవద్దని కోరారు. ఎల్లప్పుడు ఒకే ప్రభుత్వం ఉండదని, ఇలా చేయడం సరికాదన్నారు. అధికారులు సమస్యను పరిష్కరించి పేదలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ దాల్మిల్ అమీర్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ విజయ శేఖర్ రెడ్డి , నంద్యాల వైస్సార్సీపీ మండల అధ్యక్షుడు బసవేశ్వర రెడ్డి, జగదీశ్వర రెడ్డి, దేశం సుధాకర్ రెడ్డి, కానాల వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు

# ఏపీలో మైనారిటీల సంక్షేమానికి పిఎంజెవికె కింద రూ. 600 కోట్లు ఇవ్వండి

**● కేంద్ర మంత్రి కిరణ్ రిజిజుకు మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ లేఖ**

**● రూ.1000 కోట్ల ప్రతిపాదనలో 60% కేంద్ర వాటా ఇవ్వాలని కోరిన మంత్రి**



**అమరావతి,ఫిబ్రవరి 20 (తెలుగు – వెలుగు):** ఆంధ్ర ప్రదేశ్ లో మైనారిటీల సామాజిక ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడానికి, మైనారిటీ ప్రజల జీవన నాణ్యతను పెంపొందించడానికి ప్రధానమంత్రి జన్ వికాస్ కార్యక్రమం కింద(PMJVK) రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనుల ప్రతిపాదనలకు కేంద్రం వాటా కింద రూ. 600 కోట్లు ఇవ్వాలని కోరుతూ కేంద్ర మైనారిటీ మంత్రిత్వ శాఖ, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు కు రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ గురువారం లేఖ రాశారు. కేంద్రమంత్రికి రాసిన లేఖలోని ముఖ్యమైన అంశాలను ప్రస్తావిస్తూ అమరావతిలో మంత్రి ఫరూక్ ఒక ప్రకటనను విడుదల చేశారు. మైనారిటీల సంక్షేమ కార్యక్రమాల అమలులో ఆంధ్రప్రదేశ్ ఒక మార్గదర్శక రాష్ట్రంగా కేంద్ర నిధులను ఉపయోగించుకుంటున్నదని పేర్కొన్నారు. రాష్ట్ర మైనారిటీల ఫైనాన్స్ కార్పొరేషన్, రాష్ట్రంలోని వక్ఫ్ భూముల రక్షణ మరియు అభివృద్ధి కోసం, వక్ఫ్ బోర్డు, వక్ఫ్ ఆస్తుల సర్వే మరియు డిజిటలైజేషన్ కోసం, క్రైస్తవుల సంక్షేమం కోసం, క్రైస్తవ మైనారిటీల ఫైనాన్స్ కార్పొరేషన్, దూదేకుల ముస్లిం మైనారిటీల కోసం దూదేకుల సమాఖ్య, ఉర్దూ భాషా అభివృద్ధి కోసం ఉర్దూ అకాడమీ, మైనారిటీల విద్యా అభివృద్ధి కేంద్రం, మైనారిటీల కమిషన్ మరియు వక్ఫ్ ట్రిబ్యునల్ వంటి జుడిషియల్ సంస్థలు, మైనారిటీల సంక్షేమం కోసం ప్రధానమంత్రి 15 పాయింట్ల కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడంలో కూడా ఏపీ ముందు ఉన్నదన్న విషయాన్ని కేంద్రమంత్రికి రాసిన లేఖలో పేర్కొన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఏపీ లో మైనారిటీల జనాభా దాదాపు 43.46 లక్షలు ఉందన్నారు. 2014-2019 ఆర్థిక సంవత్సరాలలో కేంద్రం నిధులను సమర్థవంతంగా వినియోగించడం జరిగిందని అన్నారు. మైనారిటీల సంక్షేమానికి ఎన్డిఏ కట్టుబడి ఉందని, మైనారిటీల సంక్షేమం కోసం మ్యానిఫెస్టో ప్రకారంగా ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు మైనార్టీల సంక్షేమం కోసం పిఎంజెవికె కింద రూ. 1000 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులకు సంబంధించి డీటెయిల్ ప్రాజెక్టు రిపోర్ట్ (డి పి ఆర్ ) లతో కూడిన ప్రతిపాదనలు కేంద్రం దృష్టికి తీసుకు వస్తున్నట్లు తెలిపారు. పీఎంజెవికె పథకం కోసం 2024-2025 కు రూ. 208.24 కోట్లు,2025-2026 బడ్జెట్లో రాష్ట్ర వాటాగా రూ. 250 కోట్లు కేటాయించడం జరిగిందని కేంద్ర మంత్రికి రాసిన లేఖలో ఫరూక్ పేర్కొన్నారు. పీఎంజెవికె కింద 2025-2026 లో మైనార్టీ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో కొత్త ప్రాజెక్టులపై దృష్టి సారించడం జరిగిందని , ఇందులో భాగంగానే రూ. 1000 కోట్లతో కార్యాచరణ సిద్ధం చేశామని, కేంద్రం వాటా కింద రూ. 600 కోట్లు ఇవ్వాలని మంత్రి ఫరూక్ లేఖలో పేర్కొన్నారు.

**రూ. 1000 కోట్లతో మైనార్టీ మంత్రిత్వ శాఖ ప్రతిపాదనలు ఇవే..**

విజయవాడ, గుంటూరు, నంద్యాల,విశాఖపట్నం, కడప, నెల్లూరు జిల్లా కేంద్రాలలో ఒక్కొక్క స్పోర్ట్స్ సెంటర్, ఒక్కొక్క దానికి రూ. 10 కోట్లు మొత్తం రూ. 60 కోట్లతో నిర్మాణంరాష్ట్రంలోని 6 మేజర్ జిల్లా కేంద్రాలలో మినీ ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు చేయడం ద్వారా డెవలప్మెంట్ కం ప్రొడక్షన్ సెంటర్ల నిర్మాణాలకు రూ. 120 కోట్లతో నిర్మాణ ప్రతిపాదన. గుంటూరు ఆటోనగర్, నంద్యాల ఆటోనగర్ లను అన్ని విధాలుగా ఉన్నతి, అభివృద్ధికి రూ. 40 కోట్లు వెచ్చింపుకు ప్రతిపాదన. విశ్వకర్మ కింద మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా ఒనిపెంట( ఇత్తడి వస్తువులు ), ఏలూరు (కార్పెట్లు ), ఇంకొల్లు (వ్యవసాయ పనిముట్లు) గ్రామాలలో ఆయా వృత్తి నైపుణ్య దారుల సంక్షేమానికి రూ. 6 కోట్లతో అభివృద్ధి ప్రణాళిక రూపకల్పన. రాష్ట్రంలోని మసీదులు, దర్గాలు, చర్చిలు, జైన్ దేవాలయాలలో సోలార్ ప్లాంట్ లో ఏర్పాటుకు రూ. 10కోట్లతో ప్రతిపాదన. నంద్యాల/ అనంతపురం, కర్నూలు జిల్లాల పరిధిలో 2 మెగా సోలార్ పవర్ ప్లాంట్ల నిర్మాణానికి రూ. 200 కోట్లతో ప్రతిపాదన. ఉద్యానవన రంగ అభివృద్ధికి అనుకూలతలు ఉన్న నంద్యాలలో 100 ఎకరాలలో నర్సరీల ఏర్పాటు, మరో 100 ఎకరాలలో సేంద్రీయ వ్యవసాయానికి అవసరమయ్యే ఉత్పత్తుల కు రూ. 50 కోట్లతో ప్రతిపాదన. రాష్ట్రంలో 21 సద్భావన మండపాల నిర్మాణాలకు ఒక్కొక్క దానికి రూ. 5 కోట్లు మొత్తం రూ. 105 కోట్లు తో ప్రతిపాదన. రాష్ట్రంలో నిలిచిపోయిన నిర్మాణాల పూర్తికి రూ. 104 కోట్లతో నిర్మాణ ప్రతిపదన. మైనారిటీ మంత్రిత్వ శాఖకు అనుబంధంగా విద్యా శాఖకు సంబంధించి పాత పనుల పునరుద్ధరణ, నైపుణ్య అభివృద్ధి, వైద్య రంగాల కోసం రూ. 300 కోట్లతో పనులు చేపట్టేందుకు డి పి ఆర్ లు రూపకల్పన. మొత్తం రూ 995 కోట్ల ప్రతిపాదనలకు గాను కేంద్రం వాటా రూ.600 కోట్లు ఇవ్వాలని కేంద్రమంత్రి కిరణ్ రిజిజు కు రాసిన లేఖలో రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కోరారు.

# ఏపీ మోడల్ స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా





**నంద్యాల,ఫిబ్రవరి 20 (తెలుగు – వెలుగు):** గోస్పాడు మండల కేంద్రంలో ని ఏపీ మోడల్ స్కూల్ ను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. పాఠశాల పరిసర ప్రాంతాలు, తరగతి గదులను శుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆర్ఓ ప్లాంట్‌లో లీకేజీ సమస్యను గుర్తించి మరమ్మతులు చేయించాలని కలెక్టర్ ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. పాఠశాలలోని గ్రంథాలయాన్ని పరిశుభ్రంగా ఉంచడంతోపాటు పుస్తకాలు, కుర్చీలు, ర్యాక్లు వంటి లైబ్రరీ సామాగ్రి తప్ప ఎటువంటి వస్తువులు ఉంచకూడదన్నారు. పాఠశాలలో ఇంకా మిగిలిపోయిన స్కూల్ బ్యాగులను పరిశీలిస్తూ పాఠశాలకు ఎన్ని సంచులు ఇండెంట్ చేయబడ్డాయి? ఎన్ని సంచులు పంపిణీ చేయబడ్డాయి? ఎన్ని సంచులు మిగిలి ఉన్నాయి? సంచులు ఎందుకు ఎక్కువగా ఇండెంట్ చేయబడ్డాయి? వీటిపై సవివరమైన నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. అటల్ టింకరింగ్ ల్యాబ్‌లో రైటింగ్ ప్యాడ్ లేకుండా కుర్చీలను ఉపయోగించే విద్యార్థులతో పరీక్ష నిర్వహించే అంశంపై నివేదిక ఇవ్వాలన్నారు. పాఠశాలలోని ల్యాబ్ గదులన్నింటికీ తాళాలు వేయకుండా వాటిని క్రమం తప్పకుండా వినియోగంలోకి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలోని వైద్యశాలతో పాటు మెట్ల పక్కన గదులను శుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాల పరిసరాల్లో చెల్లాచెదురుగా వున్న IFP బాక్స్‌లను శుభ్రం చేయడంతో పాటు ఆవరణను చక్కగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.



## శివాజీ మహారాజ్ సంరక్షకులు మన ముస్లిం యోధులు

**నిజాంబాద్, ఫిబ్రవరి 20 (తెలుగు - వెలుగు):** బహుజన చక్రవర్తి శివాజీ మహారాజు సర్వ ధర్మాల ప్రియుడు. తన సైన్యంలో అన్ని జాతుల ధర్మాల ప్రజలకు సమాన ప్రాతినిత్యం ఇచ్చిన నిజమైన సెక్యులర్ రాజు. ఆయన తన అంగరక్షకుడిగా సిద్ది ఇబ్రహీంను నియమించుకున్నారు. చాలా ముఖ్యమైన తోఫ్ ఖానా ప్రముఖులు ఇబ్రహీం ఖాన్, తన న్యాయవాది ఖాజి హైదర్, యుద్ధానికి అగ్రభాగాన ఉండే సేనాని సిద్ది వహావహాజీ, మరో సేనాని నూర్ ఖాన్ బేగ్, ఆయుధాల గోడౌన్ ఇన్చార్జి దౌలత్ ఖాన్ వీరి నిబద్ధత నిజాయితీతో మన ఛత్రపతి వందకు పైగా ఖిలాలను /కోటాలను గెలిచిన చారిత్రాత్మక దాఖలాలు ఉన్నాయి. మహారాష్ట్రలోని "కెల్షీ" అనే ప్రాంతంలో హజరత్ బాబా యాకూబ్ పేర దర్గాను నిర్మించిన నిజమైన సెక్యులర్ రాజే శివాజీ. వీరు మన ఛత్రపతి గారి సామ్రాజ్యాన్ని కాపడడమే కాకుండా విదేశీ మొఘల్ శత్రువుల దాడి నుంచి రక్షించిన మన ప్రియతమ ముస్లిం యోధులు. ఇంతేగాకుండా మొట్టమొదటి ఛత్రపతి గారి చిత్రం /పోటో రూపకల్పన చేసిన ఘనత ఆర్టిస్ట్ మీర్ మొహమ్మద్ గారే. అయితే ఇలాంటి సర్వప్రియ చక్రవర్తిని నేడు బ్రాహ్మణీయ మతోన్మాదులు "ముస్లిం ద్వేషి"గా చిత్రీకరించడం దుర్మార్గమని అంబేడ్కర్ యువజన సంఘం (ఎవైఎస్) నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు ఇత్వార్ పేట్ లింగన్న ఉరఫ్ డి.ఎల్ మాలజీ దుయ్యబట్టారు. ఆయనను దేశ ప్రజలు సెక్యులర్ చక్రవర్తిగా ఆదర్శంగా తీసుకోవాలని డి.ఎల్ మాలజీ పిలుపునిచ్చారు. బుధవారం ఆర్మూర్ లోని ఎవైఎస్ నూతన కార్యాలయం ప్రారంభం నిమిత్తంగా ఛత్రపతి 395వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాల్కొండ నియోజక వర్గం ఇన్చార్జి జిన్నా జనార్ధన్, మోర్తాడ్ మండల్ అధ్యక్షులు అంగుళి మాలజీ, భీంగల్ మండల్ అధ్యక్షులు సుద్దులం సునీల్, వడ్ల హరిప్రసాద్, వివేక్ గంగపుత్ర పాల్గొన్నారు.

## బయ్యారం స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఖేలో -కబడ్డీ

**- నేటి నుండి ఉమ్మడి జిల్లాల స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం- పాల్గొననున్న ఉమ్మడి నల్గొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల క్రీడాకారులు**



**బయ్యారం క్రీడా, ఫిబ్రవరి 20 (తెలుగు - వెలుగు):** బయ్యారం మండల కేంద్రంలో శుక్రవారం స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేటి నుండి మూడు రోజుల వరకు బయ్యారం క్రీడా మైదానం నందు ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల గ్రామీణ స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం అవుతున్నాయి కావున క్రీడాకారులు, క్రీడాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని క్రీడలను విజయవంతం చెయ్యాలని నిర్వాహకులు తెలిపారు.ఈ క్రీడలు ఎన్నడూ లేని విధంగా నేషనల్ లెవల్ లో జరిగే విధంగా మ్యాట్స్ పై నిర్వహిస్తున్నారు.కావున క్రీడాకారులు మ్యాట్ షూ ఏర్పాటు చేసుకోగలరు. బయ్యారంలో అనేక మంది క్రీడా ప్రతిభావంతులు ఉన్నారని అందరి సహకారంతో అనేక క్రీడా పోటీలను నిర్వహించిన అనుభవం బయ్యారం స్పోర్ట్స్ క్లబ్ కు ఉందని నిర్వాహకులు తెలిపారు. క్రీడాకారులకు ఉచిత వసతి, భోజన సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నారు. క్రీడాకారులు గమనించి సకాలంలో క్రీడా వేదిక కు చేరుకొని పోటీలను విజ వంతం చెయ్యాలని బయ్యారం స్పోర్ట్స్ క్లబ్ నిర్వాహకులు కోరారు.

## ప్రజాసేవలో ఆ దంపతుల కృషికి సలామ్..!

**గోదావరిఖని,ఫిబ్రవరి 20 (తెలుగు - వెలుగు):** రామగుండం కార్పోరేషన్ 12వ డివిజన్ కార్తీక దీపం, పౌర్ణమి, మణికంఠ స్లమ్ సమైక్య మహిళా సంఘం ఆధ్వర్యంలో గురువారం తాజా మాజీ కార్పొరేటర్ బొడ్డు రజిత రవీందర్ దంపతులను ఘనంగా సత్కరించారు. ఇటీవల కార్పొరేటర్ గా పదవి కాలం పూర్తి అయిన సందర్భంగా మహిళా సంఘం సభ్యులు పూలమాలలతో శాలువాతో సత్కరించారు. మహిళా సంఘం సభ్యులు మాట్లాడుతూ.. గత ఐదు సంవత్సరాలలో కార్పొరేటర్ గా బొడ్డు రజిత రవీందర్ దంపతులు చేసిన కృషి మరువలేనిదని 12వ డివిజన్ అభివృద్ధి అంటేనే బొడ్డు రజిత రవీందర్ అన్నారు. ఈ డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్లడంతో పాటు కరోనా కష్ట సమయంలో చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో సునీత , అయేషా , కవిత , సంధ్య , అరుణ , శిరీష , రాధ ,రజిత , మున్నమ్మ , భూలక్ష్మి, ప్రేమలత, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ కింద లబ్ధి పొందిన రైతులకు కొత్త పంట ఋణాలు మంజూరు చేయాలి

- డిపాజిట్లు,రుణాల రికవరిపై దృష్టి సారించాలి
- గడువులోగా లక్ష్యాలను సాధించాలి





**హనుమకొండ, ఫిబ్రవరి 20 (తెలుగు - వెలుగు):** రుణమాఫీ కింద లబ్ధి పొందిన రైతులకు తిరిగి కొత్త పంట ఋణాలు ఇవ్వాలని, సాంకేతిక కారణాలతో పంట రుణమాఫీ కానీ రైతుల ఖాతాలు మెరుగు పరిచి వారికి మాఫీ లబ్ధి చేకూరేలా చూడాలని తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్, డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్ రావు అన్నారు. గురువారం వర్ధన్నపేట మున్సిపాలిటీ లోని డిసిసిబి బ్యాంక్ లో రాయపర్తి, నందనం, ఐనవోలు, వర్ధన్నపేట సోసిటీల్లు, ఐనవోలు, వర్ధన్నపేట డీసీసీబీ బ్యాంకుల మేనేజర్లు, నోడల్ అధికారులు,సొసైటీ సిబ్బందితో తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్, డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్ రావు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సంఘాల ద్వారా ఇచ్చి ఉన్న ఋణాలను కూడా లీగల్ గా కవర్ చేసి రికవరీ చేయాలని, బ్యాంకు లక్ష్యాలను వంద శాతం పూర్తి చేయాలని స్పష్టం చేశారు,విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని, డిపాజిట్లు, బంగారు రుణాలపై దృషిసారిస్తూ బ్యాంకు అభివృద్ధికి సహకరించాలని సిబ్బందికి తెలియజేశారు. ఈ సమీక్ష సమావేశంలో నోడల్ అధికారినీ ఏజిఏం గొట్టం స్రవంతి, బ్రాంచ్ మేనేజర్లు సమత, శ్రావణ్, బద్రునాయక్,పాక్స్ చైర్మన్లు రాజేష్ ఖన్నా,రామచంద్ర రెడ్డి,సొసైటీ సీఈఓలు యాదగిరి, సంపత్, సోమయ్య, సిబ్బంది సురేష్, సమ్మయ్య,ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలి: జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్, ఫిబ్రవరి 20 (తెలుగు - వెలుగు):** రానున్న వేసవిలో జిల్లాలో ఎక్కడ కూడా నీటి ఎద్దడి ఏర్పకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో తో కలిసి ఎంపీఓ, ఎం.పి.డి.ఓ లు మిషన్ భగీరథ ఇంట్రా, గ్రిడ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న వేసవిలో నీటి ఎద్దడి నెలకొన్న ప్రాంతాలను గుర్తించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అందుకుగాను సమస్యాత్మక ప్రాంతాల్లో పైప్ లైన్లు మరమ్మత్తులు చేయించి నీటి ఎద్దడిని నివారించాలన్నారు. వేసవి కాలంలో నీటి సరఫరాలో సమస్యలు ఎక్కడ ఉత్పన్నమవుతాయో గుర్తించి పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. లీకేజీ మరమ్మతులు ఏమైనా ఉంటే వాటిపై దృష్టి పెట్టి ఎక్కడ కూడా త్రాగునీటి సరఫరాలో సమస్యలు రాకుండా చూడాలని అధికారులకు సూచించారు. గ్రామ పంచాయతీ పరిధిలో అధికారులు సమన్వయంతో పనిచేసి రాబోయే వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా ప్రణాళిక బద్ధంగా పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా నీటి పంపులు, మోటర్లు, వాల్స్ లు పైపులకు సంబంధించి మరమ్మతులు వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడైతే సమస్యలు ఉన్నాయో ఆయా గ్రామాలను నీటి సరఫరా అధికారులు సందర్శించి అందుకు కావలసిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. నీరు వృధా కాకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. జెడ్పీ సీ.ఈ.ఓ పురుషోత్తం, డి.పి.ఓ హరిప్రసాద్, మిషన్ భగీరథ ఈ.ఈ కృష్ణారెడ్డి, ఎం.పి.ఓ, ఎం.పి.డి.ఓ లు, వివిధ శాఖల అధికారులు, మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకంలో నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తి చేయాలి: కలెక్టర్ ప్రావిణ్య

**హనుమకొండ, ఫిబ్రవరి 20 (తెలుగు - వెలుగు):** జిల్లాలో ఉపాధి హామీ పథకానికి సంబంధించి నిర్దేశించిన వివిధ పనులను గడువులోగా త్వరితగతిన పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ ఈఈ, డీఈ, ఏఈలతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో ఉపాధి హామీ పథకానికి సంబంధించి ఇప్పటివరకు చేపట్టిన పనులు, వాటి పురోగతి, రానున్న మార్చినాటికి సంబంధించి ఉపాధి పనుల గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ.. ప్రణాళిక ప్రకారం నిర్దేశిత పనులను పూర్తిచేయాలన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ కోసం అనువైన స్థలాలను గుర్తించాలన్నారు. మొక్కలు పెంపకానికి సంబంధించి అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీలో వ్యవసాయ అనుబంధ పనులకు సంబంధించినవి పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ పనులు, ఉపాధి కూలీలకు పని దినాల సంఖ్యను పూర్తిస్థాయిలో కల్పించడం, నిర్దేశిత లక్ష్యాన్ని మార్చి నాటికి పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పనులను పూర్తి చేసే విధంగా చూడాలన్నారు. పురోగతిలో ఉన్న పనులను త్వరగా పూర్తయ్యేటట్టు చూసుకోవాలన్నారు. వ్యవసాయ అనుబంధ పనులు పూర్తి చేయడంపై దృష్టి సారించాలన్నారు. డీఆర్డీవో మేన శ్రీను మాట్లాడుతూ.. జిల్లాలో ఉపాధి హామీ పని దినాల సంఖ్య నవంబర్ నుండి ఫిబ్రవరి వరకు రెండు లక్షల యాభైనాలుగు వేలుగా నిర్దేశిత లక్ష్యంగా ఉందని, మిగతా నిర్దేశిత లక్ష్యాన్ని మార్చినాటికి నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తిచేయాలని ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ అధికారులకు తెలియజేశారు. ప్రత్యేక ప్రణాళికతో వంద శాతం పనులను పూర్తి చేయాలన్నారు. అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ ఈఈ శంకరయ్య, డీఈ శ్రీనివాస్ రావు, ఎంపీడీవోలు, అధికారులు పాల్గొన్నారు.



## జ్ఞానసమాజ నిర్మాణమే స్వేరోస్ లక్ష్యం

- స్వేరోస్ రాష్ట్ర అధ్యక్షులు చిలకబత్తిన వీరయ్య
- స్వేరోస్ ఖమ్మం జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవం
- జిల్లా అధ్యక్షులుగా మొండితోక ఈదయ్య



**ఖమ్మం, ఫిబ్రవరి 20 (తెలుగు - వెలుగు):** జ్ఞానసమాజ నిర్మాణమే స్వేరోస్ లక్ష్యంగా పనిచేయాలని స్వేరోస్ రాష్ట్ర అధ్యక్షులు చిలకబత్తిన వీరయ్య అన్నారు. ఖమ్మం నగరంలో గురువారం జరిగిన స్వేరోస్ సమావేశంలో ఖమ్మం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్వేరోస్ ఖమ్మం జిల్లా నూతన కమిటీని స్వేరోస్ రాష్ట్ర అధ్యక్షులు చిలకబత్తిని వీరయ్య ప్రకటించారు. స్వేరోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా మొండితోక ఈదయ్య, కార్యదర్శిగా రమేష్, ఉపాధ్యక్షులుగా తగరం శ్రీకాంత్, మహేష్, గోవిందరాజు, కోశాధికారి రమణ, అధికార ప్రతినిధి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిలు సుధాకర్, వెంకన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీ మాధవి, కిరణ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ నరసింహరావు, కృష్ణయ్య, మల్సూర్ తదితరులను కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా స్వేరోస్ రాష్ట్ర అధ్యక్షులు చిలకబత్తిని వీరయ్య మాట్లాడుతూ... జ్ఞాన సమాజ నిర్మాణమే లక్ష్యంగా స్వేరోస్ పనిచేయాలని పిలుపునిచ్చారు.

## మత్తు పదార్థాలు నియంత్రణకై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి



**హనుమకొండ, ఫిబ్రవరి 20 (తెలుగు - వెలుగు):** జిల్లాలో మత్తు పదార్థాల నియంత్రణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, దీనిపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. కలెక్టరేట్ లోని తన చాంబర్లో గురువారం అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిసిపి రవిందర్ లతో కలిసి మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ నియంత్రణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో మత్తు పదార్థాల నియంత్రణ పై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. జిల్లాలోని 16 పీఎం శ్రీ ప్రభుత్వ పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాల నిర్వహణకు ప్రణాళికలు రచించాలని, అవగాహన, చైతన్యం కల్పించడం వల్ల సమాజంలో మార్పును తీసుకు రావచ్చునని అన్నారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల్లో మత్తు పదార్థాల నియంత్రణకు చేపడుతున్న చర్యలు గురించి, ఇప్పటివరకు ఎన్ని కేసులు నమోదయ్యాయనే వివరాలను పోలీసు, ఎక్సైజ్, టిఎస్ న్యాబ్, అటవీ, జీఆర్పీ పోలీసులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపి రవీందర్ మాట్లాడుతూ ప్రతి నెల నార్కోటిక్ కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మత్తు పదార్థాల నియంత్రణకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. మత్తు పదార్థాల కు సంబంధించిన సమాచారాన్ని డయల్ 100, సమీప పోలీస్ స్టేషన్ కు తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ ఓ విజయలక్ష్మి, డీఎంహెచ్వో డాక్టర్ సాంబశివరావు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ చందర్, ఎఫ్ ఆర్ ఓ సందీప్, నార్కోటిక్స్ డిఎస్పీ సైదులు, డ్రగ్స్ ఇన్స్పెక్టర్ అరవింద్ కుమార్, టీఎస్ న్యాబ్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ కుంట మాయం పట్టించుకోని రెవెన్యూ అధికారులు

- వివరణ కోరిన తహసిల్దార్ నిర్లక్ష సమాధానం

**రామడుగు,ఫిబ్రవరి 20 (తెలుగు - వెలుగు):** రామడుగు మండలం గుండి గ్రామ రెవెన్యూ శివారు సర్వే నెంబర్ 21 లో బతుకమ్మ కుంట 37 గుంటల భూమి కాస్ర పహానిలో ప్రభుత్వ భూమిగా రికార్డు నమోదయింది.. 2019 వరకు రెవెన్యూ రికార్డులలో ప్రభుత్వ భూమిగా నమోదు అయి ఉంది.. ఈ కుంటను బతుకమ్మకుంటగా గుండి గోపాల్ రావు పేట గ్రామస్తులు పిలిచేవారు.. ఈ కుంటలో వ్యవసాయ బావి లాగా ఉండి నీరు నిలిచేది.. నాటినుండి గత ఏడాది క్రితం వరకు ఈ ప్రభుత్వ భూమిలో బావి లాగా ఉన్న ప్రాంతంలో నీరు ఉండడంతో బతుకమ్మలను నిమజ్జనం చేసేవారు.. కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు ప్రభుత్వ భూమిని పట్టాగా మార్చుకొని అధికారులకు అమ్యమ్యాలు ముట్టజెప్పి రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గత ఏడాది జూలై నెలలో ఈ ప్రభుత్వ భూమిపై పలు దినపత్రికలలో వార్త కథనాలు వెలువడ్డాయి.. దీంతో అప్పటి తాసిల్దార్ భాస్కర్ మండల సర్వేయర్ తో విచారణ జరిపి నివేదికను తెప్పించుకున్నారు.. భారీ వర్షాలకు ఎగువ ప్రాంతాన కురిసిన వర్షపు నీరంతా పురాతన వంతెన ప్రస్తుతం నాలుగు కోట్లతో నిర్మించిన నూతన బ్రిడ్జి కి సమీపాన ఉండడంతో వర్షపు నీరంతా బతుకమ్మ కుంట నుండి జాలు వారేది.. ఇందుకు సాక్ష్యం ఇదే స్థలంలో ప్రధాన రహదారిపై బ్రిడ్జిలు నిర్మించారు. ఈ విషయంపై మండల తాసిల్దార్ వెంకటలక్ష్మి పాత్రికేయులు వివరణ కోరగా మండల సర్వేయర్ ను పిలిపించి అడుగగా ఏడి ఆఫీసులో అసలు సేత్వార్ రికార్డు లేదని చెప్పారు.. కాస్రా పహాని మాత్రం తహసిల్దార్ కార్యాలయంలో ఉందని చెప్పారు. కాస్ర పహాని వివరాలు ఇవ్వాలని తహసిల్దార్ అడగగా మీరు దరఖాస్తు ఇస్తేనే ఇస్తాం.. లేదంటే ఇవ్వం.. మీరు ఏం రాసుకుంటారో రాసుకోండి.. అది మీ ఇష్టం.. మేము వివరణ ఇవ్వాల్సిన అవసరం లేదు అని నిర్లక్ష్యంగా బదులిచ్చారు..



# 40 ఏండ్ల పాలనలో ప్రజలకు ఏం చేసిండ్లో చెప్పాలే...

- ఓట్లు వేసి ప్రజల గురించి ఆలోచన చేయరా
- విదేశాల్లోనే మీ పరిశ్రమలు...ఇండస్ట్రీలా
- మీ పదవులు చూసి మేము మురిసిపోవుడా
- డీఎస్సార్ ఇండస్ట్రీలు మంథనిలో ఏర్పాటు చేయాలే
- మంథని ఎమ్మెల్యేకు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ బహిరంగ లేఖ




**మంథని,ఫిబ్రవరి 20 (తెలుగు - వెలుగు):** మంథని నియోజకవర్గ ప్రజలు 40ఏండ్ల ఒక్క కుటుంబానికి అధికారం ఇస్తే మీ పాలనలో ప్రజలకు ఏం చేసిండ్లో సమాధానం చెప్పాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ డిమాండ్ చేశారు. గురువారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రతిపక్ష నాయకునిగా, మంథని మాజీ ఎమ్మెల్యేగా మంథని నియోజకవర్గ ప్రజల తరుపున బాధ్యతలను గుర్తు చేస్తూ మంథని ఎమ్మెల్యేకు బహిరంగ లేఖను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుద్దిళ్ల కుటంబానికి మంథని నియోజకవర్గ ప్రజలు ఎనిమిది సార్లు అవకాశం కల్పించారని ఆయన గుర్తు చేశారు. మంథని ఎమ్మెల్యేగా ఐదో సారి అవకాశం కల్పిస్తే ఐటీ మినిస్టర్ అయ్యారని, ఐటీ మినిస్టర్‌తో మంథని ప్రాంతానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని బావిస్తే కనీసం ప్రజలకు మంచి చేయాలనే ఆలోచన కూడా చేయడం లేదన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన మంత్రి అయిన తర్వాత అమెరికా వెళ్లి అక్కడి ఎన్ఆర్ఐలతో సమావేశం ఏర్పాటు చేసి పుట్టిన గడ్డకు మేలు చేయాలని కోరారని, అయితే 40ఏండ్లలో మంథని ఎమ్మెల్యే కుటుంబం పుట్టిన గడ్డకు ఏం చేసిందని ఆయన ప్రశ్నించారు. కనీసం ధన్వాడ గ్రామంలోని ఒక్క బేంచీ అయినా వేయించారా అని ఆయన ప్రశ్నించారు. పరిశ్రమల శాఖ మంత్రిగా ఈ ప్రాంతానికి పరిశ్రమలు తీసుకువచ్చి నిరుద్యోగ సమస్య తీర్చాల్సి ఉండగా అవేమీ పట్టించుకోకుండా విదేశాల్లోనే పరిశ్రమలు, ఇండస్ట్రీలు స్థాపించుకున్నారని అన్నారు. ఒక నియోజకవర్గంలో ఒక కుటుంబం 40ఏండ్లు పాలిస్తే ఆ నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని, పరిశ్రమలు, ఇండస్ట్రీలు తీసుకువచ్చి ఉపాధి అవకాశాలు మెరుపడుతాయని, కానీ ఇక్కడ మాత్రం అందుకు బిన్నంగా ఉందన్నారు. కేవలం మంథని అభివృద్ధి విషయంలో ఎమ్మెల్యే పూర్తిగా విఫలం అయ్యారని ఆయన ఎద్దేవా చేశారు. తాను బిజీగా ఉంటే తన తమ్ముడు ఇక్కడ అందుబాటులో ఉంటూ అన్ని చూసుకుంటాడని మంథని ఎమ్మెల్యే చెప్పాడని, కానీ తమ్ముడు ఏం చేస్తున్నాడో ప్రజలు గమనించాలన్నారు. మంథని ఎమ్మెల్యే, అయన తమ్ముని పేరిట ఆరు కంపనీలో డీఎస్ఆర్ సొల్యూషన్స్, డిటాస్ ల్యాబ్స్, డిటాస్ ఇన్ఫ్రా, స్పైరో ఇన్‌ఫ్రా, శ్రీపాద టెక్నాలజీస్ డాటా ఫార్మిక్స్‌లలో మంథని నియోజకవర్గం నుండి ఎంతమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారో చెప్పాలన్నారు. బెల్లంపల్లి లాంటి మారుమూల నియోజకవర్గానికి చెందిన ఓ కుటుంబం ఆర్థికంగా బలోపేతం అయి పుట్టిన గడ్డపై మమకారంతో రెండు సాఫ్ట్‌వేర్ సంస్థలు స్థాపించి యువతకు ఉపాధి కల్పిస్తుంటే స్వయంగా సాఫ్ట్‌వేర్ సంస్థలు కల్గిన మంథని ఎమ్మెల్యే కుటుంబం మాత్రం మంథనిపై మమకారం చూపడం లేదన్నారు. ముఖ్యంగా నియోజకవర్గంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కాటారం మండలం కాంగ్రెస పార్టీకి మెజార్టీ ఇస్తుందని, అలాంటి కాటారం మండలాన్ని సైతం విస్మరించడం విడ్డూరంగా ఉందన్నారు. నియోజవకర్గ ప్రజల పక్షాన మంథని ఎమ్మెల్యేను లేఖ ద్వారా కోరడం జరుగుతుందని, ఇప్పటికైనా మంథని నియోజకవర్గంలోని మంథనిలో ఒకటి, కాటారంలో ఒకటి ఐటీ కంపనీ, రెండు పరిశ్రమలు ఏర్పాటు చేయించాలన్నారు.

# ఆడపిల్లలకు టైక్వాండో ఆత్మ రక్షణ లాంటిది



**- శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపల్ ప్రసన్న లక్ష్మీ**

**కర్నూలు ఫిబ్రవరి 20 (తెలుగు - వెలుగు):** నేటి సమాజంలో ఆడపిల్లలకు టైక్వాండో ఆత్మ రక్షణ పనిచేస్తుందని శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపల్ ప్రసన్న లక్ష్మీ, ఏజీఎం సురేష్ అన్నారు. ఈనెల టైక్వాండో పోటీలు డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ఇండోర్ స్టేడియంలో పోటీలు జరిగాయని పోటీల్లో సత్తా చాటిన శ్రీ చైతన్య స్కూల్ కే2 బ్రాంచ్ విద్యార్థిని విద్యార్థులకు గురువార అభినందన సభ ఏర్పాటు చేశారు. విద్యార్థులు బెల్టులు, సర్టిఫికెట్లు సాధించారు. ప్రిన్సిపాల్ ప్రసన్న లక్ష్మి విద్యార్థులకు ప్రత్యేకంగా అభినందించారు. సురేష్ మాట్లాడుతూ విద్యార్థులు టైక్వాండలో ఆత్మ రక్షణ క్రీడా అని,రోజు సాధన చేసి పోటీల్లో పాల్గొని బెల్టులు సర్టిఫికెట్లు సాధించడం హర్షణ ఏమన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని కోరారు. విద్యార్థులు టైక్వాండో శిక్షకులు పాల్గొన్నారు.

# లింగదహాల్,ఉంతకల్, సచివాలయాలను సందర్శించిన ఎంపీడీవో



**బొమ్మనహాల్ ఫిబ్రవరి 20 (తెలుగు - వెలుగు):** మండల పరిధిలోని, ఉంతకల్, లింగదహాళ్,గ్రామాలలో ఉన్న సచివాల యాలను సందర్శించిన, మండల ఎంపీడీవో విజయభాస్కర్, అదేవిదంగా ప్రస్తుతం సచివాలయ సిబ్బంది నిర్వహిస్తున్న,పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్షిప్,సర్వే సరళి పై,ఆయన సిబ్బందితో,కలిసి చర్చించారు, గ్రామ ప్రజలకు సమస్యలు లేని విధంగా ప్రభుత్వ కార్యక్రమాలు సచివాల యంలో పరిష్కారం చూపే,విధంగా అందరూ కలిసికట్టుగా ప్రజలకు అందుబాటులో ఉంటూ, సేవలందించాలని సచివాల య సిబ్బందికి,మండల ఎంపీడీవో విజయభాస్కర్, తెలియజేశారు,

# పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి: జిల్లా కలెక్టర్

**గద్వాల,20 (తెలుగు - వెలుగు):** జోగులాంబ గద్వాల జిల్లా,గట్టు మండలంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, కళాశాలలో పదవ తరగతి యాక్షన్ ప్లాన్ పై గద్వాల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రధానోపాధ్యా యులు, విద్యాధికారులతో జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్..పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. మండలాలవారీగా విద్యార్థుల ఉత్తమ ఫలితాల కోసం చేపడుతున్న యాక్షన్ ప్లాన్,తీసుకుంటున్న ప్రత్యేక చర్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు. గతేడాది పదవ తరగతి పరీక్షల్లో జిల్లా 32వ స్థానంలో నిలిచిందని,ఈసారి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.గట్టు, కేటీదొడ్డి మండలాలు వెనుకబాటుదనపు భావనను తొలగించి, పదవ తరగతిలో ఉత్తమ ర్యాంకులు సాధించాలని, అక్షరాస్యత శాతం పెంచేందుకు విద్యా ప్రమాణాలను మెరుగుపరచాలని అన్నారు. పరీక్షలకు ఒక నెల మాత్రమే మిగిలి ఉన్నందున, విద్యార్థులు తప్పనిసరిగా పాఠశాలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని, రోజు వారి ప్రగతిని సమీక్షించాలని ఆదేశించారు.విద్యార్థుల ప్రిపరేషన్ కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, గత సంవత్సరాల ప్రశ్నాపత్రాలను అధ్యయనం చేయించాలన్నారు. ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి 10/10 జి పి ఎ లక్ష్యంగా శిక్షణ ఇచ్చి, వారిని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దాలని, ఉత్తమ ప్రతిభ చూపిన వారికి తెలంగాణ అవతరణ దినోత్సవం లేదా స్వాతంత్ర్య దినోత్సవం,రిపబ్లిక్ డే సందర్భంగా జిల్లా యంత్రాంగం బహుమతులు అందజేస్తుందని తెలిపారు. విద్యలో వెనుకబడి ఉన్న విద్యార్థులను ప్రత్యేకంగా గుర్తించి ఉత్తీర్ణత సాధించేలా ప్రోత్సహించాలని సూచించారు. ప్రత్యేక అధికారులు పాఠశాలలకు సందర్శించి, విద్యార్థులతో ప్రత్యక్షంగా సమావేశమై, పదవ తరగతి పరీక్షల ప్రాముఖ్యత, విద్య యొక్క విలువను వారికి వివరించాలని ఆదేశించారు. ఈ చివరి నెలలో ఎవరూ గైర్హాజరు కాకూడదని, చదువు మధ్యలో నిలిపివేయకూడదని తెలిపారు. గైర్హాజరయ్యే లేదా చదువు మానేసిన విద్యార్థుల జాబితాను అందజేయాలని సూచించారు. డి.సి.పి.ఓ.తో ఫీల్డ్ విజిట్ నిర్వహించి, ప్రతి విద్యార్థి తరగతులలో హాజరయ్యేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఉపాధ్యాయుల కొరతను డిఎస్సీ,విద్యా వాలంటీర్ల ద్వారా నియమించడం జరిగిందన్నారు. పాఠశాల స్థాయిలో విద్యా నాణ్యత,భోజనాల నిర్వహణ వంటి అంశాలను క్షేత్రస్థాయిలో



పర్యవేక్షించాలని మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులకు ఆదేశించారు. పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రతి ఉపాధ్యాయుడు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని అన్నారు.అంతకుముందు కలెక్టర్ విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్ట్ వర్క్‌ను పరిశీలించి, వాటిని ప్రశంసిస్తూ విద్యార్థుల సృజనాత్మకతను అభినందించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు డి.ఈ.ఓ అబ్దుల్ గని, స్పెషల్ ఆఫీసర్స్ గోవిందయ్య, షకీలా భాను, సంగీత లక్ష్మి, వెంకటేశ్వర్లు,ప్రియాంక, అక్బర్ భాషా,ఎంపీడీఓ చెన్నయ్య,అన్ని మండలాల విద్యాధికారులు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

# సొంత డబ్బుతో చలివేంద్రం

**- పది మంది దాహం తీర్చడం మనసుకి ఆనందాన్ని ఇస్తుంది: యాసిన్ మాలిక్**




**కూకట్ పల్లి 20 (తెలుగు - వెలుగు):** అతడు రాజకీయ నాయకుడు కాదు.. బిసినెస్ మాన్ అంతకన్నా కాదు ఆయనది కూకట్ పల్లి నియోజక వర్గం లోని విజయ నగర్ కాలనీలో ఒక సాదారణ వెల్డింగ్ షాపు మాత్రమే.. కానీ పది సంవత్సరాల నుండి ప్రతీ వేసవి కాలంలో సొంత డబ్బుతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ఎండాకాలం మొత్తం అటుగా వెళ్తున్న అందరి దాహాన్ని తీరుస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నాడు మహమ్మద్ యాసిన్ మాలిక్. రానున్న ఎండాకాలన్ని దృష్టిలో ఉంచుకొని గురువారము నాడు విజయ నగర్ కాలనీలో చాలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ పదిమంది దాహం తీర్చడం మనసుకి ఆనందాన్ని ఇస్తుంది అని అన్నారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి :జిల్లా కలెక్టర్

**గద్వాల,ఫిబ్రవరి 20 (తెలుగు - వెలుగు):** గద్వాల జిల్లా,గట్టు మండలకేంద్రంలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ స్కూల్, కళాశాలను గురువారం జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్ ఆకస్మికంగా తనిఖీ చేసి,మధ్యాహ్న భోజన నిర్వహణను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి, ఆహార నాణ్యతను స్వయంగా పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా, రుచి ఎలా ఉన్నదాని విద్యార్థులతో మాట్లాడి వివరంగా తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్.. విద్యార్థులకు రోజు వడ్డిస్తున్న భోజనం,వంట సామాగ్రి, కిచెన్ షెడ్, స్టాకు గదులు,స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన బియ్యం,రాగి, పప్పులు, షుగర్ ,బెల్లం,ఇతర సరుకుల నాణ్యతను,వాటి కాలపరిమితిని పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందజేస్తున్న విధానాన్ని పరిశీలించారు. ఈ రోజు మెనూ ప్రకారం ఏమి తయారు చేశారో వంట సిబ్బందిని ఆరా తీశారు. విద్యార్థులకు పోషకాహారంతో కూడిన సమతుల్యమైన భోజనం అందేలా చూసుకోవాలని, మెనూ ప్రకారం భోజనం వడ్డించడంలో ఎలాంటి లోపం లేకుండా పాఠశాల యాజమాన్యం మరియు వంట సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. వంట కోసం తాజా కూరగాయలు,నాణ్యత గల సరుకులు మాత్రమే వినియోగించాలన్నారు. వంటశాల ప్రదేశం మరియు వంట పాత్రలు ఎప్పుడూ శుభ్రంగా ఉండేలా చూడాలని సూచించారు. నాసిరకమైన బియ్యం, కూరగాయలు లేదా ఇతర ఆహార పదార్థాలు సరఫరా చేసినట్లయితే వాటిని స్వీకరించవద్దని స్పష్టం చేశారు. ఆర్.ఓ మినరల్ వాటర్ ప్లాంట్‌ను పరిశీలించి విద్యార్థులకు శుభ్రమైన తాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శోభ రాణి,తహశీల్దార్ సలీముద్దీన్,స్పెషల్ ఆఫీసర్స్ గోవిందయ్య, షకీలా భాను, సంగీత లక్ష్మి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.






# అభివృద్ధి పనులలో వేగవం పెంచాలి

- రామగుండం కార్పొరేషన్ పని తీరుపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

**గోదావరిఖని,ఫిబ్రవరి 20 (తెలుగు - వెలుగు):** రామగుండం కార్పొరేషన్ పరిధిలో అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ అన్నారు. రామగుండం పురపాలక కార్యాలయంలో గురువారం కార్పొరేషన్ పనితీరుపై పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (టి.యూ.ఎఫ్.ఐ.డి.సి) నిధుల ద్వారా చేపట్టిన నగరాభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణ, ఆస్తి పన్ను వసూలు, టౌన్ ప్లానింగ్, తదితర అంశాలను కలెక్టర్ అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, వరద నియంత్రణ పనులకు ప్రాధాన్యత కల్పిస్తూ త్వరితగతిన పూర్తయ్యే విధంగా చూడాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పెండింగ్ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేస్తూ, పూర్తయిన పనులకు బిల్లుల చెల్లింపులు చేయాలని అన్నారు. కార్పొరేషన్ పరిధిలో నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు ఆస్తి పన్నులు వసూలు చేయాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణ కోసం నూతనంగా కొనుగోలు చేసిన ఆటోలు, ట్రాక్టర్ లు పూర్తి స్థాయిలో వినియోగించాలని, నగరంలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, చెత్త సేకరణ సంబంధించి నిర్దేశిత షెడ్యూల్ ఫాలో కావాలని , రోడ్లపై ఎక్కడ చెత్త లేకుండా చూసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఈఈ రామణ్, ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రిని కలిసిన రాయచోటి ఇన్చార్జి తహసిల్దార్ నరసింహా కుమార్



**రాయచోటి, ఫిబ్రవరి 20 (తెలుగు - వెలుగు):** రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ని గురువారం రాయచోటి పట్టణంలోని స్టేట్ గెస్ట్ హౌస్ నందు రాయచోటి ఇన్చార్జి తహసిల్దార్ నరసింహ కుమార్ మర్యాదపూ ర్వకంగా కలిసి పూల బొకే అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి పట్టణంలో ఎక్కువగా భూ సమస్యలు ఉన్నాయని భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయనకు తెలిపారు.

# సౌర విద్యుత్ పెరిగితేనే సమస్యకు పరిష్కారం !



మార్చి రాకముందే రాష్ట్రంలో ఎండలు దంచికొడ్తున్నాయి. ఇటు గృహవినియోగంతో పాటు వ్యవసాయం, పరిశ్రమలకు విద్యుత్ వినియోగం క్రమంగా పెరుగుతున్నది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఈ ఎండాకాలం క రెంట్ వినియోగం పెరగగలదని అంచనాలు ఉన్నాయి. అయితే డిమాండ్‌కు తగ్గట్లుగా ఉత్పత్తి సామర్థ్యం ఇంకా పెరగలేదు. రెండు రాష్ట్రాల్లోనూ పవర్ ప్రాజెక్టులు అందుబాటులోకి రావాల్సి ఉంది. పిఎం సూర్య ఘర్ యోజనకింద ఇప్పుడిప్పుడే ప్రతి ఒక్కరూ సౌర విద్యుత్ కోసం దరఖాస్తులు చేస్తున్నారు. ప్రభుత్వాలు కూడా పెద్ద ఎత్తున సౌర విద్యుత్ ప్రోత్సహిస్తే పెట్టుబడి తగ్గడంతో పాటు, ఉత్పత్తి పెరిగి, గ్రామాలకు రక్షగా ఉంటుంది. అయితే ఈ పథకంపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన రావాల్సి ఉంది. అలాగే పెద్దపెద్ద కమ్యూనిటీలు సౌర విద్యుత్ ఫలకాలు వాడకాన్ని తప్పనిసరి చేయాల్సి ఉంది. అలాగే ఉచిత విద్యుత్ కారణంగా వ్యవసాయ విద్యుత్ డిమాండ్ కూడా పెరుగుతోంది. వ్యవసాయ విద్యుతు÷–÷–పై అజమాయిషీ, ఆడిట్ లేకపోవడంతో అక్కడ ఎంత ఖర్చు చేస్తున్నారన్న దానికి సమాధానం లేదు. ఎపిలో స్మార్ట్ మీటర్లు పెట్టి విద్యుత్ వినియోగం అంచనా వేయాలన్న ప్రయత్నాలపై తీవ్ర వ్యతిరేకత వచ్చింది. దీంతో ఇప్పుడు స్మార్ట్ మీటర్ల ప్రతిపాదన వెనక్కి పోయింది. ఇకపోతే వ్యవసాయ విద్యుత్ ఇతర రంగాలకు వినియోగి స్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఎవరికి ఎంత పొలం ఉంది..ఏయే పంటలు పండిస్తున్నారన్న ఆడిట్ కూడా జరగడం లేదు. పంటలకు అనుగుణంగా విద్యుత్ వాడకం ఎంత జరిగిందన్న దానికి లెక్కలు లేవు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇదే సమస్య ఉంది. ఇకపోతే ఇప్పటికే వరుసగా కోతలు అవస్థలు పెడుతున్నాయి. అప్రకటిత కరెంట్ కోతలు చికాకు కలిగిస్తున్నాయి. తెలంగాణలో అప్రకటిత కోతలు నడుస్తున్నాయి. ఎప్పుడు సడన్‌గా కరెంట్ పోతుందో తెలియడం లేదు. కరెంట్ వినియోగంలో ముందున్న తెలంగాణ రాష్ట్రం.. ఉత్పత్తిలో మాత్రం వెనుకబడిపోయింది. దీంతో బయట ఎక్కువ రేటు పెట్టి కరెంట్ కొనాల్సిన పరిస్థితి నెలకొంది. గత పదేండ్లలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకోకపోవడం వల్లే ఈ సమస్య తలెత్తిందని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ప్రతిరోజు సగటున 300 మిలియన్ యూనిట్ల విద్యుత్ అవసరం పడుతుండగా, అందులో మన దగ్గర ఉత్పత్తి అయ్యేది115 మిలియన్ యూనిట్లు మాత్రమేనని తెలుస్తోంది. మిగిలిన 185 మిలియన్ యూనిట్లు అంటే 60 శాతానికి పైగా ఇతర రాష్ట్రాలు, పవర్ ఎక్స్ఛేంజ్‌ల నుంచి కొనాల్సి వస్తున్నది. విద్యుత్ డిమాండ్ పెద్దగా లేని సమయాల్లో యూనిట్‌కు రూ.2.50 రేటుతో కరెంట్ దొరుకుతున్నప్పటికీ.. డిమాండ్ పీక్స్‌కు చేరే మార్చి, ఏప్రిల్, మే నెలల్లో యూనిట్‌కు రూ.10 నుంచి రూ.20 దాకా పెట్టి కొనాల్సి వస్తున్నది. దీని వల్ల ఈ మూడు నెలల కాలంలో మన విద్యుత్ పంపిణీ సంస్థలపై, తద్వారా రాష్ట్రంపై రూ.3వేల కోట్లకుపైగా అదనపు భారం పడనుంది. గతేడాది మార్చి 8న అత్యధికంగా 15,623 మెగావాట్ల డిమాండ్?నమోదు కాగా, ఈసారి ఫిబ్రవరి10వ తేదీనే 15,998 మెగావాట్ల డిమాండ్ తో గత రికార్డులన్నీ తుడిచిపెట్టుకుపోయాయి. ఈసారి యాసంగి సాగు విపరీతంగా పెరగడంతో మార్చి, ఏప్రిల్, మే నెలల్లో డిమాండ్ 17వేల మెగావాట్లకు చేరుకుంటుందని విద్యుత్ శాఖ అంచనా వేస్తున్నది. కొద్ది రోజులుగా రాష్ట్రంలో 300 మిలియన్‌యూనిట్ల దాకా వినియోగం జరుగుతుండగా, అందులో మన దగ్గర ఉత్పత్తి అయ్యేది కేవలం 115 మిలియన్ యూనిట్లు మాత్రమే. తెలంగాణ జెన్‌కో విద్యుత్‌కేంద్రాల నుంచి 82ఎంయూలు, సింగరేణి నుంచి 27ఎంయూలు, హైడల్ ద్వారా8 ఎంయూలకు అటు ఇటుగా ఉత్పత్తి జరుగుతున్నది. దీంతో సెంట్రల్ జనరేటింగ్ స్టేషన్ సహా వివిధ పవర్ ఎక్స్ఛేంజీల నుంచి సుమారు 185 ఎంయూల దాకా కొనాల్సి వస్తున్నది. తెలంగాణ ఏర్పడే నాటికి జెన్‌కో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 5,405 మెగావాట్లు ఉండగా, ప్రస్తుతం 7,285 మెగావాట్లకు చేరింది. అంటే గడిచిన పదేండ్లలో జెన్‌కో సామర్థ్యం కేవలం 1,880 మెగావాట్లు మాత్రమే పెరిగింది. తెలంగాణ వచ్చాక 1,080 మెగావాట్ల కెపాసిటీతో భద్రాద్రి థర్మల్ ప్లాంట్, 4వేల మెగావాట్ల సామర్థ్యంతో యాదాద్రి పవర్ ఎ÷–లాంట్ల నిర్మాణాన్ని అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టింది. వీటిలో ప్రస్తుతం భద్రాద్రిలోని1,080 మెగావాట్ల థర్మల్ ప్లాంట్?తో పాటు యాదాద్రిలోని 5 యూనిట్లలో 800 మెగావాట్ల ఒక యూనిట్ మాత్రమే పూర్తయింది. దీంతో కొత్తగా కేవలం1,880 మెగావాట్ల పవర్ అందుబాటు లోకి వచ్చింది.ప్రస్తుతం జెన్‌కో సామర్థ్యం 7,285 మెగావాట్లు కాగా.. డిమాండ్ మాత్రం 15వేల మెగావాట్లను దాటుతుండడంతో బయట కొనుగోలు చేయక తప్పడం లేదు. గత డిసెంబర్, జనవరి నెలల్లో ఒక్కో యూనిట్‌కు సరాసరి రూ.2.69 నుంచి రూ.2.89 మధ్య పవర్ ఎక్స్ఛేంజీల నుంచి టీజీ ట్రాన్స్‌కో కరెంట్ కొనుగోలు చేసింది. ఇలా డిమాండ్ పెద్దగా లేనప్పుడు యూనిట్‌కు సగటున రూ.2.50కు దొరికే కరెంట్.. డిమాండ్ ఎక్కువగా ఉండే రాబోయే మూడు నెలల్లో యూనిట్ రేటు రూ.10 నుంచి రూ.20 దాకా చేరవచ్చని ట్రాన్స్‌కో అధికారులు అంటున్నారు. ప్రస్తుతం ఇండియన్ ఎనర్జీ ఎక్స్ఛేంజ్ ద్వారా దక్షిణాది రాష్ట్రాల్లో అమ్ముతున్న కరెంట్‌లో 90 శాతానికి పైగా తెలంగాణే కొంటున్నది. ఎండాకాలం మొదలై మిగతా రాష్ట్రాలు కూడా పోటీ పడితే పవర్‌ఎక్స్ఛేంజీలో ధరలు ఒక్కసారిగా పెరిగే అవకాశం ఉంది. ఆయా నెలల్లో విద్యుత్ కొనుగోళ్లపై ఏకంగా ప్రతినెలా రూ.వెయ్యి కోట్ల చొప్పున రూ.3వేల కోట్ల అదనపు భారం పడుతుందని అధికారులు చెప్తున్నారు. సౌర విదయుత్ ఉత్పత్తిపై దృష్టి సారించాల్సి ఉందని నిపుణులు చెబుతున్నారు. సౌర విద్యుత్ ఉత్పత్తితో గ్రీన్ ఎనర్జీకి అవకాశాలు ఉన్నాయి. ఇటీవల ఎపి సిఎం చంద్రబాబు నాయుడు గ్రీన్ ఎనర్జీపై ఫోకస్ పెట్టారు. దీనిని పెంచుకోగలిగితే విద్యుత్ రంగం స్వయం సమృద్ధి సాధించగలదు.




## శివుడికి పంచామృత అభిషేకకం శ్రేష్టం

**శ్రీశైలం,ఫిబ్రవరి20:** పరమశివునికి అత్యంత పవిత్రమైన పండుగలలో శివరాత్రి ప్రధానమైనది. ఈ పండుగ భక్తులకు ఎంతో విశిష్టమైనది. ఈ పర్వదినాన శివుని ఆరాధించడం, శివలింగానికి పూజలు చేయడం ఎంతో పుణ్యప్రదమని నమ్ముతారు. ఈ సమయంలో శివలింగానికి అనేక పదార్థాలు సమర్పిస్తారు. వాటిలో పాలు ముఖ్యమైనవి. కొన్ని ప్రాంతాలలో పంచామృతంతో అభిషేకం చేస్తారు. పంచామృతం అంటే పాలు, పెరుగు, తేనె, నెయ్యి, చక్కెర కలిపిన మిశ్రమం. మహాశివరాత్రి పూజలో భక్తి, శ్రద్ధ ముఖ్యమైనవి. శివునికి ప్రీతికరమైన పదార్థాలను సమర్పించి ఆయనను ప్రార్థించడం వల్ల మనోభీష్టాలు నెరవేరుతాయి. రాగి చెంబులో పాలు పోయకూడదనే నియమం గురించి తెలుసుకొని దానికి అనుగుణంగా పూజ చేయడం మంచిది. భక్తితో శివుని పూజించడం వల్ల సకల శుభాలు కలుగుతాయని విశ్వాసం. ఏదైనా సందేహం ఉంటే పూజారులు లేదా పెద్దల సలహా తీసుకోవడం మంచిది. అయితే రాగి చెంబులో పాలు పోసి శివలింగానికి సమర్పించకూడదని శాస్త్రాలు చెబుతున్నాయి.పాలు వస్తువులలోని నెగటివ్ ఎనర్జీని తొలగిస్తాయని నమ్మకం. అలాగే పాలు దాదాపు ప్రతి పూజలోనూ ఉపయోగిస్తారు. పాలు స్వచ్ఛతకు, పవిత్రతకు చిహ్నంగా భావిస్తారు. రాగి ఆరోగ్యానికి కూడా మంచిది. కానీ రాగికి కొన్ని పరిమితులు ఉన్నాయి. కొన్ని పదార్థాలతో రాగి చర్య జరుపుతుంది. పాలు ఏ వస్తువు నుండైనా నెగటివ్ ఎనర్జీని గ్రహిస్తాయి. రాగి చెంబు చుట్టూ ఏదైనా అశుద్ధం ఉంటే రాగి చెంబులో పాలు పోసినప్పుడు ఆ అశుద్ధం పాలతో కలిసిపోతుంది. దీనివల్ల పాలు అపవిత్రమవుతాయి. అలాంటి పాలను శివలింగానికి సమర్పించడం మంచిది కాదు. శివునికి సమర్పించే పాలు స్వచ్ఛంగా, పవిత్రంగా ఉండాలి. అందుకే రాగి చెంబులో పాలు పోసి శివలింగానికి సమర్పించకూడదు. హాశివరాత్రి రోజున శివుడిని భక్తితో పూజించడం వల్ల ఆయన అనుగ్రహం పొందవచ్చు. శివలింగానికి స్వచ్ఛమైన పాలతో అభిషేకం చేయడం ఎంతో పుణ్యప్రదమని భక్తులు విశ్వసిస్తారు. అయితే రాగి చెంబులో పాలు పోసి అభిషేకం చేయకూడదు. వేరే లోహపు పాత్రలో అంటే వెండి లేదా మట్టి పాత్రలో పాలు పోసి శివలింగానికి సమర్పించవచ్చు.

## వందశాతం పంచాయితీ పన్నుల వసూలు లక్ష్యం

- స్పెషల్ టీమ్స్‌తో ఇంటి పన్నులకు యత్నం




**కామారెడ్డి,ఫిబ్రవరి20:** కామారెడ్డి జిల్లాలో 100 శాతం ఇంటి పన్నుల వసూళ్లపై యంత్రాంగం దృష్టి సారించింది. నిధులు లేక పంచాయితీలు నీరసించడంతో పాటు, అభివృద్ధి ఆగిపోయింది. జిల్లాలో కచ్చితంగా వందశాతం ఇంటి పన్నులు , ఇతర పన్నులను వసూళ్లు చేస్తాం అని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్‌రావు అన్నారు. ఇప్పటికే 74 శాతం దాటింది. మిగతా 26 శాతాన్ని మార్చి చివరి వరకు పూర్తి చేస్తామన్నారు. మార్చి మొదటి వారం వరకు పన్నుల వసూళ్లపై సమీక్షించి ఎక్కువగా బకాయిలు ఉన్న పంచాయతీల్లో స్పెషల్ టీమ్స్‌ద్వారా పూర్తి స్థాయిలో కలెక్షన్ చేయిస్తామని అన్నారు. పన్నులు పూర్తి స్థాయిలో కలెక్షన్‌అయితే గ్రామాల్లో పనులు చేపట్టానికి వీలుంటుందని వివరించారు.ఇంటి పన్నులు ద్యూ ఉంటే వారి చేత కట్టిస్తున్నారు. ఈ ఏడాది మార్చి 31కి ఆర్థిక సంవత్సరం ముగింపు ఉన్న దృష్ట్యా అప్పటి లోగా100 శాతం ఇంటి పన్నులు వసూళ్లు చేయటం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఎక్కువగా ఇంటి పన్నులు చెల్లించని గ్రామాలు, మండలాలను గుర్తించి అవసరమైతే స్పెషల్? టీమ్స్? ఏర్పాటు చేయనున్నారు. మార్చి 2వ వారం వరకు అధిక మొత్తంలో కలెక్షన్లు ఉన్న చోట మండల పరిధిలోని పంచాయతీ సెక్రెటరీలు, ఎంపీవోలు టీమ్‌గా వెళ్లి కలెక్షన్ చేస్తారు. పన్నులు చెల్లించటం ద్వారానే గ్రామాల్లో వీధి దీపాలు (స్ట్రీట్? లైట్లు) శానిటేషన్‌ను సక్రమంగా చేపట్టడానికి వీలుంటుందని ప్రజలకు తెలియజేస్తూ పూర్తిస్థాయిలో పన్నులు చేయటానికి కార్యాచరణ రెడీ చేస్తున్నారు. జిల్లాలో 535 గ్రామ పంచాయతీల్లో 2024-25 ఆర్థిక ఏడాదిలో ఇంటి పన్నులు చెల్లించాల్సింది రూ. 7.97 కోట్లు కాగా.. ఇప్పటి వరకు రూ. 6. 17 లక్షలు మాత్రమే వసూల్ అయ్యాయి. నాన్ ట్యాక్స్‌ల కింద రూ. 2.71 కోట్లకు రూ. 2 కోట్లు వచ్చాయి. ఇంటి పన్నులు, ఇతర ట్యాక్స్‌లు కలిపి ఇప్పటి వరకు మొత్తం రూ. 8 .19 కోట్లు కలెక్ట్ అయ్యాయి. ఆర్థిక ఏడాది మరో 45 రోజులే మిగిలి ఉండటంతో మిగతా ట్యాక్స్ వసూలుకు చర్యలు తీసుకుంటున్నారు. అవసరమైతే స్పెషల్‌టీమ్స్‌ఏర్పాటు చేసి 100 శాతం పన్నులు వసూళ్లు చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. గ్రామాల్లో వీధి దీపాల నిర్వహణ, శానిటేషన్ కార్మికుల జీతాలు, ఇతర స్టాఫ్? జీతాలు, బ్లీచింగ్, ఆఫీసు నిర్వహణ, బోర్ మోటార్ల నిర్వహణ ఇంటి పన్నులపై ఆధారపడి ఉంటాయి. ఇంటి పన్నులు, నీటి కుళాయి బిల్లులు, నాన్ ట్యాక్స్‌ల లాంటి పన్నుల ద్వారానే పంచాయతీకి ఆదాయం వస్తుంటుంది. ఈ పన్నులు పూర్తి స్థాయిలో కలెక్షన్ అయితేనే స్థానికంగా ఇబ్బందులు లేకుండా పాలన అందించటానికి వీలుంటుంది. పంచాయతీల్లో వసూళ్లు అయ్యే వివిధ రకాల పన్నులపై ఎప్పటికప్పుడు సంబంధిత బ్యాంక్ అకౌంట్లలో జమ చేసి ట్రెజరీ ద్వారా ఖర్చు చేస్తున్నారు. గతంలో ఏండ్ల తరబడి ఇంటి పన్నులు బకాయిలు ఉండేవి. కానీ పంచాయతీలకు సెక్రటరీల నియామకం తర్వాత అన్ని పంచాయతీల్లో 100 శాతం పన్నులు వసూలు చేయాలని జిల్లా అధికారులు లక్ష్యంగా పెట్టారు. ప్రతినెలా మండలాల వారీగా పన్నుల వసూళ్లపై రివ్యూ చేస్తున్నారు. వివిధ ధ్రువీకరణ పత్రాలు పంచాయతీ నుంచి జారీ చేసేటప్పుడు సంబంధిత ఇంటి యజమాని పన్నులు పెండింగ్ లో లేకుండా చూస్తున్నారు.

## పత్తి రైతులను నిండా ముంచిన అధికారులు



- టిఆర్ఎస్ పత్రాలతో బురిడీ కొట్టించిన సెక్రటరీలు
- ఏడుగురి సస్పెన్షన్‌తో బయటపడ్డ వైనం
- వ్యవహారంపై లోతుగా దర్యాప్తు చేస్తున్న అధికారులు

**హైదరాబాద్,ఫిబ్రవరి20:** పంట ఏదైనా రైతులు చిత్తవుతున్నారు. పంటలు దండిగి పండించినా గిట్టుబాటు ధరలు లేకపోవడం, మోసపోవడం ఏటా షరామామూలుగా మారింది. ప్రధానంగా మార్కెట్ కమిటీలు, ఉత్సవ విగ్రహాల్లా మారాయి. రైతుల ప్రయోజనాలను కాపాడాల్సిన మార్కెటింగ్ అధికారులు, దళారులతో కుమ్మక్కవుతున్నారు. లేని రైతుల పేరుతో టెంపరరీ రిజిస్ట్రేషన్ పత్రాలు సృష్టించి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) అధికారులనే బురిడీ కొట్టిస్తున్నారు. రైతుల వద్ద తక్కువ ధరకు పత్తిని కొని ఎక్కువ రేటుకు అమ్ముకొని కోట్లు వెనకేసుకున్నారు. ఈ క్రమంలో మార్కెట్ కమిటీ సెక్రటరీలకు భారీ మొత్తంలో ముట్టజెప్పారు. కొందరు సీసీఐ అధికారులు, రైతుసంఘాల నుంచి ఫిర్యాదులు రావడంతో ఉన్నతాధికారులు ఎంక్వైరీ చేయగా, అక్రమాలు బయటపడ్డాయి. దీంతో ఏడుగురు మార్కెట్ సెక్రటరీలను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ కావడం రెండు శాఖల్లో సంచలనం సృష్టించింది.టీఆర్ పత్రాలు చేతిలో ఉండడంతో మార్కెట్ కార్యదర్శులు, దళారులతో కలిసి అక్రమాలకు తెరలేపారు. పత్తి రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొన్న దళారులు పత్తి క్వాలిటీ లేదని, గింజ పొడవు లేదని, మాయిశ్చర్ రావడం లేదని రకరకాల సాకులు చెప్పి క్వింటాల్ రూ.5 వేలు, ఆలోపే కొని సీసీఐకి రూ.7,121 చొప్పున అమ్ముకున్నారు. ఈక్రమంలో ఒక్కో క్వింటాల్‌కు రూ.2 వేల చొప్పున కోట్లు వెనకేసుకొని.. మార్కెట్ కార్యదర్శులకు కమిషన్ కింద లక్షల్లో ముట్టజెప్పారు. టీఆర్ పత్రాలపై పదే పదే అవే పట్టాదారు పాస్‌బుక్ నంబర్లు వేస్తే దొరికి పోయే ప్రమాదం ఉండడంతో ఏజెన్సీలోని పోడు, పట్టాబుక్‌లు లేని ఇతర భూముల్లో పత్తి పండించినట్టు చూపిస్తూ.. దందా కొనసాగించారు. ముఖ్యంగా ఏజెన్సీ భూములు ఎక్కువగా ఉన్న ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్కెట్ల పరిధిలో ఈ తరహా అక్రమాలు ఎక్కువగా జరిగినట్టు మార్కెటింగ్?శాఖ అధికారులు గుర్తించారు. రైతులు సీసీఐ ఏర్పాటుచేసిన కేంద్రాల్లో పత్తిని విక్రయించాలం టే ముందుగా ఆయా మండలాల్లోని వ్యవసాయ అధికారుల వద్ద తమ పేర్లను నమోదు చేసుకోవాలి. ఇందుకు పట్టా పాస్‌బుక్, ఆధార్ కార్డు వెంట తీసుకెళ్లి.. తాను ఈ సీజన్‌లో ఎన్ని ఎకరాల్లో పత్తి సాగుచేస్తున్నది, ఎంత దిగుబడి వస్తున్నది వివరించాలి. దీనిని ధ్రువీకరించుకున్నాక సంబంధిత ఏఈవో రిజిస్ట్రేషన్ చేసుకుంటారు. అనంతరం సీసీఐ కేంద్రాల్లో పత్తిని అమ్ముకునే ముందు సంబంధిత ఏఈవో దగ్గరికి వెళ్తే రిజిస్ట్రేషన్? పత్రాలను ఇస్తారు. వాటిని మార్కెట్‌కు తెస్తేనే సీసీఐ అధికారులు కొనుగోలు చేస్తారు. కానీ ఈ విషయం తెలియని రైతులు నేరుగా సీసీఐ కేంద్రాలకు పత్తిని తీసుకొస్తున్నారు. ఇలాంటి వారు వేల మంది ఉండడంతో వీరికి టెంపరరీ రిజిస్ట్రేషన్( పత్రాలు జారీ చేసే అధికారాన్ని మార్కెట్ సెక్రటరీలకు మార్కెటింగ్‌శాఖ అప్పగించింది. ఇది దళారులకు వరంగా మారింది. టీఆర్ అక్రమాలపై సీసీఐ అధికారులతోపాటు కొందరు రైతు సంఘాల నేతలు ఫిర్యాదు చేయడంతో మార్కెటింగ్‌శాఖ ఉన్నతాధికారులు ఇటీవల ఆదిలాబాద్, చెన్నూర్, పెద్దపల్లి, వరంగల్, జనగామ, భద్రాచలం, సిద్దిపేట జిల్లాల్లో విచారణ చేశారు. ఆయా చోట్ల సీసీఐ కొనుగోళ్ల కోసం జారీ చేసిన టెంపరరీ రిజిస్ట్రేషన్‌లో తేడాలను గుర్తించి నివేదిక పంపించారు. దీంతో ఆయా జిల్లాల్లో సెక్రటీరీలపై వేటు పడింది. ఆఫీసర్ల పాత్రపైనా ఆ శాఖ ఉన్నతాధికారులకు లేఖ రాసినట్టు తెలిసింది. మార్కెటింగ్‌శాఖ అధికారులు ఇచ్చిన ఆధారాలతో ఆయా చోట్ల పలువురు ఏఈవోలపైనా వేటు పడవచ్చనే చర్చ జరుగుతున్నది.



# అప్పటికీ ఇప్పటికీ ఆట గురించి తపిస్తూనే ఉన్నాను

**● కెరీర్, భవిష్యత్తు గురించి ధోనీ ఆసక్తికర వ్యాఖ్యలు**

అంతర్జాతీయ, భారత క్రికెట్?లో విజయవంతమైన కెప్టెన్లు చాలా మంది ఉన్నారు. కానీ అందరికంటే సక్సెస్?ఫుల్ కెప్టెన్ అంటే అందరికీ ముందుగా గుర్తొచ్చేది ఎంఎస్ ధోనీ. ఆఖరి ఓవర్లలో ఫినిషింగ్ నాక్?లు ఆడటమే కాదు, కెప్టెన్?గా జట్టుకు విజయాలను అందించడంలోనూ ఈయన దిట్టే. తన కెప్టెన్సీలోనే టీమ్?ఇండియా మూడు ఐసీసీ టైటిళ్లను గెలుచుకుంది. 2007లో టీ20 ప్రపంచకప్, 2011లో వన్డే ప్రపంచకప్, 2013లో ఛాంపియన్స్ ట్రోఫీని మిస్టర్ కూల్ సారథ్యంలోనే భారత్ ముద్దాడింది.ఆరేళ్ల క్రితం ధోనీ అంతర్జాతీయ క్రికెట్?కు వీడ్కోలు పలికాడు. ప్రస్తుతం ఐపీఎల్?లో చెన్నై తరఫున ఆడుతున్నాడు. తాజాగా ఒక యాప్ లాంచ్ కార్యక్రమంలో పాల్గొన్న ధోనీ తన కెరీర్, భవిష్యత్తు గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఆట నుంచి దూరమై ఆరేళ్లు గడిచినప్పటికీ, తాను ఇంకా ఆటను ఆస్వాదిస్తున్నానని తెలిపాడు. స్కూల్ రోజుల్లో ఎలాగైతే ఆటను ఎంజాయ్ చేశానో, ప్రస్తుతం కూడా అలాగే గేమ్?ను ఆస్వాదిస్తున్నట్లు పేర్కొన్నాడు. "నా చిన్నప్పుడు మధ్యాహ్నం 4గంటలకు స్పోర్ట్స్ బ్రేక్ ఉండేది. అప్పుడు మేము క్రికెట్ ఆడటానికి వెళ్లేవాళ్లం. కానీ వాతావరణం అనుకూలించకపోతే ఫుట్ బాల్ ఆడేవాళ్లం. చిన్నప్పుడు ఆట కోసం ఎంత తపించేవాడినో, ఇప్పుడు కూడా అంతే ఇంటెన్సిటీ ఉంది. " అని ఎంఎస్ ధోనీ వ్యాఖ్యానించాడు. దేశం తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్నప్పుడు యంగ్ ప్లేయర్స్ ఫోకస్ సరిగ్గా ఉండాలని టీమ్ ఇండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ అభిప్రాయపడ్డారు. తమ ప్రాధాన్యత ఏదో గుర్తించాలని యంగ్ ప్లేయర్స్ కు సూచించాడు. "నేను క్రికెట్ పై పూర్తిగా ఫోకస్ పెట్టాను. నాకు మరేదీ ముఖ్యం కాదు. ఒక ఆటగాడిగా నాకు భారత జట్టు తరఫున మంచి ప్రదర్శన ఇవ్వాలనే ఉండేది. ఎందుకంటే దేశం తరఫున ఆడే అవకాశం అందరికీ రాదు. దేశం తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్నప్పుడు, ఎంతో ఒత్తిడి ఉంటుంది. ప్రతి మ్యాచ్ లోనూ నానుంచి బెస్ట్ ఇచ్చేందుకు ప్రయత్నించాను." అని ధోనీ తెలిపాడు.



# భారత్‌తో మ్యాచ్‌కు ఫకర్ జమాన్ దూరం!?

**● 23న జరగనున్న భారత్?, పాకిస్థాన్ మ్యాచ్?**

ఛాంపియన్స్? ట్రోఫీని ఓటమితో ప్రారంభించిన ఆతిథ్య పాకిస్థాన్?కు ఎదురుదెబ్బ తగిలింది. ఆ జట్టు స్టార్ బ్యాటర్ గాయంతో రెండో మ్యాచ్?కు దూరమయ్యాడు. న్యూజిలాండ్?తో మ్యాచ్?లో ఫీల్డింగ్ చేస్తుండగా ఫకర్ జమాన్ గాయపడ్డాడు. దీంతో అతడు ఫిబ్రవరి 23న భారత్?తో జరగనున్న మ్యాచ్?కు దూరమయ్యాడు. అతడి స్థానంలో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఇమామ్ ఉల్ హక్ పేరును ప్రకటించింది. అయితే ఫకర్ జమాన్ తదుపరి ఒక్క మ్యాచ్?కేనా లేదా టోర్నీ మొత్తానికి దూరం కానున్నాడా అన్న దానిపై క్లారిటీ లేదు. అతడి తదుపరి మెడికల్ రిపోర్టులు వచ్చిన తర్వాతే దీనిపై స్పష్టత వచ్చే ఛాన్స్ ఉంది. బుధవారం మ్యాచ్?లో కివీస్ బ్యాటర్ బాదిన బౌండరీని ఆపెందుకు 30యార్డ్ సర్కిల్?లో ఫీల్డింగ్? చేస్తున్న ఫకర్ జమాన్ తీవ్రంగా ప్రయత్నించాడు. బంతి బౌండరీ లైన్ దాటకుండా ఆపగలిగాడు. ఈ క్రమంలోనే గాయపడ్డాడు. దీంతో ఫీల్డ్?లోకి వచ్చిన మెడికల్ టీమ్ జమాన్?కు చికిత్స అందించింది. నొప్పి ఎక్కువగా ఉండడం వల్ల జమాన్ మైదానం వీడాడు. ఇక ఛేజింగ్?లో ఓపెనింగ్?కు దిగాల్సిన జమాన్, నాలుగో స్థానంలో బ్యాటింగ్?కు వచ్చాడు. క్రీజులో ఉన్నంతసేపు అసౌకర్యంగానే కనిపించాడు. 41 బంతులు ఆడిన జమాన్ కేవలం 24 పరుగులే చేయగలిగాడు.ఇక మ్యాచ్ విషయానికొస్తే, స్వదేశంలో జరుగుతున్న ప్రతిష్ఠాత్మక టోర్నీని పాక్ ఓటమితో ప్రారంభించింది. బుధవారం కివీస్?తో జరిగిన మ్యాచ్?లో 60 పరుగుల తేడాతో ఓడింది. 321 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో పాక్ 47.2 ఓవర్లలో 260 స్కోర్?కు ఆలౌట్ అయ్యింది. కుష్?దీల్ షా (69 పరుగులు, 49 బంతుల్లో), బాబార్ అజామ్ (64 పరుగులు, 90 బంతుల్లో) హాఫ్ సెంచరీలు సాధించగా, సల్మాన్ అఘ (42 పరుగులు) ఆకట్టుకున్నాడు. కివీస్ బౌలర్లలో శాంట్నర్, ఓ రూర్కీ చెరో 3, హెన్రీ 2, బ్రెస్?వెల్, స్మిత్ తలో 1 దక్కించుకున్నారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన కివీస్ 320-5 పరుగుల చేసింది.

# గుండెపోటుతో సాత్విక్ సాయిరాజ్ తండ్రి హఠాన్మరణం

ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు అర్జున అవార్డు గ్రహీత రంకిరెడ్డి సాత్విక్ సాయిరాజ్ తండ్రి రంకిరెడ్డి కాశీవిశ్వనాథ్ గురువారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురానికి చెందిన కాశీవిశ్వనాథ్ వృత్తిరీత్యా ఉపాధ్యాయుడు. ఆయన ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పీడీగా, ప్రధానోపాధ్యాయునిగా పని చేసి రిటైర్ అయ్యారు. ప్రస్తుతం అమలాపురం ఆఫీసర్స్ క్లబ్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ కన్వీనర్‌గా ఉన్నారు. కాశీ విశ్వనాథ్ భార్య రంగనాయకి కూడా ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్నారు. తన కలను తన కుమారుని ద్వారా సాకారే చేసుకున్నారు కాశీ విశ్వనాథ్. ఈ క్రమంలో చాలా సమస్యలు ఎదుర్కొన్నారు. అయినా సరే దృఢ నిశ్చయంతో సాత్విక్ సాయిరాజ్‌ను బ్యాడ్మింటన్ క్రీడవైపు విజయవంతంగా నడిపించారు. సాత్విక్ సాయిరాజ్‌లో తండ్రి పాత్ర అనిర్వచనీయం. కాశీవిశ్వనాథ్‌కు ఇద్దరు కుమారులు ఉండగా పెద్దకుమారుడు అమెరికాలో ఉంటున్నారు. రెండో కుమారుడు సాత్విక్‌సాయిరాజ్ బ్యాడింటన్ క్రీడాకారుడు. తమ కుమారుడు అంతర్జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ ప్లెయర్ అయినప్పటికీ ఏమాత్రం గర్వం లేకుండా అందరితో సరదాగా గడిపే స్వభావం కాశీ విశ్వనాథ్‌ది. కోనసీమ ప్రాంతంలో ఎక్కడ ఎలాంటి క్రీడా పోటీలు నిర్వహించినా ఆయనే స్వచ్ఛందంగా పోటీల నిర్వహణలో కీలక భాగస్వామి అయ్యేవారు. ఆయన గురించి సహచర పీఈటీలు, క్రీడాభిమానులు చాలా గొప్పగా చెబుతారు. కాశీవిశ్వనాథ్ హఠాన్మరణంతో అమలాపురంలో తీవ్ర విషాదం నెలకొంది. సాత్విక్ సాయిరాజ్ ప్రస్తుతం పుల్లెల గోపీచంద్ అకాడమీలో ప్రాక్టీస్‌లో ఉన్నారు. తండ్రి హఠాన్మరణంతో హుటాహుటిన అమలాపురం వచ్చారని సన్నిహితులు తెలిపారు. సాత్విక్ సాయిరాజ్ తండ్రి మృతి వార్త తెలిసిన వెంటనే కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్, ఎస్పీ కృష్ణారావు, అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, ఎంపీ గంటి





# అక్సర్ హ్యాట్రిక్ ఛాన్స్‌ను నేలపాలు చేసిన రోహిత్

దుబాయ్‌లోని దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరుగుతున్న మ్యాచ్‌లో ఆసక్తికరమైన ఘటన జరిగింది. భారత్, బంగ్లాదేశ్ మ్యాచ్‌లో అక్షర్ పటేల్ హ్యాట్రిక్ వికెట్ ఛాన్స్ కోల్పోయాడు. సునాయాసమైన క్యాచ్‌ను రోహిత్ విడిచిపెట్టడంతో హ్యాట్రిక్ ఛాన్స్ మిస్ అయిపోయింది. క్యాచ్ నేలపాలు చేసిన కెప్టెన్ రోహిత్ శర్మ నేలపై బలంగా కొడుతూ తన ఆగ్రహాన్ని చూపించాడు. ఫస్ట్ స్లిప్‌లో ఉన్న రోహిత్ ఈజీ క్యాచ్‌ను వదిలేశారు. తర్వాత నిరాశతో మూడు లేదా నాలుగు సార్లు నేలను కొడుతూ కనిపించాడు. ముఖ్యంగా ఈ క్యాచ్‌ను పట్టి ఉంటే ఛాంపియన్స్ ట్రోఫీ చరిత్రలో హ్యాట్రిక్ సాధించిన తొలి భారతీయుడిగా అక్షర్ పటేల్ నిలిచేవాడు. కానీ రోహిత్ ఆ ఛాన్స్ మిస్ చేశాడు. తొమ్మిదవ ఓవర్‌లో అక్షర్ వరుస బంతుల్లో తంజిద్ హసన్, ముష్ఫికర్ రహీమ్‌ను అవుట్ చేశాడు. ఆ తర్వాత వచ్చిన జాకిర్ అలీని అవుట్ చేసేందుకు అక్షర్ ఫ్లైట్ డెలివరీ వేశాడు. అనుకున్నట్టుగానే ఆ బాల్ అలీ బ్యాట్ అవుట్‌సైడ్ ఎడ్జ్ తాకి నేరుగా రోహిత్ శర్మ చేతుల్లోకి వెళ్లింది. కానీ ఆ క్యాచ్ పట్టడంతో రోహిత్ విఫలమయ్యాడు. భారత కెప్టెన్ రోహిత్ తీవ్ర నిరాశతో తన చేతిని నేలపై బలంగా కొడుతూ బాధపడ్డాడు. తర్వాత అక్షర్ పటేల్‌కు క్షమాపణ చెప్పాడు. మరోవైపు ఈ మ్యాచ్‌లో కొందరు ఫీల్డింగ్ అదరగొడుతుంటే మరికొందరు క్యాచ్‌లు పట్టకపోవడంపై కూడా నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భారత్ బౌలర్ల ఆరంభం బాగుందని కానీ ఫీల్డర్ల తప్పులతో బంగ్లాదేశ్ స్కోరు వంద దాటిందని అంటున్నారు. పవర్‌ప్లేలో బంగ్లాదేశ్ కీలకమైన ఐదు వికెట్లు కోల్పోయింది. కానీ జాకర్ అలీ, తోహిద్ హ్రిడోయ్ ఆ జట్టును కష్టాల నుంచి బయటపడేశారు. ఇద్దరు చెరో అర్ధ సెంచరీలు నమోదు చేసుకున్నారు. జాకర్ అలీ, తోహిద్ హ్రిడోయ్‌తో ఆడించింది భారత్ ఫీల్డర్లేనని నెటిజన్లు విమర్శిస్తున్నారు. టీమిండియా ఫీల్డింగ్ చాలా సాధారణంగా ఉందని అంటున్నారు. అక్షర్ పటేల్ బౌలింగ్‌లో స్లిప్‌లో ఉన్న కెప్టెన్ రోహిత్ శర్మ ఒక క్యాచ్‌ను జారవిడిచాడు. తర్వాత హార్దిక్ పాండ్యా కూడా మిడ్-ఆఫ్‌లో ఒక క్యాచ్ డ్రాప్ చేశాడు. తద్వారా జాకర్ అలీ, తోహిద్ హ్రిడోయ్‌కు లైఫ్ ఇచ్చి వారితో భారీ స్కోరు చేయించారని మండిపడుతున్నారు. కెఎల్ రాహుల్ స్టంపింగ్ చాలా ఆలస్యంగా చేస్తున్నాడని ఆరోపిస్తున్నారు. దీని కారణంగానే రవీంద్ర జడేజా బౌలింగ్‌లో జాకర్ అలీ లైఫ్‌లైన్ అందుకున్నాడు.

# చరిత్ర సృష్టించిన మహమ్మద్ షమీ..

**- జహీర్ ఖాన్ రికార్డ్ బద్దలు!**



టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ షమీ చరిత్ర సృష్టించాడు. ఐసీసీ పరిమిత ఓవర్ల టోర్నీల్లో అత్యధిక వికెట్లు తీసిన తొలి బౌలర్‌గా నిలిచాడు. అంతేకాకుండా వన్డేల్లో అత్యంత వేగంగా 200 వికెట్ల మైలురాయి అందుకున్న రెండో బౌలర్‌గా నిలిచాడు. బంతులపరంగా ఈ ఫీట్ సాధించిన తొలి బౌలర్‌గా చరిత్రకెక్కాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భాగంగా బంగ్లాదేశ్‌తో దుబాయ్ వేదికగా గురువారం జరిగిన మ్యాచ్‌లో ఈ ఫీట్ సాధించాడు. ఈ మ్యాచ్‌లో జాకెర్ అలీని క్యాచ్ ఔట్ చేయడం ద్వారా మహమ్మద్ షమీ 200 వికెట్ల మైలురాయిని అందుకున్నాడు. 104 వన్డేల్లో మహమ్మద్ షమీ 200 వికెట్లను తీయగా.. మిచెల్ స్టార్క్ 102 మ్యాచ్‌ల్లో ఈ ఫీట్ సాధించి ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాడు. ట్రెంట్ బౌల్ట్(107 మ్యాచ్‌లు), బ్రెట్‌లీ (112), అలన్ డోనాల్డ్(117) తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నారు. బంతుల పరంగా మాత్రం మహమ్మద్ షమీనే అత్యంత వేగంగా ఈ ఫీట్ సాధించాడు.అతను 5126 బంతులు వేసి 200 వికెట్లు తీయగా.. మిచెల్ స్టార్క్ 5240 బాల్స్‌లో ఈ ఫీట్ సాధించాడు. సక్లెయిన్ ముష్తాక్(5451), బ్రెట్ లీ(5640), ట్రెంట్ బౌల్ట్(5783), వకార్ యూనిస్(5883) తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నారు. 18 వన్డే ప్రపంచకప్ మ్యాచ్‌ల్లో 55 వికెట్లు తీసిన షమీ.. 14 టీ20 ప్రపంచకప్ మ్యాచ్‌ల్లో 14 వికెట్లు పడగొట్టాడు. తొలిసారి ఛాంపియన్స్ ట్రోఫీ ఆడుతున్న షమీ 3 వికెట్లు తీసి మొత్తం 33 మ్యాచ్‌ల్లోనే ఈ ఘనతను అందుకున్నాడు. జహీర్ ఖాన్ 44 ఐసీసీ టోర్నీ మ్యాచ్‌ల్లో 71 వికెట్లు తీసాడు. జస్ప్రీత్ బుమ్రా(68 వికెట్లు), రవీంద్ర జడేజా(65), రవిచంద్రన్ అశ్విన్(59) తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నారు.

# భారత జట్టు కొత్త కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్ అవుతాడు

**● మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్ప**

గత కొద్ది కాలంగా టీమిండియా కెప్టెన్సీపై చర్చలు ఊపందుకున్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత రోహిత్ శర్మ సారథ్య బాధ్యతల నుంచి తప్పుకుంటాడని, కొత్త కెప్టెన్ వేట మొదలైందంటూ వార్తలు జోరుగా ప్రచారం సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో కొత్త కెప్టెన్ గా శుభ్ మన్ గిల్, జస్ప్రీత్ బుమ్రా పేర్లు కూడా గట్టిగానే వినిపిస్తున్నాయి. అయితే తాజాగా మరో పేరు తెరపైకి వచ్చింది. భారత జట్టు కొత్త కెప్టెన్ అతడేనంటూ మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్ప తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. ఇంకా విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ భవితవ్యం గురించి కూడా మాట్లాడాడు. ఏం అన్నాడంటే?మాజీ క్రికెటర్ రాబిన్ ఉతప్ప తరచుగా వివాదస్పద వ్యాఖ్యలు చేస్తూ వార్తల్లో నిలుస్తుంటాడన్న సంగతి తెలిసిందే. భారత క్రికెట్ గురించి మాట్లాడుతూ తన అభిప్రాయాల్ని వ్యక్తం చేస్తుంటాడు. అయితే తాజాగా.. గత కొంత కాలంగా చర్చ జరుగుతోన్న టీమిండియా కొత్త కెప్టెన్సీ గురించి మాట్లాడాడు. భారత జట్టు కొత్త కెప్టెన్ గా శ్రేయస్ అయ్యర్ అవుతాడని అన్నాడు. "నాకు తెలిసి శ్రేయస్ అయ్యరే టీమిండియా నెక్స్ట్ కెప్టెన్" అని అన్నాడు.నాకు తెలిసి ఇదే కోహ్లీ, రోహిత్ కు లాస్ట్ టోర్నమెంట్ అని అనుకుంటున్నాను. ఒకవేళ ఇదే చివరిది కాకుండా పోవచ్చు. కానీ కోహ్లీ, రోహిత్ కలిసి ఆడేది మాత్రం ఇదే చివరిది అవుతుందని అనుకుంటున్నాను. కాబట్టి జట్టులోని ప్రతిఒక్కరూ దీన్ని పరిగణలోకి తీసుకుని ఆడాలని భావిస్తున్నాను. ఇక విరాట్ కోహ్లీ ఈ ఏడాది భారీగా పరుగులు చేస్తాడని ఆశిస్తున్నాను. ఇక్కడ నుంచే (ఛాంపియన్స్ ట్రోఫీ) ఆ పనిని ప్రారంభిస్తాడని నేను అనుకుంటున్నాను. విరాట్ చాలా త్వరగా ఫామ్ ను అందుకుంటాడు." అని చెప్పుకొచ్చాడు.



శుక్రవారం,
21 ఫిబ్రవరి 2025
తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# మూడు రోజులు ఎవరితోనూ నో కంటాక్ట్ : సమంత



సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే సమంత.. తనకు సంబంధించిన ప్రతి విషయాన్ని ఇన్‌స్టా వేదికగా అభిమానులతో పంచుకుంటుంటారు. తాజాగా సామ్ పెట్టిన పోస్ట్ వైరల్‌గా మారింది. సోషల్ మీడియా రాజ్యమేలుతున్న రోజుల్లో, ప్రతి ఐదు నిమిషాల్లో రెండు నిమిషాలు ఫోన్‌కే కేటాయిస్తున్న సమయంలో మూడు రోజులపాటు ఫోన్‌కు దూరంగా ఉన్నట్లు ఆమె చెప్పారు. ఆ అనుభవాన్ని ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశారు. "మూడు రోజులు సైలెంట్‌గా ఉన్నాను. ఫోన్ లేదు. ఎవరితో కమ్యూనికేషన్ లేదు. నాతో నేను మాత్రమే ఉన్నాను. మనతో మనం ఒంటరిగా ఉండడం కష్టమైన విషయాల్లో ఒకటి. అతి భయంకరమైనది. కానీ, ఇలా మౌనంగా ఉండడాన్ని నేను ఇష్టపడతాను. మిలియన్ సార్లు ఇలా ఒంటరిగా గడపమని చెప్పినా ఉంటాను. మీరు కూడా ఇలా ఉండటానికి ప్రయత్నించండి" అంటూ సూచనలిచ్చారు. ఇన్‌స్టా స్టోరీలో షేర్ చేసిన ఈ విషయం నెట్టింట వైరల్ అవుతోంది. జీవితంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్న సమంత ప్రస్తుతం ఆరోగ్యంపై పూర్తి శ్రద్ధ పెట్టినట్లు ఈ పోస్ట్ ద్వారా తెలుస్తోంది. ఇక సమంత సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం ఆమె దృష్టి కథానాయికగా ప్రాధాన్యం ఉన్న చిత్రాలపై ఉంది. మరోవైపు ఓటీటీ వేదికగా భిన్నమైన కథలతో సత్తా చాటుతున్నారు. వరుణ్ ధావన్‌తో ఆమె నటించిన 'సిటడెల్ : హనీ బన్నీ' ప్రేక్షకులను అలరించింది. అయితే గోల్డెన్ గ్లోబ్ అవార్డుకు నామినేట్ కాగా అడుగు దూరంలో అవార్డ్ మిస్ అయింది. తాజాగా ఈ వెబ్‌సిరీస్‌కు ఐకానిక్ గోల్డ్ అవార్డ్ లభించింది. ఉత్తమ వెబ్‌సిరీస్‌గా అవార్డు గెలుచుకుంది. ఈ విషయాన్ని సామ్ ఇన్‌స్టా వేదికగా తెలిపింది. ప్రస్తుతం 'రక్త్‌బ్రహ్మాండ్'తో బిజీగా ఉన్నారు సామ్. ది బ్లడీ కింగ్‌డమ్ అనేది ఉపశీర్షిక. 'తుంబాడ్' ఫేమ్ రాహి అనిల్ బార్వే దర్శకుడు. ఇటీవలే ఈ షూటింగ్‌లో జాయిన్ అయినట్లు సమంత చెప్పారు.. 'మళ్లీ యాక్షన్ మోడ్‌లోకి వచ్చేశా' అంటూ పోస్ట్ పెట్టారు. ఆదిత్యరాయ్ కపూర్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇప్పటి వరకు తెరపైకి రాని కథతో దీన్ని రూపొందిస్తున్నారు.

# అల్లుఅర్జున్‌కు మరో ఘనత

## • ఏకంగా హాలీవుడ్ కవర్ పేజీలో బన్నీ ఫొటో




ఐకాన్‌స్టార్ అల్లు అర్జున 'పుష్ప' చిత్రంతో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. సుకుమార్ దర్శకత్వం మాస్ మసాలా యాక్షన్ ఎంటర్‌టైనర్‌కు హాలీవుడ్‌ను సైతం ఆకర్షించింది. తెలుగు సినిమాకు ఉత్తమ నటుడిగా నేషనల్ అవార్డు తీసుకొచ్చిన బన్నీ ఇప్పుడు మరో ఘనతను తన సొంతం చేసుకున్నారు. ప్రముఖ సినిమా మ్యాగజైన్ 'ది హాలీవుడ్ రిపోర్టర్' ఇప్పుడు 'ది హాలీవుడ్ రిపోర్టర్ ఇండియా' పేరుతో భారత్‌లోనూ అడుగుపెట్టేసింది. ఈ మ్యాగజైన్ తొలి సంచిక అల్లు అర్జున్ ఫొటోతో రానుంది. తాజాగా ఈ కవర్ పేజ్ ఫొటో షూట్‌ను నిర్వహించారు. ఆ బీటీఎస్ ప్రోమో వీడియోను తాజాగా షేర్ చేశారు. అందులో అల్లు అర్జున్ పంచుకున్న కొన్ని విషయాలను చూపించారు. 'సినిమాకు హద్దులు లేవని నిరూపించిన స్టార్ అల్లు అర్జున్: ది రూల్" పేరుతో ది హాలీవుడ్ రిపోర్టర్ ఇండియాలో ఇంటర్వ్యూ రానుంది. ఇందులో అల్లు అర్జున్ ఇప్పటివరకు సాధించిన విజయాలను వివరించనున్నారు. 'పుష్ప 2' విజయంపై ఆసక్తికర వివరాలు పంచుకున్నట్లు తెలుస్తోంది. అల్లు అర్జున్ చెప్పిన కొన్ని విషయాలు.."ఇండియన్ బాక్సాఫీస్ వద్ద నటుడిగా గుర్తింపు తెచ్చుకున్నాను. నా జీవితంలో లభించిన అతిపెద్ద అవకాశం ఇదే అని భావిస్తున్నా. బలం, ఆత్మవిశ్వాసం అనేవి మనసులో ఉంటాయి. వాటిని ఎవరూ తీసేయలేరు. ప్రతి మనిషికి కొన్ని లక్షణాలు పుట్టుకతో వస్తాయి. ఇది అలాంటిదే. విజయం తర్వాత కూడా వినయంగా ఉండటం చాలా ముఖ్యం. జీవితంలో సక్సెస్ అయిన తర్వాత కూడా ఎలాంటి గర్వం లేని చాలా మందిని నేను చూశా. అది వారి వ్యక్తిత్వం మీద ఆధారపడి ఉంటుంది. ఇకపోతే నేను 100 శాతం సామాన్యుడిని. సినిమా చూస్తున్నప్పుడు కూడా ఇదే భావనతో ఉంటాను. అలాగే విరామ సమయంలో కేవలం విశ్రాంతి మాత్రమే తీసుకుంటాను. ఏమీ చేయకుండా ఉండటమే నాకిష్టం. కనీసం పుస్తకం కూడా చదవను" అని ఆ ఇంటర్వ్యూలో అల్లు అర్జున్ వివరించారు. ఈ ఇంటర్వ్యూలో బన్నీ ఇంకేం చెప్పుకొచ్చాడా అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# ఛావాను రిజెక్టు చేసిన మహేష్‌బాబు



బాలీవుడ్ నటుడు విక్కీ కౌశల్ ప్రధాన పాత్రలో వచ్చిన తాజా చిత్రం ఛావా. రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటించగా.. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించాడు. ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్ టాక్‌తో దూసుకెళు తుంది. ఇప్పటికే రూ.150 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టిన ఈ చిత్రం రూ.200 కోట్ల దిశగా దూసుకెళుతుంది. అయితే ఈ సినిమా కథ మొదట సూపర్ స్టార్ మహేశ్ బాబు దగ్గరికి వచ్చినట్లు తెలుస్తుంది. ఈ మూవీ దర్శకుడు లక్ష్మణ్ ఉటేకర్ శంభాజీ పాత్ర కోసం మొదట మహేశ్ బాబు సంప్రదించినట్లు తెలుస్తుంది. అయితే ఈ ప్రాజెక్ట్ నచ్చని మహేశ్ రిజెక్ట్ చేశాడు. దీంతో చాలా రోజుల తర్వాత మళ్లీ ఇదే కథతో విక్కీ కౌశల్ దగ్గరికి వెళ్లగా విక్కీ ఒకే చెప్పినట్లు తెలుస్తుంది. అయితే మహేశ్‌కి ఇలా సూపర్ హిట్ అయిన సినిమాలు రిజెక్ట్ చేయడం కొత్తేమి కాదు. ఇంతకుముందు కూడా మురుగదాస్ దర్శకత్వంలో వచ్చిన గజిని సినిమాను, అల్లు అర్జున్ నటించిన పుష్ప సినిమాను రానా నటించిన లీడర్, రణబీర్ కపూర్ హీరోగా వచ్చిన యానిమల్, ప్రభాస్ వర్షం, రవితేజ ఇడియట్, విజయ్ దళపతి నన్బన్, నాగ చైతన్య ఏ మాయ చేసావే, పూరీ జనగణమన (ప్రాజెక్ట్ స్టార్ట్ కాలేదు) తదితర సినిమాలను మహేశ్ రిజెక్ట్ చేశాడు.

# ఆసక్తిరేపుతున్న ఓదెల-2



టాలీవుడ్ మిల్కీ బ్యూటీ తమన్నా ప్రధాన పాత్రలో నటిస్తోన్న చిత్రం ఓదెల 2. సంపత్ నంది ప్రొడక్షన్ హౌజ్ నుంచి వస్తోన్న ఈ చిత్రానికి అశోక్ తేజ దర్శకత్వం వహిస్తున్నాడు. ఓం నమ: శివాయ.. అంటూ తమన్నా శివశక్తి లుక్ ఇప్పటికే నెట్టింట పోస్టర్లు వైరల్ అవుతున్నాయని తెలిసిందే. ఈ చిత్రంలో తమన్నా మహదేవ్‌కు పరమభక్తురాలిగా, ఓదెల సద్గుణ రక్షకురాలిగా కనిపించనుంది. చాలా రోజుల తర్వాత ఈ చిత్రానికి సంబంధించిన ఆసక్తికర అప్‌డేట్‌ను షేర్ చేశారు మేకర్స్. ఈ సినిమా ఖాతాలో అరుదైన ఫీట్ చేరనుంది. ఓదెల 2 టీజర్‌ను ప్రయాగ్‌రాజ్‌లోని మహాకుంభ్ మేళాలో ఫిబ్రవరి 22న లాంచ్ చేయనున్నారు. ప్రఖ్యాత పుణ్యక్షేత్రంలో టీజర్ లాంచ్ చేసుకోబోతున్న తొలి ఇండియన్ సినిమాగా చరిత్రలో నిలిచిపోనుంది. ఈ లాంచ్ ఈవెంట్‌కు చిత్రయూనిట్, మేకర్స్ హాజరుకానున్నారు. మొత్తానికి దేశమంతా మహాకుంభ్ మేళావైపు చూస్తున్న నేపథ్యంలో అక్కడే టీజర్ లాంచ్ సినిమాపై అందరి అటెన్షన్‌ను తమవైపునకు తిప్పుకుంటోంది. ఈ చిత్రంలో వశిష్ఠ ఎన్ సింహా, హరిప్రియ ఇతర ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని సంపత్ నంది టీమ్ వర్క్స్ బ్యానర్, మధు క్రియేషన్స్‌పై తెరకెక్కిస్తున్నారు. కాంతార ఫేం అజనీష్ లోక్‌నాథ్ ఈ మూవీకి మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తుండటంతో అంచనాలు భారీగా నెలకొన్నాయి. ఓదెల 2 కోసం తమన్నా శివశక్తి రూపంలోకి ఎలా మారిందని తెలియజేస్తూ మేకింగ్ వీడియోను రిలీజ్ చేశారు




# దాదాపు పూర్తయిన వార్-2 షూటింగ్

## • ఆగస్టు 25న ప్రేక్షకుల ముందుకు..

బాలీవుడ్ కథానాయకుడు హృతిక్ రోషన్ , టాలీవుడ్ స్టార్ హీరో ఎన్టీఆర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'వార్ 2'. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో రానున్న ఈ స్పై థ్రిల్లర్ ఇది. ఈ చిత్రానికి రైటర్ గా పని చేస్తున్న అబ్బాస్ ఓ అప్‌డేట్ ఇచ్చారు. "వార్ 2' షూటింగ్ దాదాపు పూర్తయింది. ఆగస్టు 25న విడుదలయ్యే అవకాశం ఉంది. ఆరోజు హృతిక్ రోషన్, ఎన్టీఆర్‌లను థియేటర్‌లో కలుద్దాం. 'వార్ 2'లో డైలాగులన్నీ నేనే రాశాను. అందరికి నచ్చేలా ఉంటాయి. షారుక్‌ఖాన్, సిద్ధార్థ్ ఆనంద్‌ల కాంబోలో ఓ సినిమా ప్రారంభం కానుంది. 'పఠాన్ 2' కూడా సిద్ధమవుతోంది. ఈ రెండు సినిమాలకు రచయితగా వర్క్ చేస్తున్నాను. " అని తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో అబ్బాస్ తెలిపారు. హృతిక్ రోషన్, టైగర్ ష్రాఫ్ హీరోలుగా తెరకెక్కిన చిత్రం 'వార్'. ఈ స్పై థ్రిల్లర్ సూపర్‌హిట్ కావడంతోపాటు భారీ వసూళ్లు రాబట్టింది. సినిమాపై అంచనాలు ఉండటంతో దీనికి సీక్వెల్‌గా 'వార్2' తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాలో ఎన్టీఆర్ రా ఏజెంట్‌గా నటించనున్నట్లు తెలుస్తోంది. గతంలో సల్మాన్ ఖాన్, హృతిక్ రోషన్, షారుక్‌ఖాన్‌లు ఏజెంట్ పాత్రల్లో నటించి మంచి విజయాన్ని అందుకున్నారు. వీటన్నింటికంటే భిన్నంగా ఎన్టీఆర్ పాత్ర ఉంటుందని వార్తలు వస్తున్నాయి. ఇటీవల ఎన్టీఆర్ ఓ షెడ్యూల్ చేసి వచ్చారు. ఈ సినిమా పూర్తయిన తర్వాత తారక్ ప్రశాంత్ నీల్ చిత్రం షూటింగ్‌లో పాల్గొనున్నారు.





# రామ్‌చరణ్‌తో నటించనున్న రష్మిక

అగ్ర కథానాయిక రష్మిక మందన్న పేరు దేశవ్యాప్తంగా మార్మోగిపోతున్నది. 'పుష్ప-2'తో గత ఏడాది పాన్‌ఇండియా బ్లాక్‌బస్టర్ హిట్‌ను సొంతం చేసుకున్న ఈ సొగసరి తాజాగా 'ఛావా' సినిమాతో మరో సూపర్‌హిట్‌ను తన ఖాతాలో వేసుకుంది. 'ఛావా' సినిమాలో ఈ భామ అభినయానికి సర్వత్రా ప్రశంసలు దక్కుతున్నాయి. ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్న రష్మిక మందన్న తాజాగా తెలుగులో మరో భారీ ప్రాజెక్ట్‌కు అంగీకరించిందని వార్తలొస్తున్నాయి. వివరాల్లోకి వెళితే.. ప్రస్తుతం రామ్‌చరణ్ ఓ స్పోర్ట్స్ డ్రామాలో నటిస్తున్న విషయం తెలిసిందే. బుచ్చిబాబు సానా దర్శకుడు. ఈ సినిమా తర్వాత సుకుమార్ దర్శకత్వంలో నటించనున్నారు రామ్‌చరణ్. 'రంగస్థలం' తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమాపై అభిమానులు భారీ అంచనాల్ని పెట్టుకున్నారు. ప్రస్తుతం ఈ సినిమా స్క్రిప్ట్ వర్క్‌పై దృష్టి పెట్టారు దర్శకుడు సుకుమార్. గ్లోబల్ ఆడియెన్స్‌కు చేరువయ్యేలా యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారని చెబుతున్నారు. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాలో కథానాయికగా రష్మిక మందన్న ఎంపిక చేసే ఆలోచనలో చిత్రబృందం ఉందని తెలిసింది. చరణ్, రష్మిక మందన్న ఇప్పటివరకూ కలిసి నటించలేదు. దీంతో వీరిద్దరి జోడీ కొత్తగా ఉంటుందనే ఆలోచనలో దర్శకుడు సుకుమార్ ఉన్నారని అంటున్నారు. అయితే ఈ సినిమా పట్టాలెక్కడానికి ఇంకా చాలా సమయం ఉండటంతో కథానాయిక విషయంలో లెక్కలు మారే అవకాశం ఉందని వార్తలు వినిపిస్తున్నాయి. ఎక్కువ శాతం రష్మికకే అవకాశాలున్నాయని ఫిల్మ్ సర్కిల్స్‌లో టాక్ నడుస్తున్నది.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656